నేటి దినపత్రిక
# సూర్య
ఉత్తరాంధ్ర
ఆదివారం 19-1-2025 పేజీలు 12
www.suryaa.com
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం శ్రీకాకుళం



## పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం, అభివృద్ధి

**నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి**

**-జిల్లాలో 'స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛ విశాఖ' కార్యక్రమం ప్రారంభం**

**-భాగస్వామ్యులైన జిల్లా కలెక్టర్, జివిఎంసి కమిషనర్**




విశాఖపట్నం, జనవరి 18, మేజర్‌న్యూస్

మన ఇల్లు మన చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడం ద్వారా ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉంటారని, సమాజ అభివృద్ధికి ఈ ప్రక్రియ దోహదం చేస్తుందని నగర మేయర్ గొలగాని హరి వెంకట్ కుమారి పేర్కొన్నారు. శనివారం సాయంత్రం స్థానిక శివాజీ పార్కులో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన "స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర " కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జివిఎంసి కమిషనర్ తో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ గొలగాని హరి వెంకట కుమారి మాట్లాడుతూ జీవీఎంసీ పరిధిలో ఉన్న 98 వార్డులలో ఈరోజు పార్కులు పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు. సమాజ అభివృద్ధికి పరిశుభ్రత చాలా ముఖ్యమైన అంశమని, ఇది ప్రజల పూర్తి సహకారంతో మాత్రమే సాధ్యపడుతుందని ఆమె తెలిపారు. ప్రజలు ఒక్కసారి మాత్రమే ఉపయోగించు ప్లాస్టిక్ సంచుల వినియోగాన్ని తగ్గించాలని, ఇవి సమాజానికి తీవ్ర హాని కలిగిస్తున్నాయని అన్నారు. వాతావరణ కాలుష్యం నిర్మూలించేందుకు ఇండ్లు మరియు కార్యాలయాలలో విరివిగా మొక్కలు నాటాలని, టెర్రస్ గార్డెనింగ్ చేయాలని, పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ వినియోగించాలని ఆమె తెలిపారు. అదే విధంగా వర్షపు నీటిని ప్రతి ఒక్కరు కాపాడుకోవాలని, జీవీఎంసీ ద్వారా అందించే మంచినీటిని చాలా జాగ్రత్తగా వినియోగించాలని అన్నారు. ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటిస్తూ స్వచ్ఛత ర్యాంకులలో విశాఖను మెరుగైన స్థానంలో నిలపాలని ఆమె అన్నారు.

**నగరాన్ని సొంత ఇంటిగా పౌరులు భావించాలి : జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్.**

2047 లో మన రాష్ట్రం అభివృద్ధి చెందిన రాష్ట్రంగా స్వర్ణాంధ్రంగా మారాలి అనే ఆలోచనతో , ముందుచూపుతో మన ముఖ్యమంత్రి చేపట్టిన "స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర " కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. పట్టణాలు, నగరాలు అభివృద్ధికి స్వచ్ఛత అనేది ప్రాథమిక అంశమని అన్నారు. ప్రతి పౌరుడు తమ గ్రామాన్ని, నగరాన్ని సొంత ఇంటిగా భావించాలని అన్నారు. పెట్టుబడులు రావాలంటే ఆ ప్రాంత వాతావరణం, పరిశుభ్రత చాలా కీలకమైన అంశాలని తెలిపారు. పరిసరాలను శుభ్రంగా ఉంచడం, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటం మరియు సమాజంలో పరిశుభ్రతను పెంపొందించడం, పర్యావరణాన్ని రక్షించడం మరియు నిలకడగా ఉంచడం ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యమని ఆయన చెప్పారు. ప్రతి నెల మూడవ శనివారం విభిన్న థీమ్స్ మరియు కార్యక్రమాలు ఉంటాయని అన్నారు. జనవరి నెల "నూతన సంవత్సరం, శుభారంభం" అనే నినాదం తో పరిసరాలను శుభ్రం చేయడం, చెట్లను కత్తిరించడం, ప్రజా ప్రదేశాలు, డ్రైన్లు, మరుగుదొడ్లను శుభ్రం చేయడం, వ్యర్థాలను సేకరించడం, వేరు చేయడం మరియు పరిశుభ్రతపై అవగాహన పెంచడంపై దృష్టి సారించడం కార్యక్రమాలు నిర్వహణ చేయనున్నట్లు తెలిపారు. ఈ విధంగా ప్రతి నెల ఒక కొత్త కార్యక్రమంతో స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర మిగతా 2లో

# మధ్యవర్తిత్వం ద్వారా కేసుల పరిష్కారంలో మరింత పురోగతి

**ఐసీటీ, ఏఐ వంటి సాంకేతిక సహాయంతో వేగవంతమైన తీర్పులు సాధ్యం -సౌత్ జోన్-2 జ్యుడీషియల్ కాన్ఫరెన్స్ ప్రారంభోత్సవంలో సుప్రీం కోర్టు న్యాయమూర్తి పి.ఎస్. నరసింహ -చట్టపరమైన హక్కులపై ప్రజలకు విరివిగా అవగాహన కల్పించాల్సిన ఆవశ్యకత ఉంది : ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి**



విశాఖపట్టణం, జనవరి 18, మేజర్‌న్యూస్

మధ్యవర్తిత్యం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగించటం ద్వారా కేసులకు సత్వర పరిష్కారం లభిస్తుందని, పురోగతి కలుగుతుందని సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి.ఎస్. నరసింహ పేర్కొన్నారు. ఐసీటీ, ఏఐ వంటి సాంకేతిక సహాయంతో వేగతంతమైన తీర్పులు ఇవ్వొచ్చని అభిప్రాయపడ్డారు. మధ్యవర్తి త్వం, ఆర్బిట్రేషన్ విధానాల్లో మరిన్ని పారదర్శక పద్ధతులు అవలంబించాల్సి ఉందని పేర్కొన్నారు. నేషనల్ జ్యుడీషియల్ అకాడెమీ, ఆంధ్రప్రదేశ్ జ్యుడీషియల్ అకాడెమి సంయుక్త ఆధ్వర్యంలో విశాఖపట్నంలోని ఏయూ కన్వెన్షన్ సెంటర్ వేదికగా రెండు రోజుల పాటు (18, 19వ తేదీల్లో) జరగబోయే సౌత్ జోన్ -2 ప్రాంతీయ సదస్సులో భాగంగా తొలి రోజు కార్యక్రమాన్ని ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, నేషనల్ జ్యుడీషియల్ అకాడమీ డైరెక్టర్ జస్టిస్ అనిరుద్ధ బోస్, ఝార?ండ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రామచంద్ర రావు, ఉత్తరాఖండ్ హైకోర్టు ప్రధాన న్యాయ మూర్తి జి. నరేందర్ లతో కలిసి శనివారం ఉదయం జస్టిస్ పి.ఎస్. నరసింహ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ఎందరో మహానుభావులు అందరికీ వందనాలు అంటూ తన ప్రసంగాన్ని మొదలు పెట్టారు. న్యాయపరమైన అంశాలపై శిక్షణ, అవగాహన కల్పించే విషయాల్లో లా కమిషన్, నేషనల్ జ్యుడీషియల్ అకాడెమీలు కీలక పాత్ర పోషిస్తున్నా యని గుర్తు చేశారు. ఇలాంటి కాన్ఫరెన్స్ లు కోర్టుల వ్యవహారాలు, న్యాయమూర్తులు అనుసరిస్తున్న విధానాలు, పద్ధతు లపై తప్పకుండా ప్రభావితం చూపిస్తాయన్నారు. అవసరం లేని సుదీర్ఘ వాదనలు, సంబంధం లేని ప్రక్రియలు, కాలయాపన చేయడానికి జరుగుతున్న వివిధ రకాల పిటీషన్లు న్యాయవ్యవస్థపై తీవ్ర ఒత్తిడి చూపిస్తున్నాయన్నారు. వీటి నుంచి బయటపడి సాంకేతితో కూడిన విధానాలను పాటించాలని జస్టిస్ నరసింహ సూచించారు. న్యాయమూర్తులు, న్యాయవాదులు ఒక్కటిగా కలిసి పని చేస్తే కక్షిదారులకు మంచి తీర్పులు వస్తాయని అభిప్రాయపడ్డారు. ఈ తీర్పుల ప్రభావం ఎగువ కోర్టులపై పని చేస్తుందన్నారు. చిన్నచిన్న కేసులు, మోటార్ ప్రమాద కేసులు, కుటుంబ న్యాయస్థానానికి సంబంధించిన వివిధ కేసులు 12 ఏళ్లకు పైగా కాలయాపన జరుగుతోందని గుర్తు చేశారు. ఐసీటీ, ఏఐ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం ద్వారా ప్రయోజనాలు ఎన్ని ఉన్నాయని పేర్కొన్నారు. ఉదాహరణకు ఉన్నాయో... ఇబ్బందులు కూడా అధేవి ధంగా కంప్యూటర్ వాడకం మిగతా 2లో

10

## పరిసరాల పరిశుభ్రత మన అందరి బాధ్యత

**పార్వతీపురం జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్**



గుమ్మలక్ష్మీపురం/జియమ్మవలస, జనవరి 18, మేజర్‌న్యూస్

మన చుట్టుప్రక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మన అందరి బాధ్యతని పార్వతీపురం జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ అన్నారు. శనివారం జియమ్మవలస మండలం, కుదమ పంచాయతీ పెద కుదమ గ్రామంలో ఏర్పాటు చేసిన స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలోనే పార్వతీపురం మన్యం జిల్లాను పరిశుభ్రమైన జిల్లాగా మొదటి స్థానంలో నిలపాలనే లక్ష్యంతో అధికారులు పని చేయాలని సూచించారు. ప్రతీ నెలా మూడో శనివారం స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం చేపట్టాలని ప్రభుత్వం ఆదేశించిందని పేర్కొన్నారు. స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రభుత్వ కార్యాలయాలు, నివాసిత ప్రాంతాలు, గ్రామ పంచాయితీలు, మున్సిపాలిటీలు, పాఠశాలలు, ఆసుపత్రులు, బస్టాండ్ లు, రైల్వేస్టేషన్లు, బజార్లు తదితర ప్రదేశాల్లో స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమం ద్వారా శుభ్రపరచాలని, స్వర్ణ జిల్లాగా తీర్చిదిద్దాలని కోరారు. తడి చెత్త పొడి చెత్తను వేరు చేసి ఎప్పటికప్పుడు పురపాలక సిబ్బందికి అందజేయాలని కలెక్టర్ సూచించారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛ పరిసరాలను అందించే లక్ష్యంతో పని చేయాలన్నారు. ప్లాస్టిక్ ఉపయోగంపై ప్రతీ ఒక్కరికి అవగాహనా ఉండాలని, ప్లాస్టిక్ రహిత జిల్లాను నిర్మించే దిశగా అడుగులు వేయాలని కలెక్టర్ తెలిపారు. ఒక్కో నెల ఒక్కో థీమ్‌తో స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు తెలిపారు. స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతీ మిగతా 2లో

# తెలుగు ప్రజలకు స్ఫూర్తి ప్రధాత ఎన్టీఆర్

**కేంద్ర మాజీ మంత్రి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు పూసపాటి అశోక్ గజపతిరాజు**



విజయనగరం బ్యూరో, జనవరి 18, మేజర్‌న్యూస్

తెలుగుజాతి కీర్తిని ప్రపంచవ్యాప్తంగా చాటిన మహనీయుడు నందమూరి తారక రామారావు అందరికీ స్ఫూర్తి ప్రదాత అని కేంద్ర మాజీ మంత్రి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు పూసపాటి అశోక్ గజపతిరాజు అన్నారు. శనివారం తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా విజయనగరం పట్టణ కేంద్రంలో ఎన్టీఆర్ విగ్రహాలకు అశోక్ గజపతిరాజు విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పల నాయుడు, విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజ పతిరాజులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా వాళ్ళ మాట్లాడుతూ తెలుగు జాతికి ఎనలేని కీర్తి తెచ్చి పెట్టిన మహనీయుడు ఎన్టీఆర్ అన్నారు. నటుడిగా, నాయకుడిగా ఎన్టీఆర్ తనకు తానే సాటి అని అన్నారు. పేదల కోసం ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించారని గుర్తుచేశారు. ఎన్టీఆర్‌తోనే తెలుగువారిలో రాజ కీయ చైతన్యం వచ్చిందని అన్నారు. ఎన్టీఆర్ సాహసోపేతమైన పథకా లను అమలు చేశారని ఉద్ఘాటించారు. ఎన్టీఆర్ ముందు.. ఆ తర్వాత అనే విధంగా తెలుగు రాజకీయాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## స్వచ్ఛాంధ్ర సాధన మన బాధ్యత

**విజయనగరం జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్**



విజయనగరం బ్యూరో, జనవరి 18, మేజర్‌న్యూస్

స్వచ్ఛాంధ్ర సాధనలో ప్రతీఒక్కరూ భాగస్వాములు కావాలని, ఇది మన బాధ్యత గా గుర్తించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పిలుపునిచ్చారు. స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని కోట వద్ద శనివారం నిర్వహించిన పారిశుధ్య కార్యక్రమంలో ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు, ఎంఎల్ఏ అదితి విజయలక్ష్మి గజపతిరాజుతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. చీపుళ్లతో రోడ్లను శుభ్రం చేశారు. అంతకుముందు ఈ కార్యక్రమంలో ప్రజలందరినీ భాగస్వాములను చేస్తూ ప్రతిజ్ఞ చేయించారు. కోట జంక్షన్ వద్ద మానవహారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అంబేద్కర్ మాట్లాడుతూ, క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా అంతటా స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నామని చెప్పారు. జిల్లాలోని మొత్తం 777 గ్రామ పంచాయితీలు, అన్ని మున్సిపల్ వార్డుల్లో వివిధ వర్గాల భాగస్వామ్యంతో పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ప్రజలు, ప్రజా ప్రతినిధులు సైతం పెద్ద ఎత్తున పాల్గొన్నారని చెప్పారు. అన్ని ప్రభుత్వ శాఖలూ పాల్గొనే విధంగా ఆదేశాలను జారీ చేశామన్నారు. ఇకనుంచీ ప్రతీనెలా ఒక కొత్త అంశంతో 3వ శనివారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించే విధంగా రూపకల్పన చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం పౌరుల బాధ్యత అని స్పష్టం చేశారు. మన ప్రాంతాన్ని పరిశుభ్రం చేసుకోవడం ద్వారా, మన ఆరోగ్యంతోపాటు, తోటివారి ఆరోగ్య పరిరక్షణకు సైతం కృషి చేయాలని కలెక్టర్ కోరారు. ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు మాట్లాడుతూ, ప్రజలంతా స్వచ్ఛందంగా స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. మన మనస్సును, శరీరాన్ని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం పౌరులుగా మన విధి అని పేర్కొన్నారు. కరోనా లాంటి చేదు జ్ఞాపకాలను స్మురణకు తెచ్చుకొని ఆరోగ్యకర సమాజాన్ని సాధించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎంఎల్ఏ అదితీ విజయలక్ష్మి గజపతిరాజు మిగతా 2లో

## పేదల అభ్యున్నతి కోసమే టీడీపీ ఆవిర్భావం



అరకులోయ, జనవరి 18, మేజర్‌న్యూస్:

బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతి కోసం తెలుగుదేశం పార్టీ (టీడీపీ)ఆవిర్భవించిందని ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సివేరి దొన్నుదొర అన్నారు. అరకులోయ నియోజకవర్గ కేంద్రంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 29వ వర్ధంతిని టిడిపి శ్రేణుల సమక్షంలో శనివారం మిగతా 2లో

## ఏపీ ప్రభుత్వ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఓ.ఎస్.డిగా కింజరాపు ప్రభాకర్ బాధ్యతలు స్వీకరణ



విశాఖపట్నం, జనవరి 18, మేజర్‌న్యూస్

ప్రభుత్వా శాఖలలో జరిగిన అవినీతి నియంత్రణ చర్యలపై రాజీ పడకుండా ప్రభుత్వానికి నివేదికలను సమర్పిస్తామని ఏపీ ప్రభుత్వ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఓఎస్‌డి అధికారిగా బాధ్యతలు స్వీకరించిన కింజరాపు ప్రభాకర్ తెలియజేశారు. విశాఖపట్నం ప్రాంతీయ నిఘా, అమలు శాఖలో శనివారం 'ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ'గా బాధ్యతలు స్వీకరించిన కింజరాపు ప్రభాకర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వానికి సంబంధించిన ఏ శాఖ లోనైనా అవకతవకలు జరిగినా, ప్రభుత్వానికి చెల్లించవలసిన పన్నులు చెల్లించక పోయినా, ప్రభుత్వ ధనాన్ని వృధా చేసినా, ప్రభుత్వ మిగతా 2లో

## ప్యాకేజీ వెనుక మతలబు ఏంటో..!

**ప్రైవేటీకరణను తొలి నుంచి వైసీపీ వ్యతిరేకించింది**
**-కేంద్రం ఇచ్చిన ప్యాకేజీ అప్పులకే సరిపోతుంది**
**-ప్లాంట్ కు ట్యాక్స్ హాలిడే ఇవ్వాలని డిమాండ్**
**:మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్**



విశాఖపట్నం, జనవరి 18, మేజర్‌న్యూస్

వైసీపీ కారణంగానే విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆగిందని మాజీ మంత్రి గుడివాడ అమర్ నాథ్ అన్నారు. పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు తొలి నుంచి కూడా తమ అధినేత జగన్ వ్యతిరేకమని చెప్పారు. స్టీల్ ప్లాంట్ కార్మికులకు వైసీపీ అండగా నిలబడిందని తెలిపారు. అప్పులు కూడా తీర్చలేని పరిస్థితిలో స్టీల్ ప్లాంట్ ఉందని అమర్ నాథ్ చెప్పారు. ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించామన్నారు. కేంద్రం ఇచ్చే ప్యాకేజీ ప్రస్తుతం ఉన్న అప్పులకే సరిపోతుందని చెప్పారు. వైజాగ్ సభలో మోదీ ప్యాకేజీని ఎందుకు ప్రకటించలేదని ప్రశ్నించారు. ప్యాకేజీ వెనుక మతలబు ఏమిటని అడిగారు. స్టీల్ ప్లాంట్ కు ట్యాక్స్ హాలిడే ఇవ్వాలని డిమాండ్ చేశారు. సొంత గనులను కేటాయించాలని అన్నారు. ప్లాంట్ ను సెయిల్ లో విలీనం చేయాలని డిమాండ్ చేశారు.

# తెలుగు వారి గుండె చప్పుడు ఎన్టీఆర్

**లోక్ నాయక్ ఫౌండేషన్ పురస్కారాల ప్రధానోత్సవంలో త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి**




విశాఖపట్నం, జనవరి 18, మేజర్‌న్యూస్:

తెలుగు వారి గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిన ఎన్టీఆర్ సదా స్మరణీయుడని పలువురు ప్రముఖులు అభిప్రాయపడ్డారు. ఆయన అడుగు జాడల్లో నడవడమే ఆయనకు అందించే నివాళులు అని పేర్కొన్నారు. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాస రావు అధ్యక్షతన శనివారం ఏయూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అసెంబ్లీ హాల్ లో జరిగిన లోక్ నాయక్ ఫౌండేషన్ ఎన్టీఆర్ 29 వ పుణ్య తిథి, ఎ.ఎన్.ఆర్. శత జయంతి ఉత్సవాల ముగింపు కార్యక్రమంలో త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మిగతా 2లో

# మధ్యవర్తిత్వం ద్వారా కేసుల పరిష్కారంలో మరింత పురోగతి




(మొదటి పేజీ తరువాయి)

ద్వారా చేతిరాత నైపుణ్యం కోల్పోతాం, స్వతహాగా ఆలోచించే శక్తిని కూడా కోల్పోతామని గుర్తు చేశారు. ఇటీవల కాలంలో ప్రతి చిన్నవిషయానికి దిగువ కోర్టులను విస్మరించి నేరుగా హైకోర్టులో దాఖలు చేస్తున్న విషయాన్ని తన ప్రసంగంలో ప్రస్తావించారు.

**చట్టబద్ధమైన హక్కులపై ప్రజల్లో విరివిగా అవగాహన కల్పించాలి : ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి**

చట్టబద్ధమైన హక్కులపై ప్రజల్లో విరివిగా అవగాహన కల్పించాల్సిన ఆవశ్యకత ఉందని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ పేర్కొన్నారు. దీని ద్వారా ప్రజల్లో న్యాయవ్యవస్థపై మరింత నమ్మకం పెరుగుతుందని, ఎన్నో సవాళ్లకు పరిష్కారం లభిస్తుందని, ఎన్నో అడ్డంకులను తొలగిస్తుందని అన్నారు. కాగిత రహిత న్యాయస్థానాల సాధన ఎంతో దూరంలో లేదని ఒక ఉదహరణగా పేర్కొన్నారు. దిగువ న్యాయస్థానాల్లో కేసుల విచారణ బాధ్యతాయుతంగా ఉండాలన్నారు. కేసులు విచారణలో మానవత్వం, మానవ హక్కులు, మధ్యవర్తిత్వం, ప్రత్యామ్నాయ మార్గాలు పాటించాలన్నారు. ఈ విధానాల వల్ల ఏ కక్షిదారునికీ అన్యాయం జరగదని పేర్కొన్నారు. సమర్థవంతమైన తీర్పులు వస్తాయన్నారు. తీర్పుల వెలువరణలో ప్రమాణాలు పాటించడం ముఖ్యం అన్నారు. దిగువ కోర్టుల పరిధిలో సాంకేతికత విషయంలో మార్పులు చేస్తున్నట్లు చెప్పారు. త్వరలోనే పూర్తి కంప్యూటర్ ఫైలింగ్, కృత్రిమ మేథా సేవలు, కాగిత రహిత మార్పులు, వంటివి అమలులోకి వస్తాయన్నారు. ఐటీ రంగం విస్తరిస్తున్న నేపథ్యంలో ఈ ఆధునిక విధానాన్ని అమల్లోకి తెస్తున్నట్లు ఆయన చెప్పారు. న్యాయ వ్యవస్థకు న్యాయవాదులు, న్యాయమూర్తులు రాయబారులు వంటి వారిని భవిష్యత్తులో వచ్చే విప్లవాత్మక మార్పులకు అనుగుణంగా సాంకేతిక నైపుణ్యాన్ని అందిపుచ్చుకోవాలని హితవు పలికారు.

**సగటున 38 లక్షల కేసులు నమోదవుతున్నాయి : జస్టిస్ అనిరుద్ధ బోస్**

సుప్రీం కోర్టు విశ్రాంత న్యాయమూర్తి, నేషనల్ జ్యుడీషియల్ అకాడమీ డైరెక్టర్ జస్టిస్ అనిరుద్ధ బోస్ మాట్లాడుతూ రోజురోజుకూ కేసుల నమోదు సంఖ్య పెరుగుతూ వస్తోందని, దేశవ్యాప్తంగా గత ఏడాది 37 లక్షల కేసులు నమోదయ్యాయని పేర్కొన్నారు. ప్రస్తుతం దేశంలోని అన్ని న్యాయస్థానాల్లో 4.5 కోట్ల కేసులు పరిష్కరించాల్సి ఉందని గుర్తు చేశారు. గత సంవత్సర గణంకాలను చూసినట్లయితే సగటున ఒక సంవత్సర కాలంలో 38 కేసులు నమోదవుతున్నాయని తెలిపారు. జనాభా పెరుగుదలతో పాటు కేసులు సంఖ్య కూడా పెరుగుతుందన్నారు. ముఖ్యంగా అతి తక్కువ సమయంలో పరిష్కరించవలసిన కుటుంబ న్యాయస్థానం, మోటార్ ప్రమాదాలు, నిరాధారణ కలిగిన చెక్కులు వంటివి సత్వర పరిష్కారానికి కూడా జాప్యం ఇటువంటి వాటి విషయంలో మధ్యవర్తిత్వ ప్రత్యామ్నాయ విధానాలను అమలు చేయడం మంచిదన్నారు. ఈ సందర్భంగా జస్టిస్ కృష్ణయ్య తీర్పులను ఉటంకించారు. సాంకేతికతో పాటు మౌలిక సదుపాయాల కల్పన కూడా ముఖ్యమన్నారు. న్యాయం అందరికీ అందుబాటులో ఉండాలని అభిప్రాయపడ్డారు.

**పలు అంశాలపై సుదీర్ఘ చర్చ**

తొలిరోజు శనివారం ముందుగా న్యాయస్థానాల్లో వాజ్యాల జాబితా అన్వేషణ – మినహాయింపులు అనే అంశంపై సుదీర్ఘ చర్చ జరగ్గా రిసోర్స్ పర్సన్లుగా పి.ఎస్. నరసింహ, జస్టిస్ జయశంకరన్ నంబియార్ పలు అంశాలపై వారి అనుభవాలను, అభిప్రాయాలను పంచుకున్నారు. ఇతర సీనియర్, జూనియర్ న్యాయమూర్తులు అడిగిన ప్రశ్నలకు బదులిచ్చారు. అలాగే కేసుల పరిష్కారంలో ప్రత్యామ్నాయ పద్ధతుల అనుసరణ అనే అంశంపై ద్వితీయ చర్చ జరగ్గా... జస్టిస్ శామ్ కోషి, జస్టిస్ అనిత సుమంత్ రిసోర్స్ పర్సన్లుగా వ్యవహరించారు. మధ్యవర్తిత్వ విధానంలో అనుసరించాల్సిన ప్రత్యామ్నాయ పద్ధతులు, ఆన్లైన విధానాలపై విస్తృతంగా చర్చించారు. అనంతరం డిజిటిల్ డివైడ్ – రోల్ ఈ.సర్వీసెస్ అనే అంశంపై జస్టిస్ అను శివరామన్, జస్టిస్ సీఎం జోషిల ఆధ్వర్యంలో చర్చ సాగింది. పలు అంశాలపై వివరణ ఇస్తూ ఇతర న్యాయమూర్తుల సందేహాలను నివృత్తి చేశారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్ణాటక రాష్ట్రాల హైకోర్టు న్యాయమూర్తులు, జిల్లా కోర్టుల న్యాయమూర్తులు, విశాఖపట్టణం జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఆలపాటి గిరిధర్, న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.వి. శేషమ్మ, విశాఖ కోర్టు పరిధిలోని ఇతర న్యాయమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం, అభివృద్ధి




(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించడం జరుగుతుందని అన్నారు. స్వచ్ఛతలో పోటీపడేందుకు నగరంలో ఉన్న 98 వార్డులలో పోటీ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, అత్యంత స్వచ్ఛత గల వార్డును ఎంపిక చేసి ఐదు లక్షల రూపాయలతో అదనపు పనులు ఆ వార్డులో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. రాబోయే రోజులలో విశాఖ నగరాన్ని అన్ని రంగాల్లో ముందు వరుసలో ఉంచాలని తెలిపారు. పెట్టుబడులను, పర్యాటకులను ఆకర్షించి, ప్రజలు ప్రభుత్వంతో కలిసి పనిచేసి " స్వర్ణాంధ్ర –స్వచ్ఛ ఆంధ్ర" సాధించాలని అన్నారు.

**సమాజ పరిశుభ్రతలో ప్రజల సహకారం తప్పనిసరిలి – జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్ కుమార్**

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారి ఆలోచనలు, సృజనాత్మక తో గతంలో శ్రమదానం మాదిరిగా ప్రజల యొక్క పూర్తి సహకారంతో " స్వర్ణాంధ్ర– స్వచ్ఛ ఆంధ్ర " కార్యక్రమం రూపొందించారని దీనిని ప్రజలు పూర్తి సహకారం అందించి విజయవంతం చేయాలని, అందుకోసం జీవీఎంసీ పరిధిలో గల అన్ని ప్రాంతాలలో ప్రజలు పూర్తిగా స్వచ్ఛతను పాటిస్తూ సమాజ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని అన్నారు. జీవీఎంసీ పరిధిలోగల అన్ని ప్రాంతాలలో స్వచ్ఛత నిర్వహణ కోసం ప్రతి రోజు తమ సంస్థ కృషి చేస్తుందని, అదేవిధంగా ప్రజలు తమ వ్యక్తిగత ఇండ్లు, దుకాణాలను ఎంతో పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఇది స్వచ్ఛత అభివృద్ధికి కీలకమని అన్నారు. పరిసరాల పరిశుభ్రతలో విజయం సాధించేందుకు ప్రతి మనిషిలో వ్యక్తిగతంగా మార్పు రావాలని ఇది చాలా కీలకమైన అంశమని అన్నారు. సింగిల్ యూస్డ్ ప్లాస్టిక్ ద్వారా పట్టణంలో అధికంగా అపరిశుభ్రత వాతావరణం, కాలుష్యం ఏర్పడుతుందని, 120 మైక్రాల కన్నా తక్కువ మందంగా కవర్లు ఉపయోగించరాదని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా శివాజీ పార్క్ లో ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్ కలెక్టర్, మేయర్, జీవీయంసి కమిషనర్ పాల్గొన్నారు. అనంతరం మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి అడిషనల్ కమిషనర్ రమణమూర్తి , వర్మ , స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వార్డ్ కార్పొరేటర్లు, జీవీఎంసీ అధికారులు సిబ్బంది పలు స్వచ్ఛంద, మహిళలు , అపార్ట్మెంట్ రెసిడెంట్ వెల్ఫేర్ మెంబర్స్ , జేడీ ఫౌండేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు వారి గుండె చప్పుడు ఎన్టీఆర్

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ తెలుగు వారి గుండె చప్పుడైన ఎన్టీఆర్ అనే మూడు అక్షరాలు ఒక ప్రభంజనమని పేర్కొన్నారు. వివిధ రంగాల్లో అత్యున్నత సేవలందించిన ప్రముఖులకు గడిచిన 20 ఏళ్లుగా ఎన్టీఆర్ పుట్టిన రోజున లోక్ నాయక్ ఫౌండేషన్ పురస్కారాలు అందిస్తున్న యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ నిబద్ధతను ప్రశంసించారు. తాను రాజకీయాల్లోకి వచ్చిన కొత్తలో ఎన్నికల్లో గెలవడమే ప్రధానమని లక్ష్మీప్రసాద్ చెప్పిన మాటను ప్రేరణగా తీసుకుని ఆరు సార్లు ఓటమి లేకుండా ఎన్నికవుతూనే వస్తున్నానని వివరించారు. ఎన్టీఆర్ పై లక్ష్మీప్రసాద్ కు ఉన్న అభిమానానికి హద్దులు లేవన్నారు. హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరును మార్పు చేశారన్న ఒకే ఒక్క కారణంతో వైసీపీ ప్రభుత్వంలో కేబినెట్ ర్యాంక్ పదవిని లక్ష్మీప్రసాద్ తృణ ప్రాయంగా వదిలేశారని తెలిపారు. ప్రపంచంలో ఎక్కడకు వెళ్లినా లక్ష్మీప్రసాద్ కు అభిమానులు ఉండడానికి కారణం నిరతరం మానవ సంబంధాలను కొనసాగించడమేనని తెలిపారు. త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి, లోక్ నాయక్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్, ప్రముఖ నటుడు కన్నెగంటి బ్రహ్మానందం, నిర్మాత సి. అశ్వనీదత్, దర్శకుడు వై.వి.ఎస్. చౌదరి, లావు రాణి రుద్రమదేవి, లోక్ నాయక్ ఫౌండేషన్ కార్యదర్శి ఎన్.బాబయ్య తదితరులు మాట్లాడారు. లోక్ నాయక్ ఫౌండేషన్ పురస్కార గ్రహీతలు కవి అందెశ్రీ,, ఖాజా మొహిద్దీన్, దీపా వెంకట్, శాస్త్రి, డాక్టర్ హరినాథ్ పోలిచర్ల లను సత్కరించారు.

# పరిసరాల పరిశుభ్రత మన అందరి బాధ్యత

(మొదటి పేజీ తరువాయి)

ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. వీధుల్లో చెత్తను వేయవద్దని కోరారు. మురుగు కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రం చేసి, బ్లీచింగ్ చల్లాలని పురపాలక సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా గ్రామంలో పారిశుధ్యం, కాలువలు, తాగునీటి పైపు లైన్లను జిల్లా కలెక్టర్ నిశితంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.రామ చంద్ర రావు, స్థానిక అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛాంధ్ర సాధన మన బాధ్యత

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ, మన అలవాట్లు, సంప్రదాయంలోనే పరిశరాల పరిశుభ్రత ఇమిడి ఉందని అన్నారు. ప్రతిరోజూ ఇళ్లూ, వాకిలి సుభ్రం చేయడం మనకు అలవాటని పేర్కొన్నారు. ఇదే విధంగా పరిసరాలను శుభ్రం చేసుకోవడానికి ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని రూపొందించిందని తెలిపారు. మంచి ఆరోగ్యం, పరిశుభ్రమైన నీరు మనకు అందాలని అన్నారు. రాష్ట్ర తూర్పుకాపు ఛైర్ పర్సన్ పాలవలస యశస్వి మాట్లాడుతూ, మన ఇళ్లు, పరిసరాలు, రాష్ట్రం, దేశం పరిశుభ్రంగా ఉండాలన్న గొప్ప లక్ష్యంతో ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అన్నారు. రేపటి తరం ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలన్నది దీని వెనుక ముఖ్య ఉద్దేశ్యమని పేర్కొన్నారు. విజయనగరం మున్సిపల్ కమిషనర్ పల్లి నల్లనయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి కల్యాణచక్రవర్తి, డిపిఓ టి.వెంకటేశ్వర్రావు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ కవిత, బిసి సంక్షేమాధికారి పెంటోజీరావు, డిపిఆర్ఓ డి.రమేష్, ఎపిఎంఐపి పిడి లక్ష్మీనారాయణ, డిప్యూటీ సిఈఓ రామన్, జిల్లా క్రీడాధికారి వెంకటేశ్వర్రావు, రెడ్ క్రాస్ ఛైర్మన్ ప్రసాదరావు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# ఏపీ ప్రభుత్వ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఓ.ఎస్.డిగా ....

(మొదటి పేజీ తరువాయి)

పథకాలు సక్రమంగా అమలు కాకపోయినా విచారణ జరిపి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నిఘా మరియు అమలు శాఖ అధికారి ద్వారా తగు చర్యలు చేపట్టమని ప్రభుత్వానికి నివేదికలు పంపి లోటు పాట్లపై నియంత్రణ చర్యలు తీసుకుంటాంమన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఎటువంటి అవకతవకలు లేకుండా ప్రజలకు చేరేలా చర్యలు చేపడతామని కింజరాపు ప్రభాకర్ తెలియజేశారు.

# పేదల అభ్యున్నతి కోసమే టీడీపీ ఆవిర్భావం

(మొదటి పేజీ తరువాయి)

జరిపారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సివేరి.దొన్నుదొర మాట్లాడుతూ తెలుగు జాతి బ్రతికున్నంత కాలం ఎన్టీఆర్ జీవించే ఉంటాడన్నారు. కుళ్ళిపోతున్న వ్యవస్థ దశ దిశను సమూలంగా మార్చి, తెలుగు ప్రజల్లో రాజకీయ చైతన్యం నింపిన మహనీయుడు ఎన్టీఆర్ అని ఆయన చెప్పారు. సమాజమే దేవాలయం,ప్రజలే దేవుళ్ళు అని నమ్మి టిడిపి స్థాపించి తెలుగు నేలపై ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని కేంద్రంలో మారుమ్రోగించిన తెలుగు బిడ్డ ఎన్టీఆర్ అని సివేరి.దొన్నుదొర పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు శెట్టి.బాబురావు, పెదలబుడు మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టెలి దాసుబాబు, మాదల పంచాయతీ సర్పంచ్ వంతల శ్రీనివాసరావు, టిడిపి నాయకులు ఎల్బీ.కళావతి, జి.రాజు, పెట్టెలి రాము, మహాదేవ్, కిల్లో.శ్యామ్, పాడి చందు, గొల్లూరి సొర్రు, కార్యకర్తలు,గిరిజనులు పాల్గొన్నారు.

# ఎన్ టి ఆర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

**రావుపల్లిలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు**

**టిడిపి నాయకులు సత్యనారాయణ ఆధ్వర్యంలో కార్యక్రమం**

**ఎన్ టి ఆర్ చిత్రపటంకు పూల మాలలు వేసి నివాళులర్పించిన సత్యనారాయణ**



**గరుగుబిల్లి ,జనవరి18, మేజర్ న్యూస్:**

తెలుగుదేశం పార్టీ వ్యవ స్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్య మంత్రి, స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆశయ సాధనకు నాయ కులు కార్యకర్తలు కృషి చేయాలని తెలుగుదేశం పార్టీ నాయకులు బోను సత్యనారాయణ పిలుపునిచ్చారు. మండల పరిధిలోని రావుపల్లి గ్రామంలో శనివారం ఎన్.టి.ఆర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వ హించారు. ఈసందర్భంగా తెలుగు దేశం పార్టీ నాయకులు బోను సత్య నారాయణ నందమూరి తారకరామా రావు చిత్రపటంకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో టిడిపి నాయ కులు సత్యనారాయణ మాట్లాడు తూ తెలుగు వారి ఖ్యాతిని దశ, దిశలకు వ్యాపింపజేసిన మహనీ యుడు అన్న నందమూరి తారక రామారావు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి శంకర్రావు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్య కర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత

**గొలుగొండ, జనవరి 18 మేజర్ న్యూస్:**

గొలుగొండమండలంలోస్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా, నేడు గొలుగొండ మండలంలో స్థానిక ఎంపీడీవో ఆఫీస్ మరియు పోలీస్ స్టేషన్ మరియు ఏ ఎల్ పురం ఫారెస్ట్ ఆఫీసు నందు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గజ్జల మణికుమారి కూటమినాయకులు అడిగర్ల అప్పలనాయుడు మరియుపోలీసులు, సిబ్బంది మరియు ఫారెస్ట్ సిబ్బందిచురుకుగా పాల్గొన్నారు. ఎంపీపీ గజ్జల మణికుమారి కోటమి నాయకులు అడిగర్ల అప్పలనాయుడు రేంజ్ ఆఫీసర్ శ్రీనివాస్ రావు గొలుగొండ ఎస్సై రామారావు తమ తమ ఆఫీసులో నందు మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ యొక్క ప్రాధాన్యాన్ని వివరించుతూ, ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం సమాజానికి మన ప్రధాన బాధ్యత అని చెప్పారు. పోలీసులు క్రమశిక్షణతో ఇటువంటి కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా ఆత్మసంతృప్తిని పొందే అవకాశం ఉంటుందని, సమాజ అభివృద్ధికి తోడ్పడాలని పేర్కొన్నారు. అంతేకాక, కార్యాలయ సిబ్బందిని డస్ట్ బిన్ల వినియోగానికి అలవాటు పడాలని సూచించారు.



## ఇరవై ఏళ్ల తర్వాత వారంతా

# గత స్మృతులను నెమరు వేసుకున్నారు



**రావికమతం జనవరి 18 మేజర్ న్యూస్:**

20 ఏళ్ల తర్వాత వారంతా మళ్లీ సమావేశమై గత స్మృతులను నెమరు వేసుకున్నారు. 2006లో రావికమతం జిల్లా పరిషత్ హై స్కూల్ లో పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు, విద్యార్థినిలు శనివారం మండల కేంద్రం జిల్లా పరిషత్ హై స్కూల్ లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అలనాటి చిలిపి చేష్టలు, ముచ్చట్లు, నెమరు వేసుకున్నారు . విద్యార్థి దశ దాటిన తర్వాత ప్రస్తుతం ఏ వృత్తిలో ఉన్నారో పరస్పరం తెలియజేసుకున్నారు.

# ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న మాడుగుల ఎమ్మెల్యే బండారు.



**పరవాడ,జనవరి 18, మేజర్ న్యూస్:**

మండలంలో గల వెన్నెలపాలెంలో నిర్వహించిన మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ అన్న నందమూరి తారక రామారావు 29 వ వర్ధంతి కార్యక్రమంలో

మాడగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వెన్నలపాలెం మాజీ ఉపసర్పంచ్,వెన్నెల ఏకుల అప్పారావు, మాజీ ఎంపీపీ మాస వరపు అప్పలనాయుడు , ఇందల కొండల రావు , గొర్లె శ్రీనివాసరావు , బొడ్డపల్లి అప్పారావు ,మేడిశెట్టి బాలాజీ నాయుడు , వెన్నెల పాలెం మహిళలు నాయకులు కార్యకర్తలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## తానం గ్రామంలో

# ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

**పరవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు రొట్టు పంపిణీ చేసిన తానం సర్పంచ్ కన్నూరు దేవి వెంకటరమణ**



**పరవాడ, జనవరి 18, మేజర్ న్యూస్**

టీడీపీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 29వ వర్ధంతి వేడుకలను మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. వాడవాడలా టీడీపీ శ్రేణులు వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తానం గ్రామంలో సర్పంచ్ కన్నూరు దేవి వెంకటరమణ ఆధ్వర్యంలో

ఘనంగా నివాళులర్పించడం జరిగింది అనంతరం పరవాడ ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు మరియు రొట్టెలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలోనే తెలుగువారికి ప్రత్యేక గుర్తింపు తెచ్చిన ఏకైక నాయకుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నందమూరి తారకరామారావు అని, ఆంధ్ర రాష్ట్ర చరిత్రలోనే ఎంతో గొప్ప సంస్కరణలు తీసుకువచ్చి పేద ప్రజల ఆశాజ్యోతి గా నిలిచారని, నందమూరి తారక రామారావు భారతరత్న కేంద్ర ప్రభుత్వం ఇవ్వాలని కోరారు. నందమూరి తారక రామారావు ఆశయాలను , ఆకాంక్షలను ప్రతి ఒక్కరూ ప్రజల వద్దకు తీసుకువెళ్లాలని, తెలుగుదేశం పార్టీని స్థాపించి ఆంధ్ర రాష్ట్ర ప్రజల గుండెలలో చిరస్థాయిగా నిలిచారని, తెలుగుదేశం పార్టీ ఈనాడు ఇంత ప్రభంజనం సాధించిందంటే స్వర్గీయ నందమూరి తారకరామారావు ఆశయాలకు అనుగుణంగా నేటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పని చేస్తున్నారని, పేదవారికి రెండు రూపాయలకే కిలో బియ్యం, పక్కా ఇల్లు, పింఛన్ పెంపు ఇటువంటి ఎన్నో కార్యక్రమాలు నందమూరి తారక రామారావు చేసినవెనని, నేటి యువత ఎన్టీఆర్ ను ఆదర్శంగా తీసుకోవాలని ఆయన కోరారు .ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**జాయింటు కలెక్టరు ఎం. జాహ్నవి**

**అనకాపల్లి ప్రతినిధి,జనవరి 18, మేజర్ న్యూస్:**



ప్రతి ఒక్కరు వారి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జాయింటు కలెక్టరు ఎం. జాహ్నవి తెలిపారు. జిల్లాలో నిర్వహించిన "స్వచ్ఛ ఆంధ్ర %–% స్వచ్ఛ దివాస్" కార్యక్రమంలో భాగంగా వి.మాడుగుల గ్రామంలో నిర్వహించిన స్వచ్ఛత కార్యక్రమంలో జాయింటు కలెక్టరు పాల్గొని పరిసరాలను శుభ్రం చేసి, చెత్తను ట్రాక్టరులో వేసారు. ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. దేశంలోనే అత్యంత పరిశుభ్ర రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో నెలలో ఒక శనివారం "స్వచ్ఛత" కోసం అంకితం కావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు ప్రతి నెలలో మూడవ శనివారం "స్వచ్ఛ ఆంధ్ర %–% స్వచ్ఛ దివాస్" కార్యక్రమాన్ని భారీ స్థాయిలో నిర్వహించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు.గ్రామాలలో ప్రతి ఒక్కరు వ్యక్తిగత మరుగుదొడ్లు వినియోగించాలని, బహిరంగ మలవిసర్జన చేయకూడదన్నారు. గ్రామాలలో చెత్తకుప్పలు, మురుగునీటి కుంటలు లేకుండా చూడాలని, మురుగునీటి కాలువలలో చెత్తనువేయకూడదని తెలిపారు. ప్లాస్టిక్ వాడకం మూలంగా నీరు, భూమి వనరులు కలుషితమవుతున్నాయని, కావున ప్లాస్టిక్ వాడకం మానివేయాలని సూచించారు. అనంతరం డంపింగుయార్డును పరిశీలించారు. డంపింగు యార్డులో గల వర్మికంపోస్టు తయారీ షెడ్డును వినియోగంలోనికి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. గ్రామాలలో ఎక్కడా చెత్తకుప్పలు ఉండకూడదని, ప్రజలు చెత్తను పంచాయతీ సిబ్బందికి అందజేసేవిధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఇఇ వీరన్నాయుడు, తహశీల్దారు కె. రమాదేవి, ఎం పి డి ఒ కె. అప్పారావు, ఇఒపిఆర్డి పి.ఎల్.సతీష్ కుమార్, గ్రామ సర్పంచ్ యడ్ల కళావతి, ప్రజలు పాల్గొన్నారు.

# 11,440 కోట్ల ప్యాకేజీ ప్రకటన పెద్ద ఊరట

**విజయనగరం టౌన్, జనవరి18, మేజర్ న్యూస్ :**




విశాఖపట్నం ఉక్కు కర్మాగారం పై రెండు తెలుగు రాష్ట్రాల ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానం ఉందని అటువంటి ఉక్కు కర్మాగారం పరిస్థితి కొడిగట్టిన దీపంలా ఉందని తెలిసి ఉక్కు అభిమానులు ఉద్యోగులు,కార్మికులు, రాజకీయ పార్టీల నేతలు తీవ్ర ఆందోళన చెందారని శుక్రవారం కేంద్ర ఉక్కు,భారీ పరిశ్రమల మంత్రి హెచ్.డి.కుమారస్వామి,పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు,ఉక్కు భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ ల ప్రకటన తో రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు,ఉక్కు ఫ్యాక్టరీ అభిమానులు ఆనందం వ్యక్తం చేశారని లోక్ సత్తాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి అన్నారు శనివారం పార్టీ జిల్లా కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ విశాఖ ఉక్కు అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ 11,440 కోట్ల ప్యాకేజీని ప్రకటించడం,ప్రైవేటికరణ ప్రసక్తేలేదని స్పష్టం చెయ్యడం,రెండేళ్ల లో విశాఖ ఉక్కుని దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలబెడతామని ప్రకటించడంతో రాష్ట్ర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని,రాష్ట్రంలో కూటమి సర్కార్ కేంద్ర ప్రభుత్వం పై వత్తిడి తెచ్చి ప్యాకేజీ ప్రకటన చేయించి విజయం సాధించిందని భీశెట్టి అన్నారు విశాఖపట్నం ఉక్కు కర్మాగారం కి కేంద్ర ప్రభుత్వం వెంటనే సొంత గనులు మంజూరు చేయాలని కోరారు, ప్రజల భావోద్వేగాలను అర్థం చేసుకున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు లోక్ సత్తాపార్టీ నుండి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు,పరిశ్రమలో మూత పడ్డ ఫర్నేస్ లు వెంటనే ప్రారంభించాలని భీశెట్టి కోరారు.

### ఎన్టీఆర్ ఆశయ సాధనకు

# ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**జనసేన నేత గురాన అయ్యలు**






**విజయనగరం కార్పొరేషన్ , జనవరి18, మేజర్ న్యూస్ :**

పేదల అభ్యున్నతికి కృషి చేసిన స్వర్గీయ నందమూరి ఎన్టీ రామారావు ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జనసేన నేత గురాన అయ్యలు అన్నారు. తెదేపా వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా కార్పొరేషన్ కార్యాలయం వద్ద వున్న ఎన్టీఆర్ విగ్రహానికి శనివారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గురాన అయ్యలు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో ఎన్టీఆర్ వల్లే రాజకీయ చైతన్యం వచ్చిందన్నారు. ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు చిరస్థాయిగా నిలిచిపోయాయని గుర్తు చేసుకున్నారు. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో పేదవాడికి పట్టెడన్నం పెట్టాలన్న సంకల్పంతో కిలో బియ్యం రెండు రూపాయల పథకం తీసుకువచ్చారని కొనియాడారు. పేదలకు పక్కా ఇల్లు ఇచ్చిన ఘనత అన్న ఎన్టీఆర్‌దని, సంక్షేమ పథకాల ఆరాధ్యుడు నందమూరి తారక రాముడని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు అడబాల వేంకటేష్ నాయుడు, ఎంటి రాజేష్ , రంగూరి భరత్ , ఎమ్ .పవన్ కుమార్ , గొల్లపల్లి మహేష్ , వజ్రపు నవీన్ కుమార్,పృథ్వీ భార్గవ్, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు

## ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పించిన నాయకులు.



**పాయకరావుపేట జనవరి 18 మేజర్ న్యూస్.**

టిడిపి వ్యవస్థాపకుడు దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా సీనియర్ నాయకులు జిల్లా తెదేపా మాజీ ఉపాధ్యక్షుడు గొర్రెల రాజబాబు,పట్టణ మాజీ అధ్యక్షుడు మజ్జూరి నారాయణరావు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కలిగట్ల శ్రీను, తెదేపా యువ నాయకుడు గొల్లపల్లి నాగు,తలారి రాజా,భజంత్రీల శివ,సఖిలేటి నాగేశ్వరరావు,పడాల కోటి,దాసరి రాజేష్,ముత్తి జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి

### స్వచ్ఛ ఆంధ్ర లో పాల్గొన్న డిఎంహెచ్వో



**పార్వతిపురం రూరల్ జనవరి 18 (మేజర్ న్యూస్):**

పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే మంచి వాతావరణంలో మంచి ఆరోగ్యంగా ఉండగలమని డిఎంహెచ్వో ఎస్ .భాస్కరరావు అన్నారు. శనివారం మండలంలోని బంధలుప్పి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగిన స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛదివస్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పీహెచ్సీ వైద్యులు తిరుమల ప్రసాద్ తో కలిసి ఆసుపత్రి పరిసర ప్రాంతాల్లో శుభ్రం చేశారు. అంతేకాకుండా స్వయంగా చీపురు చేత పట్టి వ్యర్థాలను శుభ్రం చేస్తూ అందర్నీ స్ఫూర్తిదాయకంగా నిలిచారు. ప్రతి నెల 3వ శనివారం పారిశుద్ధ్య పనులు చేసి పరిసరాలను శుభ్రం చేయించమని ఆదేశించారు. పిహెచ్సీ యొక్క పరిసరాల శుభ్రత పై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ పర్యటనలో భాగంగా పీహెచ్సీ అన్ని విభాగాలు పరిశీలన చేసి రికార్డులు రిపోర్టులు టార్గెట్లు రివ్యూ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. పి హెచ్ సి లో గల లాబ్ లో డీఎంహెచ్వో స్వయంగా షుగర్, హెచ్.బి పరీక్షలు చేయించుకుని రిపోర్టులను పరిశీలించారు. ఆయనతో పాటు జిల్లా నోడల్ అధికారి డాక్టర్ ఎం. వినోద్ కుమార్, సీసీ శ్రీనివాసరావు, పీహెచ్సీ వైద్యులు డాక్టర్ ఎన్ఎంకె తిరుమల ప్రసాద్, డాక్టర్ పి శ్రీకాంత్, శ్రీరాములు నాయుడు, పిహెచ్సీ సిబ్బంది ఉన్నారు.

# రాష్ట్ర రాజకీయాల్లో ఎన్టీఆర్ చిరస్మరణీయుడు : ఎమ్మెల్యే

**పార్వతిపురం రూరల్ జనవరి 18 ( మేజర్ న్యూస్):**



రాష్ట్ర రాజకీయాల్లో ఎన్టీఆర్ సృష్టించిన సంచలనం చెరస్మరణీయమని ,అది ఎంతో మందికి ఆదర్శనీయమే కాకుండా యువతకు రాజకీయ బిక్ష పెట్టిన ఏకైక నాయకుడు అన్న నందమూరి ఎన్టీఆర్ అని స్థానిక ఎమ్మెల్యే విజయ్ చంద్ర గుర్తు చేసుకున్నారు. మండలంలోని నర్సిపురం గ్రామంలో గల ఎన్టీఆర్ విగ్రహం వద్ద శనివారం పూలమాలవేసి నివాళులర్పించారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ప్రత్యేక సేవ కార్యక్రమాలు ఆ పార్టీ నాయకులు వెంకటరమణ ఆధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే తొలితా గ్రామంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఆయన చేసిన సేవలను రాజకీయాల్లో సృష్టించిన సంచలనాలను మహిళల కోసం ప్రవేశపెట్టిన పథకాల కోసం రాష్ట్ర ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రజల యోగక్షేమాల దృశ్య అవలంబించిన పథకాలు ఉచిత బియ్యం వంటి పథకాలు గుర్తు చేసుకుని, భౌతికంగా ఎన్టీఆర్ మన మధ్య లేకపోయినా శారీరకంగా ఆయన చేసిన సేవలు మంచి పనులు ప్రతి ఒక్కరు గుండెల్లో ఉన్నాయని భావిద్వేగానికి లోనయ్యారు. ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ ప్రతి ఒక్క తెలుగు వాడికి ఆత్మ గౌరవాన్ని నింపుతుందని అన్నారు. ఈ వర్ధంతి కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు గొట్టాపు వెంకట నాయుడు తో పాటు మండల పార్టీ అధ్యక్షులు చంటిబాబు ,చంద్రమౌళి తదితరులు ఉన్నారు.

# స్వచ్ఛతతోనే ఆరోగ్యం: ఎంపీడీవో




**పార్వతిపురం రూరల్ జనవరి 18 ( మేజర్ న్యూస్):**

ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసర ప్రాంతాలు వీధులు గ్రామాలను శుభ్రంగా ఉంచుకోవాలని స్వచ్ఛతతోనే ఆరోగ్యం ముడిపడి ఉంటుందని ఎంపీడీవో రూపేష్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పిలుపుమేరకు స్వచ్ఛ ఆంధ్ర ..స్వచ్ఛ దివస్ కార్యక్రమం మండలంలోని ఎమ్మానగరం గ్రామంలో నిర్వహించారు. శనివారం ఎంపీడీవో రూపేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వంగపండు లక్ష్మీ తో పాటు ఈ ఓ పి ఆర్ డి రమణమూర్తి, సచివాలయ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు గ్రామస్తులు పాల్గొని స్వచ్ఛత యొక్క గొప్పతనాన్ని వివరించారు. అంతేకాకుండా పారిశుధ్య పనులను చేపట్టి రోడ్డుకి ఇరువైపులా ఉన్న వ్యర్థాలను శుభ్రం చేశారు. బహిరంగ ప్రదేశాల్లో ,కాలువల్లో వ్యర్థాలు వేయకూడదని, ముఖ్యంగా బహిరంగ మలమూత్ర విసర్జన వల్ల అనేక రోగాలు ప్రభులే అవకాశం ఉందని మహిళలకు అవగాహన కల్పిస్తూ చెత్త డొక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధికార యంత్రాంగం తో కలిసి గ్రామ సర్పంచ్ లక్ష్మి చీపురు పట్టి గ్రామంలో గల ప్రధాన రహదారులను శుభ్రం చేశారు. అనంతరం స్వచ్ఛ్ ఆంధ్ర యొక్క ప్రతిజ్ఞను అందరితో చేయించారు.

### అందరి భాగస్వామ్యంతో

# స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్ విజయవంతం

**ఎంపీడీవో జి పైడితల్లి వెల్లడి**

**రావుపల్లిలో సర్పంచ్ బొంతాడ మహేష్ ఆధ్వర్యంలో కార్యక్రమం**

**ప్రజల భాగస్వామ్యంతో ఏ కార్యక్రమమైనా విజయవంతం... సర్పంచ్ మహేష్**

**గరుగుబిల్లి ,జనవరి18, మేజర్ న్యూస్:**




అందరి భాగస్వామ్యముతో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్ కార్య క్రమం విజయవంతమవుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధి కారిని జి పైడితల్లి అన్నారు. మండల పరిధిలోని రావుపల్లి గ్రామంలో శనివారం గ్రామ పంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు (మహేష్) ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమమును నిర్వహిం చారు. ఈసందర్భంగా గ్రామములోని ఆయా వీధులలో ర్యాలీ నిర్వహిస్తూ కార్యక్రమం యొక్క ఆవశ్యకతను ప్రజలకు తెలియజేశారు. అదే విధం గా కార్యక్రమంపై ప్రజలకు మరింత అవగాహన కల్పించేందుకు మాన వహారం కార్యక్రమమును నిర్వ హించారు. శ్రమదానముతో పరిస రాలు పరిశుభ్రం చేసే కార్యక్రమ మును చేపట్టారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎంపీడీవో పైడితల్లి మాట్లాడుతూ ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమము ను గ్రామపంచాయతీలో చేపట్టను న్నామని పేర్కొన్నారు. గ్రామ పంచా యతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వర రావు (మహేష్), మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలంటే ప్రజల సహకారం ఎంతో అవసర మని తెలిపారు. పరిసరాలు పరిశు భ్రంగా ఉంటే ఎటు వంటి వ్యాధులు ప్రబలవని పేర్కొన్నారు. ఈకార్య క్రమంలో మండల ఈవోపీఆర్ డి ఎల్ గోపాలరావు, మండల వెలుగు ఏపిఎం పెదిరెడ్ల అప్పలనాయుడు, ఉపాధి హామీ పథకం ఏపీవో మండల గౌరీనాథ్, గ్రామ పంచాయతీ కార్య దర్శి బలగ వెంకటసాయికృష్ణ, ఉపాధి క్షేత్ర సహాయకులు మర్రాపు శంకర్రావు, జి దిలీప్, తదితరులు పాల్గొన్నారు.

### దేశ రాజకీయాలను శాసించిన

# గొప్ప వ్యక్తి నందమూరి తారక రామారావు

### నియోజకవర్గం ఎమ్మెల్యే విజయ్ చంద్ర





**పార్వతీపురం, జనవరి 18, మేజర్ న్యూస్ :**

దేశ రాజకీయాలలో శాసించిన గొప్ప వ్యక్తి నందమూరి తారకరామారావుని ఎమ్మెల్యే. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద నర్సీపురంలో రామారావు విగ్రహాలకు పూలమాలలు వేసి ఎమ్మెల్యే విజయ చంద్ర,నాయకులు నివాళులర్పించారు. అనంతరం క్యాంప్ ఆఫీసు వద్ద మెగా వైద్య సేవ నిర్వహించారు. ఈ శిబిరాల్లో వివిధ విభాగాలకు చెందిన వైద్యులు వైద్య పరీక్షలు చేశారు 850 మందికి వైద్య పరీక్షలు చేసి అవసరమైన మందులు అందజేశారు. నియోజకవర్గంలోని సీనియర్ నాయకులుకుఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగువారికి సుపరిపాలన అందించేందుకు నందమూరి తారక రామారావు నడుము కట్టారు. తెలుగుదేశం పార్టీని స్థాపించి 8 నెలల్లోనే అధికారాన్ని చేపట్టి పేదలు బడుగు బలహీన వర్గాలకు అనేక సంక్షేమ పథకాలు అందజేశారు. అన్నారు.కుతంత్రాలు చేపట్టిన అన్నింటిని ధైర్యంగా ఎదుర్కొని తెలుగు ప్రజల కోసం క్రమశిక్షణ గల పార్టీ తెలుగుదేశం పార్టీ అని చాటి చెప్పారని ఎమ్మెల్యే అన్నారు. తెలుగు ప్రజల కోసం పుట్టిన పార్టీని నందమూరి తారక రామారావు ఆశయాలను చంద్రబాబు నాయుడు ముందుకు తీసుకు వెళుతూ రాష్ట్ర అభివృద్ధికి తనవంతు కృషి చేస్తున్నారని అన్నారు తెలుగు ప్రజలు ఉన్నంతకాలం తెలుగుదేశం పార్టీ వారికి కోసం పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# స్వచ్ఛ పార్వతీపురం లక్ష్యంగా కృషి చేయాలి

### పిలుపునిచ్చిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర





**పార్వతీపురం, జనవరి 18, మేజర్ న్యూస్ :**



ప్రభుత్వం పిలుపుమేరకు ప్రతి ఒక్కరూ స్వచ్ఛ పరిసరాలు లక్ష్యంగా కృషి చేయాలని ఎమ్మెల్యే విజయ్ చంద్ర పిలుపునిచ్చారు. నియోజకవర్గ కేంద్రం పార్వతీపురం పురపాలక సంఘం నెహ్రూ మార్కెట్ వద్ద ఆయన స్వచ్ఛత కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. చీపురు చేత పట్టి చెత్తను ఉడ్చారు. పరిసరాల శుభ్రంగా ఉంచుకుంటే చక్కని ఆరోగ్యం సొంతమవుతుందిని ఎమ్మెల్యే అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందిని స్వచ్ఛ పార్వతీపురం కి మనమంతా కలిసి సాగుతామని అన్నారు. ప్రభుత్వ ఆశయం నెరవేర్చేందుకు తద్వారా అందరికీ చక్కని ఆరోగ్యం సమకూరేలా ప్రయత్నించేద్దాం అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్, మున్సిపల్ కమిషనర్, అధికారులు, టిడిపి నాయకులు, కౌన్సిలర్స్ పాల్గొన్నారు.

### స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్

# ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు



**పాయకరావుపేట జనవరి 18 మేజర్ న్యూస్.**

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి దేశంలోనే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని అత్యంత పరిశు భ్రమైన రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని అధికారులు స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ ప్రతిజ్ఞ చేశారు.అలాగే మండలంలోని ప్రతి గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రతి నెల మూడో శనివారం ఈ కార్యక్రమం ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి జి.వి లక్ష్మి,ఎంపీడీవో జయ ప్రకాష్ రావు,మండల పరిషత్ సూపరింటెంట్ సి హెచ్ ఆర్ కే వర్మ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే జగదీశ్వరి.



**గుమ్మలక్ష్మీపురం. జనవరి 18, (మేజర్ న్యూస్).**



గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకముగా నిర్వహించుచున్న, స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, కురుపాం నియోజకవర్గ శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జగదీశ్వరి మాట్లాడుతూ, పరిసరాల పరిశు భ్రత కొరకు ప్రతి రోజు కొంత సమయం కేటాయించాలని, స్వచ్ఛత కార్యక్రమాల కొరకు శ్రమదానం చేసి పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ సాధించే సంకల్పానికి కట్టుబడి ఉండాలని తెలియజేశారు. అనంతరం ఎల్విన్ పేట కూడలిలో మానవహారంగా ఏర్పడి అధికారులు, సిబ్బంది, ప్రజలతో కలిసి స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్ ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో ఈ ఓ ఆర్ డి కే.ధర్మారావు, తెదేపా మండల కన్వీనర్ పాడి సుదర్శన్ రావు, తెదేపా నాయకులు, ఐసిడిఎస్ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

### సజావుగా కొనసాగుతున్న

# కానిస్టేబుల్ ఉద్యోగాల నియామక ప్రక్రియ




**విజయనగరం క్రైం , జనవరి 18, మేజర్ న్యూస్ :**

స్టైఫెండరీ పోలీసు కానిస్టేబులు ఉద్యోగ నియామకాలకు ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు పి.ఎం.టి. ,పి.ఈ.టి. పరీక్షల ప్రక్రియ కొనసాగుతున్నట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. జనవరి 18న నిర్వహించిన 13వ రోజు పి.ఎం.టి. , పి.ఈ.టి. పరీక్షలకు 600 మంది పురుష అభ్యర్థులు హాజరుకావాల్సి ఉండగా, 517 అభ్యర్థులు మాత్రమే పి.ఎం.టి./పి.ఈ.టి. పరీక్షలకు హాజరయ్యారని, వారిలో 370మంది అభ్యర్థులు తుది రాత పరీక్షకు అర్హత సాధించారన్నారు. నియామకాల ప్రక్రియ వేకువ జామున 5గంటల నుండే ప్రారంభం కావడం, ప్రణాళికాబద్ధంగా వ్యవహరించడంతో, పి.ఎం.టి., పి.ఈ.టి. పరీక్షలు సకాలంలో పూర్తయ్యా యన్నారు. పోలీసు నియామకాల ప్రక్రియను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, ఎఆర్ అదనపు ఎస్పీ జి.నాగేశ్వరరావు స్వయంగా పర్యవేక్షించారు. అభ్యర్థులకు ముందుగా హాల్ టిక్కెట్లును పరిశీలించి, పోలీసు పరేడ్ గ్రౌండులోకి అనుమతించారు. అనంతరం, అభ్యర్థుల విద్యార్హతలు, రిజర్వేషన్లు, వయస్సు నిర్ధారించే ధృవ పత్రాలను పరిశీలించి, అన్ని సర్టిఫికేట్స్ సక్రమంగా ఉన్న అభ్యర్థులకు మాత్రమే బయోమెట్రిక్ తీసుకొని, పి.ఎం.టి. పరీక్షలకు అనుమతించామన్నారు. ఆధునిక సాంకేతిక నైపుణ్యం కలిగిన డిజిటల్ ఇక్విప్మెంట్స్ వినియోగించి, అభ్యర్థుల ఎత్తు, ఛాతీ కొలతలను నిర్ధారించి, అర్హత సాధించిన అభ్యర్థులకు పి.ఈ.టి. పరీక్షలను అనుమతించామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. ఈ నియామక ప్రక్రియలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, ఎఆర్ అదనపు ఎస్పీ జి.నాగేశ్వరరావు, డిఎస్పీలు ఎం.వీరకుమార్, యూనివర్స్, పి.వి.రమణమూర్తి, ఎస్.బాపూజీ, టి.ఎన్.శ్రీనివాసరావు, కే. థామస్ రెడ్డి, ఎఓ పి.శ్రీనివాస రావు, పలువురు సిఐలు, రిజర్వు ఇన్స్పెక్టర్లు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, పిఈటీలు మరియు ఇతర పోలీసు అధికారులు, పోలీసు కార్యాలయ ఉద్యోగులు పాల్గొని, ఎంపిక ప్రక్రియ సజావుగా జరిగే విధంగా విధులు నిర్వహించారు.

# మిలీనియం సాఫ్ట్ వేర్ సోల్యూషన్స్ ద్వారా 35 మంది విద్యార్థులకు ప్లేస్మెంట్



శనివారం మిలీనియం సాఫ్ట్వేర్ సోల్యూషన్స్, ద్వారకానగర్, విశాఖపట్నం నిర్వహించిన క్యాంపస్ డ్రైవ్లో 35 మంది విద్యార్థులు ప్లేస్మెంట్ను పొందారు. ఈ సందర్భంగా మిలీనియం సాఫ్ట్వేర్ సోల్యూషన్స్ సెంట్రల్ మేనేజర్ శ్రీ వరదా రవి కుమార్ మాట్లాడుతూ, ఈ క్యాంపస్ డ్రైవ్ ఎం/ ఎస్ భార్గో ఇన్నోవేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ , విశాఖపట్నం అసోసియేట్ సాఫ్ట్వేర్ ఇంజనీర్ స్థానం కోసం నిర్వహించబడిందని తెలిపారు. ఈ సంస్థ అనువర్తన అభివృద్ధి మరియు నిర్మాణ సాంకేతికతలో ప్రముఖ సంస్థగా గుర్తింపు పొందింది. ఈ క్యాంపస్ డ్రైవ్లో 250 మంది బిటెక్ తాజా పట్టభద్రులు/గ్రాడ్యుయేట్లు పైథాన్, జావా, నెట్ లో మంచి నైపుణ్యాలు ఉన్నవారు పాల్గొన్నారు. వీరిలో 35 మందికి ప్లేస్మెంట్ లభించింది. శ్రీ రవి కుమార్ 17 ఆగస్టు 2024 న నిర్వహించిన మరో క్యాంపస్ డ్రైవ్లో 45 మంది సి.ఎస్.ఇ విద్యార్థులు ప్లేస్మెంట్ పొందిన విషయాన్ని గుర్తు చేశారు. అలాగే, భవిష్యత్తులో మరిన్ని జాబ్ ఫెయిర్స్ మరియు క్యాంపస్ డ్రైవ్స్ నిర్వహించే యోచనలో ఉన్నామని తెలిపారు. మిలీనియం సాఫ్ట్వేర్ సోల్యూషన్స్ ప్రస్తుతం డేటా సైన్స్, ఏడబ్ల్యుఎస్, డెవ్ఓప్స్, ఫుల్ స్టాక్ డెవలప్మెంట్ వంటి ట్రెండింగ్ కోర్సులను పరిశ్రమకు అనుగుణంగా, అనుభవజ్ఞులైన అధ్యాపకులతో అందిస్తున్నది. మిలీనియం హెచ్ ఆర్ మేనేజర్ దివ్య జ్యోతి , తదుపరి క్యాంపస్ డ్రైవ్ సివిల్ విద్యార్థుల కోసం నిర్వహించబడుతుందని ప్రకటించారు. ఆమె 25 సంవత్సరాల అనుభవంతో మిలీనియం సాఫ్ట్వేర్ సోల్యూషన్స్ ఇప్పటివరకు 5,00,000 మందికి పైగా విద్యార్థులకు ప్లేస్మెంట్లను అందించిందని, భవిష్యత్తులో ఇంకా ఎక్కువ మందిని ప్లేస్ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. భార్గో ఇన్నోవేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సీనియర్ సిస్టమ్ అనలిస్ట్ ఎన్. వి. బి. ప్రదీప్, వెబ్ అప్లికేషన్ అభివృద్ధిలో కృత్రిమ మేధ (ఏఐ) ప్రాముఖ్యతను గుర్తు చేసి, అభ్యర్థులు మంచి కెరీర్ అవకాశాల కోసం డేటా సైన్స్ వంటి అత్యున్నత సాఫ్ట్వేర్ కోర్సులు నేర్చుకోవాలని సూచించారు. మిలీనియం సాఫ్ట్వేర్ సోల్యూషన్స్ సాఫ్ట్వేర్ కోర్సులలో మంచి గుర్తింపు పొందిన శిక్షణ సంస్థగా పేర్కొని, క్యాంపస్ డ్రైవ్ను నిర్వహించిన మేనేజ్మెంట్ను అభినందించారు.ఈ కార్యక్రమంలో మిలీనియం సాఫ్ట్వేర్ సోల్యూషన్స్ హెచ్ ఆర్ ఎగ్జిక్యూటివ్ శ్రీ జి. సాగర్, భార్గో ఇన్నోవేషన్స్ నుండి అసిస్టెంట్ హెచ్ ఆర్ మేనేజర్ వైవి రాజు, టీమ్ లీడ్ బి.శ్రీనివాస్ తదితరులు కూడా పాల్గొన్నారు.



# డ్రైవర్లకు ఆరోగ్య పరీక్షలు



పార్వతీపురం, జనవరి 18, మేజర్ న్యూస్ :

రహదారి భద్రతా మాసోత్సవాలలో భాగంగా జిల్లా రవాణా శాఖాధికారి అధ్వర్యంలో 400 మంది డ్రైవర్స్ కు (ఆటో, మాక్సీ, క్యాబ్,లారీ ) జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని పెద్ద ఎత్తున ఏర్పాటు చేయడం జరిగిందని మోటారు వెహికల్ ఇన్స్పెక్టర్ ఎం.శశి కుమార్ తెలిపారు. వాహన డ్రైవర్స్ తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని సూచించారు. డ్రైవర్లకు ట్రాఫిక్ సిగ్నల్స్, రోడ్ ప్రమాదాలు,అధిక ప్రయాణికులతో ప్రయాణం, హెల్మెట్ ధారణ, ఓవర్ స్పీడ్ ఇతర రహదారి భద్రతపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. డ్రైవర్లకు కంటి పరీక్షలు,బి.పి, షుగరు పరీక్షలు, శారీరక ధృఢ పరీక్షలు నిర్వహించామని పేర్కొన్నారు. సమస్య ఉన్న వారికి వైద్య శాఖ సిబ్బంది మందులను ఉచితముగా ఇచ్చారని ఆ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ జి.సీతారాం, జి.సత్యనారాయణ, ఎన్. రమేష్, బి. కాశీరాం నాయక్, డా: హరి జగన్, జనరల్ ఫిజీషియన్, డా.పి.నారాయణరావు, జనరల్ ఫిజీషియన్, మెడికల్ ఆఫీసర్, డా:చంద్ జనరల్ ఫిజిషియన్, టి.వెంకట రమణ, ల్యాబ్ టెక్నీషియన్ కె.రవి, ఫార్మసిస్ట్, టి.శ్రీనివాసరావు, ఆప్టోమెట్రిస్ట్, కె.కార్తీక్, జి.సురేష్, మనో యం.ఎన్.ఓ లు, ట్రాన్స్పోర్ట్ కానిస్టేబుల్, హోం గార్డ్లు, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# నందమూరి తారక రామారావు విగ్రహానికి నివాళులర్పించిన కురుపాం ఎమ్మెల్యే జగదీశ్వరి



గుమ్మలక్ష్మీ పురం. జనవరి 18, (మేజర్ న్యూస్).

గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రం, ఎల్విన్ పేట జంక్షన్ లో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రివర్యులు స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా నూతనంగా ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహానికి ప్రభుత్వ విప్, కురుపాం నియోజకవర్గ ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి ఆవిష్కరించి, పూలమాల వేసి నివాళులు అర్పించారు. ప్రపంచానికి తెలుగు జాతి యొక్క కీర్తి, ప్రతిష్టలను ప్రపంచవ్యాప్తంగా తెలియజేసిన నందమూరి తారకరామారావు ఆశయాలను ప్రతి ఒక్కరు ముందుకు తీసుకెళ్లాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా పార్టీ అధ్యక్షులు పాడి సుదర్శన్ రావు, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త కద్రక మల్లేశ్వరరావు, నియోజకవర్గ ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి అడ్డాకుల నరేష్, నాయకులు బిడ్డిక పద్మావతి, శంకర్రావు, వెంకట్రావు, సుధా, కామేశ్వరరావు, జయంత్, దాసు, రమేష్, ఆనంద్, ఇతిష్, చలపతిరావు, రామకృష్ణ, సిబేశ్వరరావు, మన్మధ, రామారావు, తదితరులు పాల్గొనీ స్వర్గీయ నందమూరి తారక రామారావు కు నివాళులు అర్పించారు.

# గిరిజనులు అటవీ ఉత్పత్తుల నాణ్యత ప్రమాణాలు పాటించాలి.

### జిసిసి మేనేజర్ కృష్ణ ప్రసాద్ రావు.



గుమ్మలక్ష్మీపురం. జనవరి 18, (మేజర్ న్యూస్).

గిరిజనులు అటవీ ప్రాంతంలో సేకరించిన అటవీ ఉత్పత్తుల నాణ్యత ప్రమాణాలను పాటించాలని గుమ్మలక్ష్మీపురం గిరిజన సహకార మార్కెటింగ్ సొసైటీ బ్రాంచ్ మేనేజర్ వి. కృష్ణ ప్రసాదరావు కోరారు. శనివారం ఆయన గోరడ గ్రామంలో అటవీ ఉత్పత్తుల నాణ్యత ప్రమాణాలు పెంచడము మరియు వాటి నిల్వ కొనుగోలు కేంద్రాలకు తెచ్చే విధానముపై అవగాహన కార్యక్రమం నిర్వహించే గిరిజనులతో మాట్లాడారు. అటవీ ప్రాంతంలో లభ్యమయ్యే పలు రకాల అటవీ ఉత్పత్తులు ప్రజలకు సక్రమంగా అందేలా కృషి చేయాలని కోరారు. నాణ్యమైన అటవీ కొత్తలో వలన అందరికీ సౌకర్యం కలుగుతుందని ఈ మేరకు మంచి అటవీ ఉత్పత్తులను గిరిజన సహకార మార్కెటింగ్ సొసైటీ కి అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ఈ ఏడాది గిరిజన కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ కొనుగోలు ధరలు గురించి వివరించారు. నాణ్యమైన ఉత్పత్తులతో ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరుతుందని అన్నారు. నాణ్యమైన సరుకులు తమ సంస్థకు అందిస్తే ప్రభుత్వం నిర్దేశించిన ధరను అందిస్తామని అన్నారు. అనంతరం గౌరడ సంతలో పలు రకాల ఉత్పత్తులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిసిసి గోదాం సూపర్డెంట్ సాంబశివరావు, ఇతర సేల్స్ మాన్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# గర్భాంలో స్వచ్ఛ ఆంధ్ర, దివస్ కార్యక్రమం.!

### ప్రారంభించిన ఎంపిడిఓ జి. భాస్కర రావు.!

మెరకముడిదాం జనవరి 18 మేజర్ న్యూస్.




మెరకముడిదాం మండలం గర్భాం గ్రామంలో ఎంపిడిఓ జి. బాస్కరరావు ఆధ్వర్యంలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ, సమాజం లో ప్రతి పౌరుడు పరిసరాల పరిశుభ్రత పై దృష్టి సారించాలని, అలాగే బహిరంగంగా చెత్త వేసే అలవాటును ప్రజలందరూ కలసి కట్టుగా బాధ్యత తో అరికట్టాలని ఎంపిడిఓ భాస్కర రావు కోరారు. ప్రభుత్వ ఉత్తర్వులు అనుసరించి నెలలో ప్రతీ మూడవ శనివారం చేపట్టే ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలు నుంచి స్పందన వస్తోందన్నారు. మండలం లో 29 పంచాయితీలలో ఈ కార్యక్రమంను ఆయా సచివాలయం సిబ్బంది నిర్వహించినట్లు తెలిపారు. స్వచ్ఛ ఆంధ్ర , స్వచ్ఛ దివస్ కార్యక్రమం ఆవశ్యకత ను తెలియ జేశారు. ఇకపై మండల పరిధిలో ప్రతినెలా మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించనునట్లు ఆయన తెలిపారు. అనంతరం గ్రామంలో ప్రతిజ్ఞ, ర్యాలీ, మాస్ క్లీనింగ్ డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్య క్రమం లో గర్భాం సచివాలయం ఈఓ, సిబ్బంది పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతలో ప్రతిఒక్కరూ భాగస్వామ్యం కావాలి

నెల్లిమర్ల, జనవరి 19, మేజర్ న్యూస్:



పరిసరాల పరిశుభ్రతలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని, ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు పిలుపునిచ్చారు. స్వచ్ఛంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా నెల్లిమర్ల పట్టణంలోని రామతీర్థం జంక్షన్ వద్ద శనివారం నిర్వహించిన పారిశుధ్య కార్యక్రమంలో చైర్ పర్సన్ బంగారు సరోజిని, వైస్ చైర్మన్ సముద్రపు రామారావు, టిడిపి మండల అధ్యక్షులు కడగల ఆనంద్ కుమార్, విశాఖ నార్త్ నియోజకవర్గం టిడిపి పరిశీలకులు సువ్వాడ రవిశేఖర్ తో కలిసి చీపుళ్లతో రోడ్లను శుభ్రం చేశారు. అంతకుముందు ఈ కార్యక్రమంలో ప్రజలందరినీ భాగస్వాములను చేస్తూ ప్రతిజ్ఞ చేయించారు. కర్రోతు మాట్లాడుతూ, క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా అంతటా స్వచ్ఛంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. ఇకనుంచీ ప్రతినెలా ఒక కొత్త అంశంతో 3వ శనివారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించే విధంగా రూపకల్పన చేసినట్లు తెలిపారు. మన ప్రాంతాన్ని పరిశుభ్రం చేసుకోవడం ద్వారా, మన ఆరోగ్యంతోపాటు, తోటివారి ఆరోగ్య పరిరక్షణకు సైతం కృషి చేయాలని కర్రోతు కోరారు. కార్యక్రమంలో కమిషనర్ అప్పలరాజు, టిడిపి జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు, ఆల్తి శ్రీనివాసరావు, క్లస్టర్ ఇన్చార్జ్ అట్టాడ శ్రీధర్, కౌన్సిలర్ అవనాపు సత్యనారాయణ, నాయకులు బయిరెడ్డి కల్యాణ్ చక్రవర్తి, ముడి మంచి లక్షణరావు, బంగారు శంకరరావు పాల్గొన్నారు.

### స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్ ప్రతిజ్ఞ చేస్తున్న విద్యుత్ సిబ్బంది.



పాయకరావుపేట జనవరి 18 మేజర్ న్యూస్.

పాయకరావుపేట విద్యుత్ కార్యాలయంలోని సిబ్బంది శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యుత్ సిబ్బంది స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ ప్రతిజ్ఞను చేశారు.పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడంలో తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.

# ఘనంగా ఎన్టిఆర్ వర్ధంతి వేడుకలు

### ఎన్ టి ఆర్ విగ్రహంకు పూలమాల లు వేసి నివాళులర్పించిన టిడిపి నాయకులు
### పాల్గొన్న అక్కేన మదు, పురుషో త్తంనాయుడు, తవిటినాయుడు...
### పేదలకు వస్త్రాలు పంపిణీ చేసిన టిడిపి నాయకులు మధు తదితరు లు



గరుగుబిల్లి ,జనవరి 18, మేజర్ న్యూస్:

తెలుగుదేశం పార్టీ వ్యవ స్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్య మంత్రి, స్వర్గీయ నందమూరి తారకరామారావు వర్ధంతి వేడు కలను శనివారం ఘనంగా నిర్వ హించారు. ఈసందర్భంగా తోటపల్లి గ్రామంలోని ఎన్ టి ఆర్ విగ్రహంకు, ఉల్లిభద్ర సమీపంలోని తోటపల్లి ప్రాజెక్టు కుడి కాలువ వద్ద ఉన్న నందమూరి తారకరామారావు విగ్రహా%శీ%కు తెలుగుదేశం పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘన%శీ%గా నివాళులర్పించారు. అదేవిధంగా ఎన్ టి ఆర్ వర్ధంతి వేడుకలు సందర్భంగా నిరుపేదలకు వస్త్రాలు పంపిణీ చేశారు.ఈసంద ర్భంగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అక్కేన మధుసూదన రావు మాట్లాడుతూ స్వర్గీయ ఎన్ టి రామారావు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పేద ప్రజల సంక్షేమం కోసం పలుసంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు.ఈకార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బిసి విభా గం అధికార ప్రతినిధి మర్రాపు పురు షోత్తమునాయుడు, మరడాన తవిటి నాయుడు, జిల్లా టిడిపి కార్యదర్శి ఎం బి విజయవాంకుశం, సంతోష పురం గ్రామపంచాయతీ సర్పంచ్ జిల్లా తెలుగుదేశం పార్టీ బి సి విభాగం ఉపాధ్యక్షులు అంబటి తవిటినాయుడు (రాంబా బు), తెలుగుదేశం పార్టీ నాయకులు మరడాన నారాయణస్వామి, కండేన బలరా%శీ%నాయుడు, ఎంపీటీసీ ప్రతినిధి యామల శ్రీనివాసరావు, అంబటి రామకృష్ణ, మార్కొండ పకీరునాయుడు,తంగుడు ఆనంద రావు, తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎన్టీఆర్

### - ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్ కర్రోతు



నెల్లిమర్ల, జనవరి 18, మేజర్ న్యూస్:

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ నందమూరి ఎన్టీ రామారావు ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు అన్నారు. నెల్లిమర్ల నగరపంచాయతీ పరిధి రామతీర్థం జంక్షన్ లో టిడిపి మండల అధ్యక్షులు కడగల ఆనంద్ కుమార్, విశాఖ నార్త్ నియోజకవర్గం టిడిపి పరిశీలకులు సువ్వాడ రవిశేఖర్ ఆధ్వర్యంలో శనివారం తెదేపా వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కార్యకర్తలు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని కర్రోతు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ తెలుగువారిలో రాజకీయ చైతన్యం తీసుకొచ్చాని చెప్పారు. ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు చిరస్థాయిగా నిలిచిపోయాయని గుర్తు చేశారు. పేదవాడికి పట్టెడన్నం పెట్టాలన్న సంకల్పంతో కిలో బియ్యం రూపాయ పథకం తీసుకువచ్చారని కొనియాడారు. పేదలకు పక్కా ఇల్లు ఇచ్చిన ఘనత ఎన్టీఆర్దని, సంక్షేమ పథకాల ఆరాధ్యుడు నందమూరి తారక రాముడని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు, క్లస్టర్ ఇన్చార్జ్ అట్టాడ శ్రీధర్, కౌన్సిలర్లు అవనాపు సత్యనారాయణ, కింతాడ కళావతి, నాయకులు బయిరెడ్డి నాగేశ్వరరావు, ఆల్తి శ్రీనివాసరావు, బొంతు వెంకటరమణ, గురాన అసిరినాయుడు, గురాన చక్రీధర్, రెడ్డి వేణు, పంచాది కిరణ్, బయిరెడ్డి కల్యాణ్ చక్రవర్తి, కాళ్ల రాజశేఖర్ పాల్గొన్నారు.

# చరిత్రలో చిరస్మరణీయుడుగా నిలిచిన నందమూరి ఎన్టీ రామారావు

### ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమంలో పేదలకు దుప్పట్లు పంపిణీ,

పాచిపెంట, జనవరి 18, మేజర్ న్యూస్:



చరిత్రలో చిరస్మరణీయుడుగా నందమూరి తారక రామారావు నిలిచారని టిడిపి మండల అధ్యక్షులు పిన్నింటి ప్రసాద్ బాబు అన్నారు. మండల కేంద్రమైన పాచిపెంట గ్రామంలో స్థానిక మీసేవ కోడల వద్ద నందమూరి తారకరామారావు 29వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షులు పిన్నింటి ప్రసాద్ బాబు మాట్లాడుతూ ఆంధ్రుల ఆరాధ్య దైవం ఎన్టీ రామారావు అని సూచించారు. ప్రపంచంలోనే తెలుగు రాష్ట్ర ప్రఖ్యాతను చాటి చెప్పన నేత ఎన్టీఆర్ నని తెలిపారు. ఆంధ్ర రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం అయిన తర్వాత తెలుగు ప్రజలకు గుర్తింపు మరియు సుపరపాలన తీసుకువచ్చిన మహనీయుడు అని అన్నారు. ఎన్టీఆర్ యొక్క ఆశయాలను ముందుకు తీసుకు వెళ్లాల్సిన బాధ్యత టిడిపి పార్టీ ప్రతి కార్యకర్త నాయకులపై ఉందని అన్నారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా 200 మంది నిరు పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ స్వచ్ఛఆంధ్ర- స్వచ్ఛదివాస్ లో భాగస్వాములు కావాలి

### కొమరాడ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి సుగుణకుమారి వెల్లడి
### పెదగుడబలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న పివో సుగుణకుమారి

గరుగుబిల్లి ,జనవరి18, మేజర్ న్యూస్:



స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగ స్వామ్యులు కావాలని కొమరాడ ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి గొట్టాపు సుగుణకుమారి అన్నారు. మండల పరిధిలోని పెదగుడబ గ్రామంలో శనివారం అంగన్వాడీ వర్కర్ చింతాడ గౌరమ్మ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమము ను నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామములోని ఆయా వీధులలో ర్యాలీ నిర్వహిస్తూ కార్యక్రమం యొక్క ఆవశ్యకతను ప్రజలకు తెలియజేశారు. పరిసరాలు పరిశు భ్రం చేసే కార్యక్రమమును చేపట్టారు. అనంతరం జరిగిన సమావేశంలో పి ఓ సుగుణకుమారి మాట్లాడుతూ పరిసరాలు పరిశు భ్రంగా ఉంటే ఎటు వంటి వ్యాధులు ప్రబలవని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో గ్రామపం చాయతీ కార్యదర్శి దత్తి సురేష్ కుమార్, అంగన్వాడి వర్కర్ చింతా డ గౌరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఏపీఈపీడిసియల్ ఏఈ రమేష్ బదలీ .!

## ముందే చెప్పిన మేజర్ న్యూస్.!

## మేజర్ న్యూస్ వార్తలు అక్షరసత్యమంటున్న పాఠకులు.!

మెరకముడిదాం జనవరి 18 మేజర్ న్యూస్.

మెరకముడిదాం ఏపీఈపీడీసీఎల్ ఏఈ రమేష్ బదిలీ ని మేజర్ న్యూస్ ముందే ఊహించి సమగ్ర వార్తా కథనం ప్రచురించింది. ఈ బదలీ జరుగుతోందని మేజర్ న్యూస్ సూర్య ముందే ఎక్స్ క్లూజివ్ వార్తను ప్రచురించింది. ఇది రాజకీయ బదలీ గా మండలంలో గుస గుసలు వినిపించిన నేపథ్యం లో ఏ ఈ బదలీ అనివార్యమైంది. ఈ విషయం మేజర్ న్యూస్ ప్రచురించిన నేపథ్యంలో ఆనేక విమర్శలు వచ్చాయి. ఇప్పుడు ఏ ఈ బదలీ తో మేజర్ న్యూస్ వార్తలు పై నమ్మకం కలిగిందని పాఠకులు నుంచి స్పందన వస్తోంది. ఇదిలా ఉండగా మెరక ముడిదాం మండలానికి నూతన ఏ ఈ గా గురువారం దివాకర్ బాధ్యతలు స్వీకరించారు.

# ప్రజల భాగస్వామ్యంతోనే స్వచ్ఛ ఆంధ్ర సాధ్యం

## మండల ప్రత్యేక అధికారి వి. రాధాకృష్ణ,



పాచిపెంట, జనవరి 18, మేజర్ న్యూస్:

ప్రజల భాగస్వామ్యంతోనే స్వచ్ఛ ఆంధ్ర సాధ్యపడుతుందని జిల్లా మైగ్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ మరియు మండల ప్రత్యేక అధికారి వి రాధాకృష్ణ తెలిపారు. మండల కేంద్రంలో శనివారం స్వచ్ఛ్ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ అను కార్యక్రమాన్ని సర్పంచ్ పాచిపెంట సంతోషి కుమారి ఆధ్వర్యంలో చేపట్టారు. ముందుగా మండల పరిషత్, ఆరోగ్య సిబ్బంది, ఐసిడిఎస్ సిబ్బందితో మానవహారం నిర్వహించి స్వచ్ఛ ఆంధ్ర అను కార్యక్రమం పై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి వి రాధాకృష్ణ మాట్లాడుతూ ప్రతినెల ప్రతి మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ అను కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పాచిపెంట గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర గా తీర్చిదిద్దాలంటే బహిరంగ మలవిసర్జన నివారించేందుకు బైపాస్ రోడ్డు ఇరువైపులా సామూజిక మరుగుదొడ్లను ఏర్పాటు చేయాలని టిడిపి మండల అధ్యక్షులు పిన్నింటి ప్రసాద్ బాబు మండల ప్రత్యేక అధికారి దృష్టికి తీసుకువెళ్లారు. సామూజిక మరుగుదొడ్లు ఏర్పాటు కొరకు పంచాయతీ తరపు నుండి నిధులు మంజూరు కొరకు ప్రతిపాదనలు పంపించాలని మండల ప్రత్యేక అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# ట్యాంకర్ ఢీకొని ఒకరు మృతి......

సీతానగరం జనవరి 18 మేజర్ న్యూస్...



ట్యాంకర్ ఢీకొని ఒకరు మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది ఈ సంఘటనపై ఎస్ఐ ఎం రాజేష్ అందించిన వివరాలు ప్రకారం బల్లకృష్ణాపురం గ్రామానికి చెందిన అక్కన్న సత్యనారాయణ (45) తామర కండి రైస్ మిల్ నుండి సీతానగరం మీ సేవ సెంటర్ కి సైకిల్ పై వస్తుండగా సువర్ణముఖి నది ఉన్న ఆర్ అండ్ బి వంతెన దగ్గరికి వచ్చేసరికి చినబోగిల నుండి సీతానగరం వైపు వస్తున్న బలుకు ట్యాంకర్ వెనక నుండి ఆయనను ఢీకొట్టడంతో సంఘటన స్థలంలోనే మృతి చెందడం జరిగింది ఈ సంఘటనపై మృతులు కొడుకు ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు మృదేహాన్ని శవ పంచనామ నిమిత్తం పార్వతీపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఆయన తెలిపారు

# అంగన్వాడీ కేంద్రాల్లో పరిసరాలు పరిశుభ్రత

## అంగన్వాడీ కేంద్రాల్లో హ్యాండ్ వాష్ కార్యక్రమం

## గరుగుబిల్లి సెక్టార్ పరిధిలోని అంగన్వాడి కేంద్రాల్లో కార్యక్రమాలు

## ఐ సి డి ఎస్ సూపర్వైజర్లు రౌతులక్ష్మి....

గరుగుబిల్లి, జనవరి18 ,మేజర్ న్యూస్:



మండల పరిధిలోని గరుగు బిల్లి ఐ సి డి ఎస్ సెక్టార్ పరిధిలోని గరుగుబిల్లి, గొట్టివలస, తదితర గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాల్లో శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో భాగంగా పరిసరాల పరిశు భ్రత కార్యక్రమం చేపట్టారు. ఈ మేరకు ఐ సి డి ఎస్ సూపర్వైజర్లు రౌతు లక్ష్మి ఆధ్వ ర్యంలో అంగన్వాడి కేంద్రాలు పరిసరాల పరిశు భ్రతతో పాటు, హ్యాండ్ వాష్ కార్యక్రమమును నిర్వహించారు. అదే విధంగా అంగన్వాడీ కేంద్రాల్లో చదువుతున్న పిల్లలుచే హ్యాండ్ వాష్ చేయించా రు. ఈసందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మి మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉండాలంటే ముందుగా మన చేతులు పరిశుభ్రంగా ఉంచు కోవాల్సిన అవసరం ఉందని ఈమేరకు హ్యాండ్ వాష్ ను ఒక అలవాటుగా మార్చుకోవాలని కోరారు. చేతులు శుభ్రం చేసుకోక పోతే చేతిపై ఉన్న వ్యాధికారక క్రిములన్నీ మనము తీసుకునే ఆహారము ద్వారా శరీరంలోకి వెళ్తాయన్నారు. ఈకార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్లు పల్ల కృష్ణవేణి, రౌతు పద్మ, మూడడ్ల స్వాతి, పెద్దింటి మీనాక్షి ,చింతల పద్మ, పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ వర్ధంతి వేడుకల్లో

# పాల్గొన్న ఎమ్మెల్యే సుందరపు



మునగపాక జనవరి 18 మేజర్ న్యూస్,

మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా చూచుకొండ గణపర్తి గ్రామంలో ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఎన్టీఆర్ చత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగినది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వర్గీయ ఎన్టీ రామారావు పార్టీ పెట్టిన 9 నెలల్లోనే కూడు, గూడు, నీడ నినాదంతో పార్టీని అధికారంలో తీసుకురావడంతోపాటు పేదలకు అనేక సంక్షేమ కార్యక్రమాలను అందించి పాలనలో తనదైన నటనను కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు దొడ్డి శ్రీనివాసరావు, తెలుగుదేశం నాయకులు కె రాజశేఖర్, కర్రీ రామ నాగేశ్వరరావు, కాండ్రేగుల నాయుడు, ఎల్లపు శ్రావణ్, పెంటకోట గణేష్, జనసేన నాయకులు కాళ్ళ చంద్రమోహన్, పెంటకోట నర్సింగరావు అధిక సంఖ్యలో కార్యకర్తలు అభిమానులు మహిళలు పాల్గొన్నారు.

# జీడిపిక్కలు క్వింటాకు 18 వేలు చెల్లించాలి..

## జిసిసి ద్వారా కోనుగోలు చెయ్యాలి. - జీడి ప్రాసెసింగ్ యూనిట్లు ద్వారా గిరిజన యువతకు ఉపాధి కల్పించాలి

గుమ్మలక్ష్మీపురం. జనవరి 18, (మేజర్ న్యూస్).




జీడి పిక్కలు క్వింటాకు 18 వేలు రూపాయిలకు కోనుగోలు చెయ్యాలని, జీడి ప్రాసెసింగ్ యూనిట్లు పెట్టీ గిరిజన యువతకు ఉపాధి కల్పించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి కొల్లి గంగు నాయుడు డిమాండ్ చేశారు. శనివారం ఆయన గుమ్మలక్ష్మీ పురం గిరిజన సంఘం కార్యాలయం లో జిల్లా కమిటీ సభ్యులు ఎం.రమణ తో కలిసి విలేకర్లుతో మాట్లాడుతూ, జీడిపిక్కలు ధర మార్కెట్లో కేజీ 180 రూపాయలు ఉందని, తీరా గిరిజనుల చేతికి పంట వచ్చేసరికి వంద రూపాయలు కంటే ఎక్కువ కొనుగోలు చేయరని అన్నారు. సీతంపేట, కురుపాం, గుమ్మ లక్ష్మీ పురం,సాలూరు గిరిజన ప్రాంతంలో గిరిజనులు ప్రభుత్వం చెప్పిన జీడిపిక్క బతుకు పక్క నినాదంతో మొత్తం ఆహార పంటలు, సాంప్రదాయ పంటలు స్థానంలో జీడిపంట వేశారని, జీటి పంట పండకపోయినా ధర లేకపోయినా గిరిజనులు నష్టపోతున్నారన్నారు. ఇప్పుడు 180 రూపాయలు కేజీ జీడిపిక్క ధర పలుకుతున్న పంట పంచ్చేసరికి కురుపాం, గుమ్మ లక్ష్మీ పురం,సీతంపేటల్లో వ్యాపారస్తులంతా రింగ్ అయిపోతారని, కుమ్మక్కైపోయి గిరిజనులకు ధర రాకుండా చేస్తున్నారని, దీనిపై ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ చేసి అక్రమంగా వ్యాపారం చేస్తున్న అక్రమార్కులను అరికట్టి గిరిజనులకు న్యాయమైన ధర వచ్చే విధంగా చూడాలని అన్నారు. క్వింటా జీడిపిక్కలు 18 వేల రూపాయలకు జిసిసి ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. వరి, మొక్కజొన్న, పత్తి లాంటి పంటలకు ప్రభుత్వం ఎలా అయితే మద్దతు ధర ప్రకటిస్తుందో జీడిపిక్కలకు కూడా ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించి జిసిసి ద్వారా కొనుగోలు చేస్తే దానికి అటు ఇటుగా బయట వ్యాపారస్తులు కొంటారని, లేకపోతే వారి ఇష్టం వచ్చిన విధంగా ధరలో హెచ్చుతగ్గులు నిర్ణయించి గిరిజనులను దోచుకుంటున్నారని అన్నారు. ఈ మేరకు ప్రభుత్వం జిసిసి ద్వారా క్వింటా 18 వేల రూపాయలకు కొనుగోలు చేయాలని, గిరిజన యువత ఉపాధి లేక పట్టణ ప్రాంతాలకు వలసలు వెళ్లి ఇబ్బందులు పడుతున్నారని జీడి ప్రాసెసింగ్ యూనిట్లు పెట్టి గిరిజన యువతకు ఉపాధి కల్పించి గిరిజనులకు న్యాయమైన ధర వచ్చే విధంగా చేయాలని కోరారు. లేకపోతే రానున్న రోజుల్లో గిరిజనులందరినీ కదిలించి పెద్ద ఎత్తున ప్రభుత్వం పై ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## తాళ్ల బురిడి గ్రామంలో

# కలప డంప్...?

## ఒరిస్సా నుంచి దిగుమతి....!

## లక్షలు సంపాదిస్తున్న కలప స్మగ్లర్లు



పార్వతీపురం రూరల్ జనవరి 18 ( మేజర్ న్యూస్):



మండలంలోని ఒరిస్సాకు కూతవేటి దూరంలో ఉన్న తాళ్ల బురిడీ గ్రామాన్ని కేంద్ర బిందువుగా ఎంచుకొని కలప స్మగ్లర్లు విచ్చలవిడిగా అక్రమ కలప వ్యాపారం చేస్తున్నారు. నిత్యం ఒరిస్సా నుంచి విలువైన టేకు జాతి కలపను తరలించుకుని వచ్చి ఈ గ్రామంలో డంప్ చేస్తున్నట్లు సమాచారం. భారీగా టేకు జాతి కలపను ట్రాక్టర్ సహాయంతో ఒరిస్సా నుంచి తరలించుకుని వచ్చి సమీప పంట పొలాల్లో, కళ్ళల్లో భద్రపరుస్తున్నారు. వీటిపై అటవీశాఖ అనుమతులు ఉన్నట్లు ముద్రలు వేసి విచ్చలవిడిగా సమీప తరలిమిల్లులో (సామిల్) కోతలు చేస్తున్నారు. భారీగా టేకు దొంగలను తరలించి కోతలు చేసి గృహ అవసరాలకు ఉపయోగపడేటట్లు చెక్కలు ,పెద్ద పెద్ద ద్వారబంధాలుగా చేస్తున్నారు. ఈ విధంగా టేకు చెట్లను అక్రమంగా ఒరిస్సా నుంచి నరికి తీసుకువచ్చి ఇక్కడ కలపగా మార్చి లక్షలు సంపాదిస్తున్నారు. ఇదంతా తాళ్ల బురిడి కేంద్రంగా జరుగుతుండడం విచారకరం. ఇదిలా ఉంటే అటవీ శాఖ అధికారుల కు ఈ కలప అక్రమ స్మగ్లింగ్ వ్యవహారమంతా తెలిసే జరుగుతుందని పలువురు కలప వ్యాపారులే బాహటంగా అంటున్నారు. మామూలు తీసుకొని అటవీశాఖ అధికారులే ఈ వ్యవహారాన్ని చూసి చూడనట్లు వదిలేస్తున్నారని పలువురు వృక్ష ప్రేమికులు ఆరోపిస్తున్నారు. వాస్తవానికి టేకు జాతికి చెందిన చెట్లను నరకాలంటే అటవీశాఖ అధికారులతో రెవెన్యూ శాఖ అనుమతులు తప్పనిసరి ఇరు శాఖల అధికారులు కటింగ్ ఆర్డర్ జారీ చేస్తే చెట్లను నరకడం చేయాలి. ఇందుకోసం ఆయా శాఖలకు అపరాధ రుసుమును కూడా చెల్లించాల్సి ఉంటుంది అయితే ఇవేవీ చేయకుండా అనధికారికంగా ఒరిస్సా రాష్ట్రానికి చెందిన గిరిజనులతో స్థానిక కల్ప స్మగ్లర్లు చేతులు కలిపి విలువైన టేకు జాతి కలపను ఒరిస్సాటవి ప్రాంతం నుంచి తరలించుకొస్తున్నారు. ముఖ్యంగా తాళ్లబరిడి పరిసర ప్రాంతాల్లో 10 కిలోమీటర్ల దూరంలో ఒరిస్సా సరిహద్దు ప్రాంతం ఉంది. ముఖ్యంగా కసిపల్స, కర్లీ ,అలమండలం , బంకిడి ప్రాంతాలకు అనుకొని ఉన్న అటవీ ప్రాంతంలో టేకు జాతి కలప ఉంది. ఈ అటవీ ప్రాంతం తాళ్లబరిడి- వెలగవలస లో అనుకొని ఉండడంతో కలప వ్యాపారస్తులకు ఇది వరంగా మారింది. ఆ ప్రాంత గిరిజనులతో చెట్లను నరికించి వారి సహకారంతోనే సరిహద్దులు దాటించి పట్టణానికి తీసుకువస్తున్నారు వీటిని ఎవరికంట పడకుండా గోపికంగా ఉంచి సమయం చూసి చెక్కలుగా మార్చి వ్యాపారాన్ని సాగిస్తున్నారు. కేవలం ఒక్క తాళ్ల బురిడీ గ్రామంలోని 20 కు పైగా కలప వ్యాపారులు ఉన్నారంటే అతిశయోక్తి కాదు. ఇప్పటికైనా అటవీశాఖ అధికారులు కార్యక్రమా లు రానున్న రోజుల్లో విలువైన కేకు జాతి కలప కనుమరుగు కావడమే కాకుండా ,ఒరిస్సా ప్రభుత్వం నుంచి తీవ్ర పరిణామాలు ఎదుర్కొనే పరిస్థితి ఉంటుందని చెప్పక తప్పదు.

## విశాఖ స్టీల్ ప్లాంట్ కు కేంద్ర ప్యాకేజీ ప్రకటనపై

# ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ హర్షం

మునగపాక జనవరి 18 మేజర్ న్యూస్ :



విశాఖ స్టీల్ ప్లాంట్ కు కేంద్ర ప్యాకేజీపై స్థానిక శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఈమేరకు విజయ్ కుమార్ మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ నష్టాల నుండి పునరుద్ధరణ ప్యాకేజీ కింద కేంద్రం ?11,440 కోట్లు కేటాయించిందని ఇందుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్రానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రకటన వేలాదిమంది కార్మికుల కుటుంబాల్లో వెలుగులు నింపుతుందన్నారు. దీనికోసం కేంద్ర మంత్రులు కుమారస్వామి, నిర్మల సీతారామన్ ప్రత్యేక చొరవ చూపారన్నారు. నష్టాలను అధిగమించేందుకు, ప్లాంట్ పూర్తి స్థాయిలో నిలదొక్కుకునేందుకు లాభాల బాట పట్టేందుకు కేంద్ర ప్యాకేజీ దోహద పడుతుందన్నారు. రాష్ట్రాభివృద్ధి, స్టీల్ ప్లాంట్ ను నిలబెట్టుకోవడం పట్ల కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి ఇదే నిదర్శనమన్నారు. కేంద్ర ప్రభుత్వానికి అనేక విజ్ఞప్తులు చేసి తెలుగు ప్రజల ఆత్మగౌరవం అయిన స్టీల్ ప్లాంట్ పునరుద్ధరణకు పాటుపడిన సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ లకు ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# నేడు టీటీడీలో వేమన జయంతి వేడుకలు

విజయనగరం టౌన్ , జనవరి 18, మేజర్ న్యూస్ :



వేమన భగవాన్ ఈ ప్రపంచానికి పద్యాల రూపంలో అందించిన ఆధ్యాత్మిక జ్ఞానం చాలా గొప్పదని,ప్రతీ పద్య మకుటం లో జీవాత్మ, ఆత్మ, పరమాత్మ లతో కూడిన జ్ఞానం ఉందని ప్రబోధసేవా సమితి,ఇందూ జ్ఞానవేదిక జిల్లా అధ్యక్షులు వానపల్లి శంకర రావు అన్నారు. ప్రబోధానంద యోగీశ్వరుల దివ్య ఆశీస్సులతో ఈ నెల 19 న శ్రీ భగవాన్ వేమన జయంతికి సంబంధించిన ఆహ్వాన పత్రికలను విజయనగరం శాసనసభ్యులు పూసపాటి అతిధి గజపతిరాజు ఆమె కార్యాలయం లో శనివారం ఆవిష్కరించారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ వేమన భగవాన్ ప్రజలందరికి గొప్ప ఆధ్యాత్మిక జ్ఞానాన్ని పద్యాల రూపంలో తెల్పారని అన్నారు.. ఈ జయంతి సందర్భంగా విజయనగరం టీటీడీ కల్యాణ మండపం లో ఉదయం 9 గంటలు నుండి ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక ప్రవచనాలు ఉంటాయనీ సమితి అధ్యక్షుడు శంకరరావు అన్నారు.. అదే రోజు మధ్యాహ్నం 2 గంటలకు ఊరు ఎరిగింపు కార్యక్రమం ఉంటుందన్నారు. దీనికి రాష్ట్ర మంత్రులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు,జాతీయ రెడ్డి సంక్షేమ సంఘ ప్రతినిధులు,ఉత్తరాంధ్ర జిల్లాల నుండి వేలాది మంది భక్తులు హాజరవుతరానికి అన్నారు.. ఈ కార్యక్రమంలో సమితి ప్రతినిధులు నాయుడు..ప్రసాదు,శ్రీను,రాము తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

మునగపాక జనవరి 18 మేజర్ న్యూస్



మండలంలో అన్ని గ్రామాలలో శ్రీ స్వర్గీయ నందమూరి తారకరామారావు 29వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు, మునగపాక లో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి కర్రీ సాయి కృష్ణ,నియోజవర్గ తెలుగు యువత అధ్యక్షులు పెంటకోట విజయ్ ఆధ్వర్యంలో పేద ప్రజలకు బట్టలు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు ఎలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ శ్రీ ప్రగడ నాగేశ్వరరావు గారు హాజరయ్యారు, తిమ్మరాజుపేటలో రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమర శెట్టి శ్రీనివాసరావు, అనకాపల్లి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు ఆధ్వర్యంలో, నాగులపల్లి గ్రామంలో మండల టిడిపి అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో, ఉమ్మలాడ గ్రామంలో సూరిశెట్టి శివాజీ, మొల్లేటి గణేష్, పల్లి రాజు, ఆధ్వర్యంలో వాడ్రాపల్లి గ్రామంలో జిల్లా తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి మల్ల వరాహ నర్సింగరావు ఆధ్వర్యంలో, మూలపేట గ్రామంలో అనకాపల్లి ఆవకాల సంఘం చైర్మన్ జెకె నాయుడు ఆధ్వర్యంలో, మంగళవరపుపేట గ్రామంలో మొల్లేటి సత్యనారాయణ, మొల్లేటి సరళ, ఆడారి జగన్నాథ రావు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు, అధిక సంఖ్యలో కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛ దివాస్పై అవగాహనా ర్యాలీ

కొత్తవలస జనవరి 18 మేజర్ న్యూస్.



మండలంలోని వియ్యంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో వైద్యాధికారలు డా " ఇ. గోపాల కృష్ణ, డా " సింహాద్రి నాయుడు ఆధ్వర్యంలో పీహెచ్సి సిబ్బంది, ఎమ్. ఎల్. హెచ్. పి. లు, ఏ. ఎన్. ఏమ్స్, ఆశ వర్కర్స్ స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివాస్ పై అవగాహనా ర్యాలీ నిర్వహించి, ప్రతీజ్ఞ చేశారు.అనంతరం ఆసుపత్రి పరిసరాలు శుభ్రం చేసారు. వైద్యాధికారి మాట్లాడుతూ నెలలో ప్రతీ మూడవ శనివారం పీహెచ్ సి తో పాటు, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లు చెత్త, చెదారాలు తో,పరిసరాలు శుభ్రంగా ఉంచాలని తెలిపారు.పరిసరాల పరిశుభ్రత - మనందరి బాధ్యత అని, ఫ్రైడే డ్రైడే పాటించాలని,గ్రామాలలో బహిరంగ మలవిసర్జన, మరుగు దోడ్లు వాడకం,అంటు వ్యాప్తి,ఈగలు,దోమలు వల్ల వచ్చే మలేరియా,డెంగీ,డైయేరియా పై ప్రజలకి అవగాహనా కల్పించాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఈ.ఓ.నరసింహారావు,హెచ్.వి. పద్మావతి, ఆప్తాలమిక్ ఆఫీసర్ ఈశ్వరరావు,హెల్త్ అసిస్టెంట్ సత్యారావు, ఎల్. టి. సంతోష్, సిబ్బంది, ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.

# విశ్వనాదపురంలో ఓల్టేజ్కు పరిష్కారం



## 15 కె వి అర్ ట్రాన్స్ పారం మంజూరు.!

మెరకముడిదాం జనవరి 18 మేజర్ న్యూస్.

మండలంలో చెల్లాపురం గ్రామ పంచాయితీ విశ్వనాధపురం గ్రామంలో చాలా కాలంగా ఉన్న లో ఓల్టేజి సమస్య పరిష్కారం అయింది. ఇంతవరకూ వ్యవసాయ పంపుసెట్లు, గ్రామం లో గృహ విధ్యత్ కనెక్షన్లు ఒకే ట్రాన్స్ ఫారమ్ పై ఉండేవి. దాంతో నిత్యం గ్రామంలో లో ఓల్టేజి సమస్య తలెత్తేది. ఈ సమస్యని పలుమార్లు ఎపిఈపిడిసియల్ ఏ ఈ కి గ్రామ సర్పంచ్ రెడ్డి.వరం తెలియజేసిన పిమ్మట ఏ ఈ స్పందించి లో ఓల్టేజ్ సమస్య కు పరిష్కారం చూపించారు.15 కె వి అర్ ట్రాన్స్ పారం మంజూరు చేశారు.శనివారం ఆ శాఖ లైన్ మెన్ పల్లి. రమణ, జె ల్ ఎం ఈశ్వర రావు 15 కె వి అర్ సింగల్ ఫేస్ ట్రాన్స్ ఫారామ్ అమర్చి సమస్యకు పరిష్కారం చూపారు.

# నరేంద్రపురం గ్రామంలో ఏపీ రిసర్వే ప్రాజెక్టు పైలట్

మునగపాక జనవరి 18 మేజర్ న్యూస్



మండలంలో నరేంద్రపురం గ్రామంలో శనివారం ఆంధ్రప్రదేశ్ రీ సర్వే ప్రాజెక్టు పైలట్ గ్రామంలో రీ సర్వే గ్రామసభ, మరియు అవగాహన సదస్సు నిర్వహించారు , ఈ సమావేశానికి మండల తహసిల్దార్ ఎస్ ఆది మహేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రీ సర్వే ప్రాజెక్ట్ పైలెట్ ను ప్రోగ్రామ్ ను అమలు చేస్తుందన్నారు, దీనిలో భాగంగా సోమవారం నుంచి నరేంద్రపురం గ్రామంలో రీ సర్వే పనులు చేపడతామని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షురాలు భోజ వెంకటలక్ష్మి, ఉపసర్పంచ్ భోజ వెంకట శ్రీనివాసరావు, రీసర్వే డిటి పడాల్, వీఆర్వో కే పవన్, ఆర్ అశోక్, సచివాలయ సర్వేయర్, గ్రామ ప్రజలు రైతులు పాల్గొన్నారు

## ప్రజల భాగస్వామ్యంతోనే

# స్వచ్ఛ ఆంధ్ర సాధ్యం

### మండల తాసిల్దార్ ప్రసన్నకుమార్, ఈవోపీఆర్డి వర్మ





__సీతానగరం జనవరి 18, మేజర్ న్యూస్:__ ప్రజల భాగస్వామ్యంతోనే స్వచ్ఛ ఆంధ్ర సాధ్యపడుతుందని మండల తాసిల్దార్ ప్రసనకుమార్, ఈవోపీఆర్డి వర్మ, ఎంపీడీవో త్రివిక్రమారావు అన్నారు. మండల కేంద్రంలో పాటు పలు గ్రామాలలో పంచాయతీ సెక్రెటరీ మరియు ప్రజాప్రతినిధుల.గ్రామ పెద్దల ఆధ్వర్యంలో శనివారం స్వచ్ఛ్ ఆంధ్ర – స్వచ్ఛ దివస్ అను కార్యక్రమాన్ని చేపట్టారు. ముందుగా మండల పరిషత్ పెదబోగిల సచివాలయ సిబ్బందితో మానవహారం నిర్వహించి స్వచ్ఛ ఆంధ్ర అను కార్యక్రమం పై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు అధికారులు మాట్లాడుతూ ప్రతినెల ప్రతి మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ అను కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని. గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర గా తీర్చిదిద్దాలంటే బహిరంగ మలవిసర్జన నివారించేందుకు ఆయా గ్రామాల అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని. సామూజిక మరుగుదొడ్లు ఏర్పాటు కొరకు పంచాయతీ తరపు నుండి నిధులు మంజూరు కొరకు ప్రతిపాదనలు పంపించాలని. ఈ కార్యక్రమంలో పిల్లి మురళి.తిరుపతిరావు . కామేశ్వరరావు తో పాటు పలువురు గ్రామాల పంచాయతీ కార్యదర్శులు. గ్రామ పెద్దలు పాల్గొన్నారు

## కొత్తవలస లో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్

__సీతానగరం జనవరి 18 మేజర్ న్యూస్.....__



పర్యావరణ పరిరక్షణలో సామాజిక భాగస్వామ్యాన్ని పెంపొందించాలని సర్పంచ్ రెడ్డి అనిత అప్పలనాయుడు అన్నారు. శనివారం మన్యం జిల్లా సీతానగరం మండల కొత్తవలసలో స్వచ్ఛఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం రామందిరం నుంచి ర్యాలీ, మానవహారంగా ఏర్పడి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధాన కూడళ్లు, బస్టాండ్లతోపాటు అన్నిచోట్లా పరిశుభ్రతా కార్యక్రమాలు చేపట్టారు. కాలువల్లో పూడిక తొలగింపు, సామూహిక మరుగుదొడ్ల శుభ్రం, ప్రతీ గ్రామంలోనూ ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు తదితర ప్రాంతాల్లో జంగిల్ క్లియరెన్స్ పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ రెడ్డి అనిత మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం అందరి బాధ్యత అని కరోనా వంటి పరిస్థితుల్లో శుభ్రత గురించి తెలుస్తుందన్నారు. 2047 వికసిత భారత్ లక్ష్య సాధనలో, రాష్ట్రాభివృద్ధిలో పరిశుభ్రత కీలకపాత్ర పోషిస్తోందని ఆమె అన్నారు. చెత్తే కదా, దానిని ఏం చేస్తాం అనే భావన కాకుండా పునర్వినియోగానికి పనికొచ్చే చెత్తను ఇంట్లోనే వేరు చేయాలన్నారు. చెత్త నుంచి సంపదను సృష్టించాలన్నారు. ఇంట్లోనే చెత్తను వేరు చేయడం, నిర్మూలించే కార్యక్రమం జరిగినపుడే చెత్త ఉత్పత్తి తగ్గుతుందని సర్పంచ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులు, డ్వామా మహిళ లు, సెక్రటరీ గౌతమీ, గ్రామ పెద్దలు తదితరులు పాల్గున్నారు.

# పేద ప్రజల గుండెచప్పుడు ఎన్టీఆర్

### టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు




__భీమునిపట్నం, జనవరి 18, మేజర్ న్యూస్ :__ పల్లె పల్లెకు, గ్రామ గ్రామానికి రాజకీయ చైతన్యాన్ని కల్పించి ప్రాంతీయ పార్టీల రూపకల్పనకు నాంది పలికిన యుగపురుషుడు డా. నందమూరి తారక రామారావు అని భీమిలి జోన్ 3వ డివిజన్ అధ్యక్షులు, రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు అన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు పద్మశ్రీ ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా 3వ డివిజన్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా చిన్న బజారు జంక్షన్ కూడలిలో ఉన్న ఎన్టీఆర్ నిలువెత్తు విగ్రహానికి, పార్టీ కార్యాలయంలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న రోగులకు, పేదలకు పళ్ళు, పాలు, బిస్కెట్స్ పంపిణీ చేసిన అనంతరం గంటా నూకరాజు మాట్లాడుతూ పేదల గుండెచప్పుడు ఎన్టీఆర్ అని అన్నారు. తెలుగుదేశం పార్టీని స్థాపించి తొమ్మిది నెలలోనే అధికారంలోకి వచ్చిన పార్టీ టిడిపి అని అన్నారు. నాలుగు దశబ్దాలకు పైగా తెలుగు ప్రజలు పార్టీతో అండగా ఉంటూ ముందుండి నడిపించడంలో కీలకపాత్ర పోషించారని అన్నారు. రాష్ట్రంలో రాజకీయ చైతన్యానికి తెలుగుదేశం పార్టీ నాంది పలికిందని అన్నారు. దేశంలో ఏ రాజకీయ ప్రాంతీయ పార్టీకి లేనివిధంగా కోటిమంది క్రియాశీల సభ్యత్వాలు కలిగిన పార్టీ టిడిపి అని అన్నారు. బిజెపి భీమిలి నియోజకవర్గం ఇంచార్జ్ కంటుబుక్త రామానాయుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగేవిధంగా రూపకల్పన జరుగుతుందని అన్నారు. ఎన్టీఆర్ యుగపురుషుడని రాజకీయ విప్లవానికి తెరతీసిన నాయకుడు ఎన్టీఆర్ అని అన్నారు. టిడిపి సీనియర్ నాయకులు గాడు సన్యాసినాయుడు మాట్లాడుతూ తెలుగుదేశం ఒక రాజకీయ విశ్వవిద్యాలయం అని అన్నారు. పార్టీ ఆవిర్భావం నుండి నేటివరకు రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని వేలమందిని రాజకీయ జిజ్ఞాసులుగా తయారుచేసిన పార్టీ అని అన్నారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా వీరాభిమాని ఏనుగుతల వెంకటరమణను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చురకల రమణ, నాయకులు కాసరపు నాగరాజు, మారోజు సంజీవకుమార్, కనకల అప్పలనాయుడు, పుక్కళ్ళ లక్ష్మీ కుమారి, నల్లి పైడిరాజు, నక్కిళ్ల సోమరాజు,వాడమొదలు సత్యారావు, కొక్కిరి అప్పన్న, అప్పికొండ నూకరాజు, అప్పికొండ నర్సింగరావు, వియ్యపు పోతురాజు, నెక్కెళ్ళ వెంకటరావు, మహేష్,బొడ్డు రమేష్, కందుల సుందర్ రావు, పైడిపల్లి ఎల్లయ్యమ్మ, పైడిపల్లి నర్సింగరావు, మట్టా కొండ, సన్నిబాబు, కృష్ణారావు మాస్టారు, శ్రీనివాసరావు మాస్టర్, కొక్కిరి నూకరాజు, తెడ్డు సింహాద్రి, వాసుపల్లి వంశీ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ - స్వచ్ఛ విశాఖ




__భీమునిపట్నం, జనవరి 18, మేజర్ న్యూస్ :__ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛతదినం గా ప్రకటించిన సందర్భంగా జిల్లా కలెక్టర్ మరియు జి.వి.ఎం.సి కమిషనర్ గారి ఆదేశానుసారం జోన్ 1 భీమిలి పరిధి 3 వ వార్డులో గల శ్రీపొట్టిశ్రీరాములు పార్కు వద్ద జోనల్ కమిషనర్ వారి ఆధ్వర్యంలో వివిధ పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా అక్కడకు విచ్చేసిన వారందరితో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. పరిసరాల పరిశుభ్రత కోసం సమాజంలో ప్రతి ఒక్కరు తమవంతు కృషి చేయాలని కోరారు. అందరూ కలిసి పార్కును పరిశు భ్రం చేశారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ శ్రీమతి ప్రేమ ప్రసన్న వాణితో పాటు కార్పొరేటర్ శ్రీమతి గంటా అప్పలకొండ, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, జోనల్ స్థాయి విభాగపు అధికారులు, ఇతర జోనల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, స్వచ్ఛంధ సంస్థల సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

## సింగనబందలో స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్



__భీమునిపట్నం,జనవరి 18, మేజర్ న్యూస్ :__ భీమిలి మండలం, సింగనబంద గ్రామ పంచాయతీలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భీమిలి జడ్పిటిసి గాడు వెంకటప్పడు, స్వచ్ఛభారత్ జాతీయ అడ్వైజర్, సింగనబంద సర్పంచ్ గాడు వెంకటనారాయణ, ఎంపిటిసి తుపాకుల పైడిరాజు, గుడ్డాల ఎల్లయ్య మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా కృష్ణంరాజుపేటలో ఎన్. టి. ఆర్. 19వ వర్ధంతి



__భీమునిపట్నం, జనవరి 18, మేజర్ న్యూస్ :__ భీమిలి మండలం, కృష్ణంరాజుపేట గ్రామంలో కీర్తిశేషులు నవ యువ నటసారిది, యుగ పురుషులు, ఆంధ్రుల ఆరాధ్య దైవం, తెలుగు ప్రజల దైవ సమానులు, ఢిల్లీ నే గడగడ లాడించిన మాతృమూర్తులు మాజీ ముఖ్యమంత్రివర్యులు అన్న శ్రీ నందమూరి తారకరామారావు గారి వర్ధంతి సందర్భంగా కృష్ణంరాజుపేట గ్రామంలో ఆయన విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న జిల్లా పశుగణాభివృద్ధి ఛైర్మన్ భీమునిపట్నం జడ్పీటిసి గాడు వెంకటప్పడు, మండల పార్టీ అధ్యక్షులు డి.ఎ.ఎన్.రాజు, సింగన్న బంధ గ్రామ సర్పంచ్ గాడు వెంకటనారాయణ, మాజీ జడ్పిటిసి సరగడ అప్పారావు, అనిల్ ప్రసాద్ గుడ్డాల ఎల్లయ్య, టీపి రాజు, ఎంపీటీసీ సభ్యులు తుపాకులు పైడిరాజు, కర్రి రమణ,పుసర్ల రామారావు, గుడ్డాల అప్పల రమణ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక పింఛన్ల పట్ల

## కక్ష సాధింపు చర్యలు చేపట్టడం సమంజసమా.?



__గోల్కొండ మేజర్ న్యూస్__ జెడ్పీటీసీ సమావేశంలో గొలుగొండ జెడ్పీటీసీ సుర్ల గిరిబాబ సామాజిక పింఛన్ల పట్ల ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు చేపట్టడం ఎంత వరకు సమంజసమని గొలుగొండ జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు ప్రశ్నించారు. శనివారం ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ సమావేశంలో ఆయన మాట్లాడారు. పింఛన్ల పంపిణీ విషయంలో గత ప్రభుత్వంలో అధికారులు సిక్స్ పెస్ట్ వెరిఫికేషన్ చేసిన తర్వాతే అర్హులకు మంజూరు చేసేవారని, అటువంటప్పుడు పింఛన్ల మంజూరులో పొరపాటు జరిగిందంటే అది అధికారుల నిర్లక్ష్యం అవుతుంది తప్ప లబ్దిదారులు తప్పు చేసినట్లు ఎలా అవుతుందని ఆయన అన్నారు . పింఛన్ల తనిఖీ పేరిట లబ్దిదారులపై కక్ష సాధింపు చర్యలు కాకుండా పొరపాటు చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్నికై ప్రజలకు అన్నిరకాల సేవలు గ్రామస్థాయిలో చేసి, ఆస్తులు కోల్పోయి నిరాదరణకు గురైన మాజీ సర్పంచ్ ఎంపీటీసీ జెడ్పిటిసి ల కుటుంబాల వారికి పింఛన్లు సదుపాయం కల్పించాలని కోరారు. ఎమ్మెల్యేల కు ఎంపీ లకు గౌరవించినట్లు గానే వీరికి కూడా పదవీకాలం అనంతరం కనీస గౌరవం దక్కేలా ప్రభుత్వాన్ని కోరాలని అడిగారు. ఇంజనీరింగ్ శాఖ అధికారులు జెడ్పీ విధుల ద్వారా చేయించే అభివృద్ధి పనులపై కొంత మేర నిర్లక్ష్యం వహిస్తున్నారని, ఎస్ఆర్జీఎస్, ఇతర నిధుల నుంచి నిర్వహించే పనులతో పాటు వీటికి కూడా ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన కోరారు. అలాగే మండలాల్లో ఉన్న జిల్లా పరిషత్ ఆస్తుల వివరాలను ఆయా జెడ్పీటీసీలకు నివేదిక రూపంలో అందజేయాలని ఆయన కోరారు.

## మునగపాకలో స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివాస్





__మునగపాక జనవరి 18 మేజర్ న్యూస్__ మండల కేంద్రమైన మునగపాక గ్రామంలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివాస్ అను కార్యక్రమం పై మండలంలో గల అన్ని ప్రభుత్వ శాఖ అధికారులు పాల్గొని ర్యాలీ నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎం ఉషారాణి, మండల తహసిల్దార్ ఎస్ ఆదిమహేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ గ్రామాలలో ఎక్కడబడితే అక్కడ చెత్త వెయ్యరాదని, నిర్దేశించిన చెత్తకుండీలో మాత్రమే, తడి చెత్త పొడి చెత్త వేర్వేరుగా వేయాలని, మురికి నీరు నిలవ ఉంచకుండా చూడాలని, అన్నారు, ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారిని వి విమలగిరి, ఈవో పి ఆర్ డి ఎం సోమరాజు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మానస, జేఈ ఎం ఎన్ గులాబ్,ఏవో ప్రసాద్, సర్పంచ్ దిమ్మల అప్పారావు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, వీఆర్ఏలు, సచివాలయ, పీహెచ్సీ సిబ్బంది, అంగన్వాడి ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## పరిసరాల పరిశుభ్రత



__భీమునిపట్నం, జనవరి 18, మేజర్ న్యూస్ :__ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతినెల మూడవ శనివారం చేపట్టవలసిన స్వచ్ఛ ఆంధ్ర మరియు స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా నేను నా పరిసరాల పరిశుభ్రత కొరకు ప్రతిరోజు కొంత సమయం కేటాయిస్తానని నా వంతు కృషిగా స్వచ్ఛత కార్యక్రమాల కొరకు శ్రమదానం చేసి పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ సాధించే సంకల్పానికి కట్టుబడి ఉంటానని స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేసి అనంతరం వ్యవసాయ సహాయ సంచాలకుల కార్యాలయం, భీమిలి, మండల వ్యవసాయ అధికారి కార్యాలయం భీమిలి మరియు ఇంటిగ్రేటెడ్ అగ్రి ల్యాబ్ భీమిలి కార్యాలయం ,ఐకేపీ ఆఫీస్ లు మరియు కార్యాలయముల ఆవరణములలో పరిశుభ్రం చేయడం జరిగింది. ఈ స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భీమిలి వ్యవసాయ సహాయ సంచాలకులు బి విజయ ప్రసాద్, భీమిలి మండల వ్యవసాయ అధికారి బి.శివ కోమలి, ఐకేపీ ఏపీఎం నాగభూషణం, సి సి అప్పలనారాయణ,భాస్కరరావు, లక్ష్మి , అకౌంటెంట్ సులోచన, ఎన్. ఆర్. ఇ. జి. ఎస్. ఏ. పి.ఓ. గౌరి, టి. ఏ. అచ్యుత్, రైతు సేవ కేంద్రం సిబ్బంది స్రవంతి, ఏ ఇ. ఓ. శివప్రసాద్, ఎగ్రి ల్యాబ్ సిబ్బంది జ్ఞానాంబ , చిరంజీవి, ఏ. డి. ఏ. ఆఫీస్ సిబ్బంది రమ్య, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## "అశోకం" గ్రామాన్ని నేచురల్ టూరిజంగా

# అభివృద్ధి చేయండి.

### జిల్లా కలెక్టర్కు వినతి పత్రం అందించిన కత్తిరి.



__నరసన్నపేట జనవరి 18 మేజర్ న్యూస్:__ "అశోకం" నేచురల్ టూరిజం అభివృద్ధి చేయాలనీ జిల్లా కలెక్టర్ కి విజ్ఞప్తి చేసిన సారవకోట మండల టీడీపి అధ్యక్షులు కత్తి'రి వెంకటరమణ శనివారం నరసన్నపేట పట్టణ కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం మరియు పట్టణంలో స్వచ్ఛాంధ్ర పేరుతో నిర్వహించిన పారిశుద్ధ్య పనులను స్థానిక ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ,జిల్లా కలెక్టర్ స్వప్నినల్ దీనకర్ పుండ్కర్ లానుంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ర్యాలీలో జిల్లా కలెక్టర్ స్వప్నినల్ దీనకర్ పుండ్కర్ ని సారవకోట మండలం గుమ్మపాడు పంచాయతీ 'అశోకం' నేచురల్ టూరిజం అభివృద్ధికి నిధులు మంజూరుకు సహకరించాలని మరియు ఒకసారి అశోకం విజిట్ చేయాలని కలెక్టర్ గారిని విజ్ఞప్తి చేసిన వెంటనే అభివృద్ధి కి నిధులు మంజూరు చేస్తామన్నా జిల్లా కలెక్టర్, మరియు అశోకం కి సంబంచించిన లొకేషన్ ఫోటోస్, వీడియో లు మరియు వివరాలను సమర్పించటం జరిగిందిని ఈ సందర్భంగా సారవకోట మండల టీడీపి అధ్యక్షులు కత్తిరి వెంకట రమణ చెప్పారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నియోజకవర్గ కూటమి నాయకులు పాల్గున్నారు.

## శ్రీ గౌరీ పరమేశ్వరుల సంఘం అధ్యక్షులుగా లెంక రాజేష్



__కొత్తవలస జనవరి 18( మేజర్ న్యూస్):__ మండలంలోని మేజర్ పంచాయతీ శివారు పాత సుంకరపాలెం గ్రామంలో శ్రీ గౌరీ పరమేశ్వరుల యువజన సంగం సమావేశం బలిఘట్టం సమీపంలోని ప్రగతి డిఫెన్స్ అకాడమీ క్రీడా మైదానంలో గౌరవ అధ్యక్షులు వీరాపాత్రుడు ఆధ్వర్యంలో శనివారం మధ్యాహ్నం సమావేశం నిర్వహించారు. అనంతరం సంఘ సభ్యులను ఎన్నుకున్నారు అధ్యక్షులుగా లెంక రాజేష్ ఏకగ్రీవంగా ఎన్నిక కాగ ప్రధాన కార్యదర్శి పెదిరెడ్ల అవినాష్ కోశాధికారి కర్రి వినయ్ ఉపాధ్యక్షులుగా అనపర్తి రాజు ఎన్నికైనట్లు సంఘ గౌరవ అధ్యక్షులు లెంక వీరాపాత్రుడు తెలిపారు. ఈ సందర్భంగా వీరాపాత్రుడు మాట్లాడుతూ రెండేళ్ల పాటు ఈ కార్యవర్గం కొనసాగుతుందని. ఎన్నుకోబడిన ప్రతి ఒక్కరు కూడా గ్రామ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు అనంతరం రాజేష్ అవినాష్ మాట్లాడుతూ మాకిచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ సంఘ అభివృద్ధికి గ్రామ అభివృద్ధికి పాటుపడతామని సంఘం పేరు గ్రామంలో ఉన్నత స్థాయికి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తామని తెలిపారు

## బురద గెడ్డ వంతెన మరమ్మత్తు చేయాలి



__డుంబ్రిగుడ, జనవరి 18, మేజర్ న్యూస్ :-__ అరకు పంచాయతీ బురద గడ్డ వద్ద ప్రమాదకరంగా ఉన్న వంతెన మరమ్మత్తు చేయాలని ఏపీ కాంగ్రెస్ పార్టీ నాయకుడు పాచి పెంట చిన్నస్వామి డిమాండ్ చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ బురద గడ్డ వంతెనకు ఆనుకొని ఉన్న రోడ్డుకు పెద్ద రంధ్రం ఏర్పడింది చాలా ప్రమాదకరంగా మారింది అని పరిశీలించడం జరిగింది. ద్విచక్ర వాహనదారులు చాలా సార్లు ప్రమాదానికి గురి అయి ఉన్నారు వాహనదారుల ప్రాణాలు పోయే ప్రమాదము పొంచి ఉంది సుమారు మూడు సంవత్సరమునుండి ఈ మార్గంలో చాలామంది ఐ. ఏ .ఎస్. అధికారులు ఎంపీ మ కానీ ఈ ప్రమాదకర మార్గాన్ని ఏ ఒక్కరు కూడా పరిశీలించ పోవడం చాలా దుర్మార్గమన్నారు. ఇది అరకు. పాడేరు ప్రధాన మెయిన్ రోడ్డు కావడంతో నిత్యం స్థానికులు మరియు పర్యాటకులు వాహనాలు రాకపోకలతో రద్దీగా ఉంటుందని, ప్రమాదకరంగా ఉన్న సంబంధిత అధికారులు రోడ్డు మరమ్మతు చేయకపోవడం విచారకరమన్నారు. తక్షణమే స్పందించి పర్యాటక కేంద్రం అయిన అరకు పాడేరు ప్రధాన రహదారి ప్రమాదానికి పొంచి ఉంది తక్షణమే మరమ్మతులకు అధికారులు స్పందించాలని ఆయన డిమాండ్ చ ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## హెల్మెట్ వాడకంపై వాహనదారులకు అవగాహన

### ఎస్ ఐ పి రమేష్ నాయుడు వెల్లడి
### వాహన చోదకులు రహదారి నిబంధనలు పాటించాలి
### నందివానివలస సమీపంలో వాహనాలు తనిఖీలు



__గరుగుబిల్లి, జనవరి18, మేజర్ న్యూస్:__ ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించు కోవాలని అదే విధంగా రహదారి నిబంధ నలను పాటించాలని మండల పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ పి రమేష్ నాయుడు అన్నారు. మండల పరిధిలోని నందివానివలస సమీ పంలో శనివారం పార్వతీపురం మన్యం జిల్లా ఎస్ పి ఎస్ వి మాధవ రెడ్డి ఆదేశాల మేరకు రహదారి నియమ నిబంధనలపై వాహన చోదకులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఎస్ ఐ రమేష్ నాయుడు మాట్లాడుతూ ద్విచక్ర వాహన చోధకులు విధిగా లైసెన్స్ కలిగి ఉండడంతో పాటు హెల్మెట్ ను ధరించాలన్నారు. నిబంధనలను అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తప్పని ఈసందర్భంగా ఎస్సై హెచ్చ రించారు. అదేవిధంగా ఆటో డ్రైవర్లు తదితర వాహన చోదకులు ప్రయా ణికులను సురక్షితంగా గమ్యస్థానం చేర్చేవరకు బాధ్యతగా వ్యవహరిం చాలని స్పష్టం చేశారు. ఈకార్య క్రమంలో హెడ్ కానిస్టేబుల్ చిన్నా రావు, పోలీస్ సిబ్బంది శంకర్రావు, తదితరులు పాల్గొన్నారు.

## సతివాడలో యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా బ్రాంచి ప్రారంభం



__నెల్లిమర్ల, జనవరి 18, మేనేజర్ న్యూస్:__ నెల్లిమర్ల మండలం సతివాడలో యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా బ్రాంచిని రీజనల్ మేనేజర్ పి నరేష్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా ద్వారా ఖాతాదారులకు మెరుగైన సేవలు అందిస్తామని చెప్పారు. విజయనగరం ప్రాంతీయ కార్యాలయం సతివాడలో 71 శాఖను ప్రారంభించామని చెప్పారు. ఖాతాదారులకు అనువైన డిపాజిట్ లు, రుణ సదుపాయం అందిస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచి రేవళ్ల శ్రీనువాసరావు, ఎంపీటీసీ సభ్యులు రెడ్డి సత్యనారాయణ, గ్రామ పెద్దలు బెనర్జీ, ఎ రమణ, బ్రాంచి మేనేజర్ పి భాస్కర్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా 29వ వర్ధంతి వేడుకలు



కంచిలి జనవరి 18( మేజర్ న్యూస్)

కంచిలిమండలం మేయిన్ రోడ్ లోగల యన్టిఆర్ విగ్రహం వద్ద శనివారం ఉదయం దివంగత ముఖ్యమంత్రి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రదాత పేదప్రజల ఆశాజ్యోతి నందమూరి తారకవరామారావు గారి 29 వ వర్ధంతి ఘనంగ నిర్వహించారు. ఇచ్చాపురం నియోజక వర్గం లో పలుచోట్ల స్వర్గీయ ముఖ్యమంత్రివర్యులు ఎన్టీ రామారావు గారి స్మృతులను స్థిరించుకుంటూ వారి విగ్రహాలను పూలమాలలు వేసి నివాళు లర్పించారు .ఇలాంటి మహానీయులు దేశంలో కొందరే ఉంటారని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బంగారు కురయ్య ఆధ్వర్యంలో మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి జగదీష్ పట్నాయక్, తెలుగుదేశం పార్టీ కన్వీనర్ మాదిన రామారావు ,తమరాల శోభనబాబు,మద్దిల ఆనంద్ టి.వి రమణ గారి ఆధ్వర్యంలో ఘనంగా 29వ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిలక చినబాబు మురపాల్ ధర్మ యాదవ్ మురళి పట్నాయక్ సనపల కామేష్ బొడ్డ రామ్ కుమార్ బొడ్డ హరిబాబు తదితరులు పాల్గొన్నారు

# కార్యాలయాలు పరిశుభ్రంగా ఉంచాలి

## జిల్లా ప్రోగ్రామ్ అధికారి



పార్వతీపురం రూరల్ జనవరి 18 (మేజర్ న్యూస్):

వైద్య ఆరోగ్య శాఖ పరిధిలో గల ఆసుపత్రి, పీహెచ్సీలు, కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ టీ జగన్మోహన్ రావు అన్నారు.స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని శనివారం ఆయన జిల్లా మలేరియా అధికారి వై.మణి సిబ్బందితో కలిసి ఆరోగ్య కార్యాలయ ప్రాంగణంలో పారిశుధ్యం చేపట్టారు. పరిసరాల్లో ఉన్న వ్యర్థ పదార్థాలు,చెత్తాచెదారం ను ఊడ్చి తొలగించి ఆవరణను శుభ్రం చేశారు. సేకరించిన చెత్తను వెను వెంటనే దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజారోగ్యం పై పరిసరాల పారిశుధ్యం యొక్క ప్రభావం ఎంతో ఉంటుందని,అపరిశుభ్ర పరిసరాల వల్ల అనేక రోగాలు దరి చేరుతాయని ప్రతీ ఒక్కరూ విధిగా పరిశుభ్రత పాటించాలని,చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవాలని పేర్కొన్నారు. పరిశుభ్రత ఆవశ్యకతపై ప్రజల్లో క్షేత్ర స్థాయిలో అవగాహన పెంపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంఓ సూర్యనారాయణ, డెమో లు యోగీశ్వరరెడ్డి, సన్యాసిరావు,ఆరోగ్య కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# జీవామృతాలతో అధిక దిగుబడులు

ఆనందపురం జనవరి 18 మేజర్ న్యూస్



ఆనందపురం మండలం పాలవలస గ్రామంలో రీజనల్ అధికారి ప్రకాష్ జిల్లా ప్రకృతి వ్యవసాయ అధికారి మోహనరావు రైతుల కాంపాక్ట్ బ్లాక్ లో రబీ డ్రై సోయింగ్ పై అవగాహన సదస్సు లో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో భాగంగా రీజనల్ అధికారి ప్రకాష్ రబీ డ్రై సోయింగ్ పై రైతులకు అవగాహన కల్పించి రైతులతో 5 రకాల ప్రధాన పంటలతో పాటు రక్షక పంటలు గా మొక్కజొన్న, జొన్న ఎర పంటలుగా బంతి వేసి సాగు చేయడం వలన నిరంతరం ఆదాయం తో పాటు పురుగులు తెగుళ్లు బెడద తగ్గి అధిక లాభాలు సాధించవచ్చునన్నారు జిల్లా ప్రకృతి వ్యవసాయ అధికారి మోహనరావు ద్రవజీవమృతం తయారీ పై రైతులకు అవగాహన కల్పించారు.అనంతరం జిల్లా ప్రకృతి వ్యవసాయ అధికారి మోహనరావు మాట్లాడుతూ రైతులు రసాయనిక ఎరువులు కి బదులుగా ద్రవజీవమృతం, ఘనజీవామృతం వాడడం వలన వ్యవసాయ పెట్టుబడులు తగ్గి రైతులకు అధిక దిగుబడులు సాధించవచ్చు అన్నారు.ప్రకృతి వ్యవసాయం లో పండించే పంటలకు అధిక డిమాండ్ ఉండడం వలన మరింత ఎక్కువ ఆదాయం పొందే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వివరిస్తూ రైతులు అందరూ ప్రకృతి వ్యవసాయం చేసేవిధంగా రైతులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమం లో ఎన్ఎఫ్ఏ చక్రవర్తి మోడల్ మేకర్ రామారావు , ఐ సి ఆర్ పి నాగమణి పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

## జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ప్రోగ్రాం అధికారి టి. జగన్మోహన్ రావు



పార్వతీపురం,జనవరి18, మేజర్ న్యూస్ :



స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని వైద్యశాఖ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు, జిల్లా మలేరియా అధికారి వై.మణి సిబ్బందితో కలిసి ఆరోగ్య కార్యాలయ ప్రాంగణంలో శనివారం చేపట్టారు. పరిసరాల్లో ఉన్న వ్యర్థ పదార్థాలు,చెత్తాచెదారం ను ఊడ్చి తొలగించి ఆవరణను శుభ్రం చేశారు. సేకరించిన చెత్తను వెను వెంటనే దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజారోగ్యం పై పరిసరాల పారిశుధ్యం యొక్క ప్రభావం ఎంతో ఉంటుందని,అపరిశుభ్ర పరిసరాల వల్ల అనేక రోగాలు దరి చేరుతాయని ప్రతీ ఒక్కరూ విధిగా పరిశుభ్రత పాటించాలని,చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవాలని పేర్కొన్నారు. పరిశుభ్రత ఆవశ్యకతపై ప్రజల్లో క్షేత్ర స్థాయిలో అవగాహన పెంపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంఓ సూర్యనారాయణ, డెమో లు యోగీశ్వరరెడ్డి, సన్యాసిరావు,ఆరోగ్య కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ,పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన కల్పించాలి

## జ్యోతి ప్రజ్వలన చేసి శిక్షణను ప్రారంభించిన కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్

## స్వచ్ఛఆంధ్ర - స్వచ్ఛదివాస్ దిశగా పార్వతీపురం మన్యం జిల్లా అడుగులు

## పార్వతిపురం మన్యం జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్







గరుగుబిల్లి, జనవరి18 ,మేజర్ న్యూస్:

స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా పర్యావరణ పరిశో్భ్రతపై ప్రజల్లో అవగాహన కల్పించాలని పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్ అన్నా రు. మండల పరిధిలోని తోటపల్లి జట్టు సంస్థ నూతన కార్యాలయ ప్రాంగణంలో శనివారం స్వచ్ఛ సుందర పార్వతీపురం మన్యం జిల్లా మాస్టర్ ట్రైనీస్ శిక్షణా కార్యక్రమంలో భాగంగా జట్టు వ్యవస్థాపకులు డాక్టర్ డొల్లు పారినాయుడు అధ్యక్షతన జిల్లాలోని వందమంది మాస్టర్ ట్రైనర్లకు పది రోజులు నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమంను జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ మాట్లాడు తూ ఈకార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించడం జరిగి%శీ%దన్నారు. ఇందులో భాగంగానే మన జిల్లాలో ఈ శిక్షణ కార్యక్రమం ప్రారంభించడం జరిగినదన్నారు. పర్యావరణ పరి రక్షణలో సామాజిక భాగస్వామ్యా న్ని ప్రోత్సహించడం, ప్రజారోగ్య పరిరక్షణకు పరిశుభ్రమైన వాతావ రణం కల్పించడం, పర్యావరణ పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు.చెత్తకుప్పలు తొలగింపు, త్రాగునీటి వసతులలో క్లోరినేషన్ మురుగు కాలువలు శుభ్రం చేయడం, చెరువులు వద్ద చెత్త లేకుండా చూడడం, తడి చెత్త పొడి చెత్త వేరు చేయడం, వాటిని రీసైక్లింగ్ మరియు ప్రాసెసింగ్ ప్రక్రియ కొనసాగించాలన్నారు. చెత్త నుండి సంపద సృష్టించడం మొదలైన కార్య క్రమాలు చేపడతామని, దీనికోసం మాస్టర్ ట్రైనర్స్ కృషిచేయాలన్నా రు. అన్ని గ్రామ పంచాయతీలను బహిరంగ మల, మూత్ర విసర్జన రహిత పంచాయతీలుగా మార్చా లని కోరారు. ఈమేరకు గిరిజన యువతీ, యువకులు కృషి చేయా లని, భవిష్యత్తులో తమ సొంత గ్రామాలను సుందరంగా మలచడమే కాకుండా కొంత ఉపాధి పొందాలనే ఉద్దేశంతో ఈకార్యక్రమం నిర్వహిం చడం జరుగుతుందన్నారు. ఫలితం గా అన్ని గ్రామాలు కూడా స్వచ్ఛ సుందర గ్రామాలుగా రూపాంతరం జరుగుతుందన్నారు. పది రోజులు నిర్వహించనున్న శిక్షణ తరగతులలో భాగంగా గ్రామాల్లో 80 రోజులు ప్రత్యక్షంగా సుందర గ్రామాల రూప కల్పనలో పనిచేయాలన్నారు. పని అనుభవము మరియు వారి యొక్క నైపుణ్యాలను గుర్తించేందుకు పరీ క్షలు నిర్వహించడం జరుగుతుంద న్నారు. ఇందులో ఎంపిక అయిన వారిని కార్యకర్తలుగా నియమించ డం జరుగుతుందన్నారు.ఎంపికైన వారికి కొంత గౌరవ వేతనం చెల్లించ డం జరుగుతుందన్నారు. ఈశిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ స్వచ్ఛ రాష్ట్ర సలహాదారులు శ్రీను వాసచార్యులు మాట్లాడుతూ స్వచ్ఛంద కార్యక్రమం రాష్ట్రం మొత్తం మీద నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎవరో వచ్చి ఏదో చేస్తారని ఎదురుచూడకుండా అందరి భాగ్య స్వామ్యంతో పది రోజులు శిక్షణ ఇవ్వడం జరుగుతుం దన్నారు. పార్వతీపురం మన్యం జిల్లాను రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో ఉంచాలని అందుకు ప్రతి ఒక్కరి సహాయ సహకారాలు, భాగ స్వామ్య%శీ% అవసరమని తెలిపారు. ఇందుకోసం ప్రభుత్వం కూడా స్వ చ్ఛంద సంస్థల సహకారం తీసుకొని ముందుకు వెళ్లడం జరుగుతుంద న్నారు. ఇప్పుడు వచ్చే టెక్నాలజీని ఉపయోగించుకుని పరిపూర్ణంగా పర్యావరణాన్ని పరిరక్షించగలుగు తామని గ్రామాల్లోని వ్యక్తిగత మరుగుదొడ్లు ఉపయోగించుకో వాలన్నారు.బహిరంగ మలవిసర్జన చేయడం వలన గాలి, నీరు, నేల కలుషితం అవుతుందని వ్యక్తులు యొక్క ఆలోచన సరళి మార్చడా నికి, వారి నైపుణ్యాలను పెంపొందించ చడానికి ప్రజలను చైతన్య పరచడా నికి మాస్టర్ ట్రైనీలు కృషి చేస్తారని, వీరు స్వచ్ఛ సుందర పార్వతీపురం మన్యం జిల్లాగా ఏర్పడటానికి దిక్సూ చిగా ఉంటారన్నారు. వీరు వారి ఇళ్ళతో పాటు కుటుంబంలో స్వచ్ఛ తను పాటిస్తూ గ్రామంలోని మిగతా వ్యక్తులచే, కుటుంబాలచే ఈవిధ మైన కార్యక్రమాలు చేయాలని అందుకు ప్రతి ఒక్కరూ యుద్ధంలో సైనికులు వలె గ్రామంలో సైనికులు పాత్ర పోషించవలసిన అవసరం ఉందన్నారు. నాబార్డ్ డీడీఎం సాధు దినేష్ రెడ్డి మాట్లాడుతూ పర్యావర ణంలో పేరుకుపోతోన్న కాలుష్యాలు అరికట్టడానికి, ఆహ్లాదకరమైన వాతా వరణాన్ని ఏర్పరచడానికి, ఆరోగ్యకర మైన గ్రామాలను పెంపొందించడానికి ఈశిక్షణా కార్యక్రమం దోహదపడు తుందన్నారు. సెట్విజ్ సి ఈ ఓ రాంగోపాల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ స్వచ్ఛ గ్రామాల నిర్మాణంలో పాలు పంచుకోవాలని కోరారు. గ్రామాలలో చెత్త నిర్వహణ, ఆదా యభివృద్ధి కార్యక్రమాలు జరగాలని, ఒకసారి ఉపయోగించిన వస్తువును మళ్ళీ మళ్ళీ ఎలా ఉపయోగించాలో ఈశిక్షణలో నేర్పించనున్నామని తెలిపారు.జట్టు ఎగ్జిక్యూటివ్ ట్రస్ట్ డాక్టర్ పారినాయుడు మాట్లాడుతూ పర్యావరణ కాలుష్యంతో ఇప్పటికే భూమి సారం కోల్పోయిందని, భూమి వేడెక్కుతోందని, భవిష్యత్ లో అనేక రోగాలు ప్రభలే అవకాశం ఉందని ఇప్పుడు పర్యావరణ కార్యకర్తలు, సమాజం మేల్కొనక పోతే ప్రపంచ వినాశనం జరుగు తుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జట్టు బావ సమైక్య ఆశ్రమ నిర్వాహకులు పద్మజ , డిఎండబ్ల్యూఎస్ స్వచ్ఛంద సేవ వ్యవస్థాపకులు శాంతి, జట్టు సిబ్బం ది మార్కొండ నూక%శీ%నాయుడు, గొల్లు మురళీమోహన్, మరడాన గౌరీశంకర్రావు, మాస్టర్ ట్రెయినీలు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ ఆశయ సాధనకు కృషి చేద్దాం :

## ఎమ్మెల్యే కళావెంకటరావు



చీపురుపల్లి, జనవరి 18 మేజర్ న్యూస్:



స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆశయ సాధనకు అందరం కృషి చేద్దామని స్థానిక శాసన సభ్యులు కిమిడి కళా వెంకటరావు పిలుపునిచ్చారు. ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా స్థానిక ఎంపిడిఓ కార్యాలయం ఆవరణలో ఎన్టీఆర్ విగ్రహానికి ఆయన టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ మల్లిక్ నాయుడు తో కలసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కళా వెంకటరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని స్థాపించి, పేద ప్రజల అభ్యున్నతి కోసం ఎన్నో పథకాలను అందించి వారి జీవితాల్లో వెలుగులు నింపిన ఆదర్శ మూర్తి ఎన్టీఆర్ అన్నారు. సినీ రంగంలో మహా నటుడిగా, ప్రజానాయకుడిగా ఒకే జీవితంలో రెండు చరిత్రలు సృష్టించిన యుగపురుషుడు ఎన్టీఆర్. ప్రజాహిత పాలనకు, సంక్షేమ పథకాలకు ఆద్యుడిగా తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీకగా, జాతీయ రాజకీయాలకు సరికొత్త దిశా నిర్దేశం చేసిన వ్యక్తి ఎన్టీఆర్ అని గుర్తు చేశారు. రాజకీయాల్లో మహిళల, బడుగు వర్గాల ప్రాతినిధ్యాన్ని పెంచేందుకు, అట్టడుగు వర్గాలకు సంక్షేమాన్ని అందించేందుకు మహిళలకు ఆస్తి హక్కు, బీసీలకు రిజర్వేషన్లు, రెండు రూపాయలకే కిలో బియ్యం వంటి పథకాలతో సమసమాజ స్థాపనకు బాటలు వేసిన మహా మనిషి ఎన్టీఆర్ అని ఆయన ఆశయ సాధనకు మనందరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఏ రంగంలో వున్నా ఆ రంగానికి ఆయన వన్నె తెచ్చారన్నారు. మహిళల కోసం అనేక సంస్కరణలు తీసుకువచ్చి ఆంధ్రులకు ప్రత్యేక గుర్తింపు తెచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల టిడిపి ముఖ్య నాయకులు, రౌతు కాము నాయుడు, సారేపాక సురేష్, బలరాం, తా సన్యాసి నాయుడు, గవిడి నాగరాజు, జనపాల ప్రసాద్ బాబు, కార్యకర్తలు, ఎన్డీయే కూటమి నాయకులు వి శ్రీనివాసరావు, కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో సుమారు వందమంది కార్యకర్తలు, అభిమానులు రక్తదానం చేశారు. వారికి కళ వెంకటరావు ప్రశంసా పత్రాలు అందజేశారు.

# పరిసరాల పరిశుభ్రతకు కొంత సమయం కేటాయించాలి

## రావివలస ఐసిడిఎస్ సెక్టార్ సూపర్వైజర్ అరుణకుమారి

## పలు గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాల్లో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

గరుగుబిల్లి, జనవరి18, మేజర్ న్యూస్:



అంగన్వాడి కేంద్రాల సిబ్బం ది పరిసరాల పరిశుభ్రతకు ప్రతిరోజు కొంత సమయం కేటాయించాలని మండల పరిధిలోని రావివలస సెక్టార్ ఐసిడిఎస్ సూపర్వైజర్ అరుణకుమారి అన్నారు. మండల పరిధిలోని సంతోషపురం, ఖడ్గ వలస, తదితర గ్రామాల్లోని అంగ న్వాడీ కేంద్రాల్లో శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమము ను నిర్వహించారు. ఈసందర్భంగా అంగన్వాడీ కేంద్రాల్లో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమ%శీ%ను సూప ర్వైజర్ అరుణకుమారి ఆధ్వర్యంలో అంగన్వాడీ సిబ్బంది చేపట్టారు. అనంతరం సూపర్వైజర్ అరుణ కుమారి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల పరిసరాలను పరిశుభ్రం చేయాలని పేర్కొన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ఎటువంటి వ్యాధులు ప్రభలవని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతినెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమము ను చేపట్టాలని పేర్కొన్నారు. ఈకార్య క్రమంలో అంగన్వాడీ సిబ్బంది పాల్గొ న్నారు.

# 13 వ వార్డు లో పేదలకు బియ్యం దుప్పట్లు పంపిణీ

ఆరిలోవ, జనవరి 18, మేజర్ న్యూస్



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, నటసార్వభౌములు డాక్టర్. నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా విశాఖ తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ఆదేశాల మేరకు 13వ వార్డు అధ్యక్షులు పాత్రకండ ధర్మారావు, వార్డు ప్రధాన కార్యదర్శి యల్లమిల్లి సురేష్ మహిళా అధ్యక్షురాలు మజ్జి రమణి ఆధ్వర్యంలో 13వ వార్డు పరిధిలోగల ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి సుమారు 200 మంది పేద వృద్ధ మహిళలకు, వృద్ధులకు బియ్యం, చీరలు, దుప్పట్లు, పండ్లు, పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో టీడీపీ పార్టీ సీనియర్ నాయకులు రేఖల కృష్ణగౌడ , కూటమి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 20 నుండి పశు ఆరోగ్య శిబిరాలు.

దత్తిరాజేరు( మేజర్ న్యూస్):



ఈనెల 20వ తేదీ అనగాసోమవారం నుండి 31వ తేదీ వరకు పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని పశు వైద్యాధికారులు డాక్టర్ అవినాష్, డాక్టర్ దినేష్ తెలిపారు. మండలంలోని క్రింద తెలిపిన షెడ్యూల్ ప్రకారం ప్రకారం రోజుకు రెండు గ్రామాలలో రెండు పశు వైద్య బృందాలతో శిబిరాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. 20వ తేదీన చుక్కపేట, పెద్ద కాద,21న పాచిలవలస, కే కొత్తవలస, 22న దత్తి,కె కృష్ణాపురం,23న షికారు గంజి, చౌదంతివలస,24, చినకాద, ఎస్ బూర్జి వలస,25న టీబూర్జి వలస, వి కృష్ణాపురం,26న పోరలి, వంగర,27న గడసాం, గోబ్యాం,28న యం.లింగాలవలస, వింధ్యవాసి,29న కన్నాం, దాసరి పేట,30న ఎస్ చింతలవలస, ఇంగిలాపల్లి,31న దాసుపేట, గదభవలస గ్రామాలలో నిర్వహించడం జరుగుతుందని పాడి రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# పరిశుభ్రమైన వాతావరణం తోనే ప్రజారోగ్యం.

## రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ పుచ్చ ఈశ్వరరావు.

పలాస జనవరి 18 మేజర్ న్యూస్:



ప రి శ ు ్ర భ ్ వై ె న వాతావరణం తోనే ప్రజారోగ్యం పరిరక్షణ సాధ్యమవుతుందని రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ పుచ్చ ఈశ్వరరావు, వజ్రపుకొత్తూరు మండల ప్రధాన కార్యదర్శి కర్ని రమణ అన్నారు.శనివారం వజ్రపుకొత్తూరు మండలం గోవిందపురం గ్రామంలో చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలు ఇతర సిబ్బందితో కలిసి ఆయుర్వేదిక్ హాస్పిటల్ మరియు సచివాలయం,అంగన్వాడి కేంద్రం తదితర ప్రాంతాల్లో జంగల్ క్లియరెన్స్ తోపాటు కాలువల్లో పూడిక తీతలు వంటి కార్యక్రమాలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ శ్రీను, లావేటి శంకర్,పాలిన చంద్రయ్య, పాలిన మోహన్ రావు,రత్నాల తుంభనాదం,దుర్యోధన,రాజు,సూరి, అప్పలస్వామి,కామేష్,చెంచు,నరేష్, వెంకట రావు,రెడ్డి,సచివాలయ సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దేశ రాజకీయాల శాసించిన గొప్ప వ్యక్తి ఎన్టీఆర్

## మాడుగుల శాసనసభ్యులు బండారు.



వి మాడుగుల మేజర్ న్యూస్.

స్వర్గీయులు నందమూరి తారక రామారావు ఆశయసాధనకు అందరు కృషి చేద్దామని స్థానిక శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి పిలుపునిచ్చారు స్థానిక బస్టాండ్ ఆవరణంలో 29 వ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి టిడిపి నాయకులతో కలిసి పూలమాలవేసి విరాళం అర్పించారు అనంతరం గవర్నమెంట్ హాస్పిటల్ లో రోగులకు పండ్లు రొట్టెలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పుప్పాల అప్పలరాజు టిడిపి మండల ప్రధాన కార్యదర్శి ఉండూరు దేవుడు టౌన్ పార్టీ అధ్యక్షులు రంజిత్ వర్మ కాశి బాబు మరు వాడ ఈశ్వరరావు పుప్పాల రమేష్ పల్లా శ్రీనివాసరావు సత్య రావు రమేష్ మస్తాన్ మండల టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# సంక్షేమ ఫలాలకు ఆరాధ్యుడు ఎన్.టి.ఆర్

## ఏపీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ బాబురావు.




**పలాస జనవరి 18 మేజర్ న్యూస్:** పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించిన ఘనత దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్ టి రామారావు అని ఏపీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబురావు అన్నారు.ఆయన ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు పేదలకు అందించడమే ఆయన కు మనం ఇచ్చిన నిజమైన ఘన నివాళి అని బాబూరావు అన్నారు.ఎన్.టి.ఆర్ వర్ధంతి సందర్భంగా శనివారం కాశీబుగ్గ పాత బస్టాండ్ వద్ద గల ఎన్ టి ఆర్ విగ్రహానికి కూటమి నాయకులతో పాటు పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్.టి.ఆర్ సినిమాలలో పలు పాత్రలు పోషించి ఎందరినో మెప్పించారన్నారు.అనంతరం ఆయన రాజకీయాలలో చేరి పార్టీ ప్రవేశపెట్టిన 9 నెలల కాలంలోనే ముఖ్యమంత్రి అయిన ఘనత ఆయనకే దక్కిందన్నారు.ఆయన పార్టీలో యువతకు ప్రాధన్యత ఇచ్చి మన ప్రాంతానికి చెందిన ఎర్రన్నాయుడు,శివాజి లాంటి ఎంతో మందికి అవకాశం ఇచ్చారని,ఎర్రన్నాయుడు వంటి వ్యక్తి డిల్లీలో ఘనత సాధించారన్నారు.పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని,నేడు చంద్రబాబు ఎన్ టిఆర్ ఆశయ సాధనకోసం ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పేదలకు అందిస్తున్నాన్నారు.ఆత్మగౌరవం కోసం పుట్టిన పార్టీ టిడిపి అని, బిసిలు ఎక్కడ ఉన్నారో తెలియని పరిస్థితిలో బిసిలకు రాష్ట్ర అధ్యక్షులు పదవులు ఇచ్చిన ఘనత టిడిపి పార్టీదేనన్నారు.ఆయన ఆశయాలకు అందరూ కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పీరికట్ల విఠల్ రావు,బడ్డ నాగరాజు,లొడగల కామేశ్వరరావు,గురిటి సూర్యనారాయణ,మల్లా శ్రీనివాసరావు, దువ్వాడ శ్రీకాంత్,గాలి క్రిష్ణారావు,అంబటి క్రిష్ణమూర్తి,టంకాల రవిశంకర్ గుప్తా,పైల చక్రధర్,మలిపెద్ది నరేంద్రకుమార్(చిన్ని) వంకల జానకిరావు,సాసుమాన చంద్రమౌళి,ఉప్పాడ పాండురంగారావు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్.

## పరిసరాలను పరిశుభ్రం చేసిన పోలీస్ అధికారులు.





**అనకాపల్లి, జనవరి 18, మేజర్ న్యూస్:** స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో భాగంగా అనకాపల్లి జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో అదనపు ఎస్పీ ఎం.దేవ ప్రసాద్ నాయకత్వంలో పోలీస్ అధికారులు పరిసరాలను పరిశుభ్రం చేసారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, కార్యాలయ సిబ్బంది చురుకుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ యొక్క ప్రాధాన్యాన్ని వివరించుతూ ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం సమాజానికి మన ప్రధాన బాధ్యత అని చెప్పారు. పోలీసులు క్రమశిక్షణతో ఇటువంటి కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా ఆత్మసంతృప్తిని పొందే అవకాశం ఉంటుందని అన్నారు. సమాజ అభివృద్ధికి తోడ్పడాలని పేర్కొన్నారు. అంతేకాక, కార్యాలయ సిబ్బందిని డస్ట్ బిన్‌ల వినియోగానికి అలవాటు పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్.బి. డీఎస్పీ బి.అప్పారావు, ఇన్‌స్పెక్టర్ టీ.లక్ష్మి, ఎస్సైలు రమణయ్య, వెంకన్న, ఆదినారాయణ, కామేశ్వరరావుతో పాటు పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఆంధ్ర సాధనకు కృషి చేద్దాం : ఎంపీడీవో రాజేంద్ర ప్రసాద్.




**దత్తిరాజేరు( మేజర్ న్యూస్):** గ్రామాలలో పరిశుభ్రతను చేపట్టి తద్వారా స్వచ్ఛ ఆంధ్ర సాధనకు కృషి చేద్దామని ఎంపీడీవో రాజేంద్రప్రసాద్ అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని మండల పరిషత్ కార్యాలయాల్లో ప్రారంభించారు.. ఆరోగ్యవంతమైన శరీరం, స్వచ్ఛమైన వాతావరణం, ఇంటి ఆవరణలో, పనిచేసే చోట, శుభ్రతలతో మన రాష్ట్రాన్ని, స్వర్ణ ఆంధ్ర గా, స్వచ్ఛ్ ఆంధ్ర గా, తీర్చి దిద్దుదామంటూ ఎంపీడీవో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయం నుండి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సిబ్బంది, మెడికల్ ఆఫీసర్స్, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది, ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ, పలువురు అధికారులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వం రైతులకు తీవ్ర అన్యాయం చేసింది.

## తాండవ అభివృద్ధికి 13 కోట్ల నిధులు మంజూరు. టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్ .



**నర్సీపట్నం జనవరి 18 మేజర్ న్యూస్** గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో జవాబుదారీతనానికి దూరంగా ఉన్నట్లు ఆరోపించారు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ . నాతవరం మండలం తాండవ రిజర్వాయర్‌లో నూతన నీటి సంఘం చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లు, డిసి సభ్యులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ, గత వైసిపి పాలనలో పండిన పంట కోనే నాధుడు లేకుండా పోయిందని, తాండవ జలాశయానికి చైర్మన్ కూడా నియమించలేకపోయారని అన్నారు. రైతులు చెల్లించవలసిన ఇన్సూరెన్స్ డబ్బులు కూడా చెల్లించకుండా పచ్చి అబద్ధాలు ఆడినట్లు ఆరోపించారు. 56 వేల ఎకరాలకు నీరు అందించే తాండవ జలాశయం నుంచి కేవలం 22 వేల ఎకరాలకు మాత్రమే నీరు అందించగలిగారు. ఇది రైతులపై వారి చిత్తశుద్ధిని క్షణంలోనే అర్థం చేసుకోవచ్చని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 13 కోట్లు తాండవ జలాశయానికి మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. గత వైసిపి పాలనలో గేట్ల మరమ్మతులకు కేవలం 7 లక్షలు కూడా ఖర్చు పెట్టలేకపోయారని విమర్శించారు. పోలవరం ఎడమ కాలువ నుంచి తాండవ లిఫ్ట్ ప్రాజెక్టు అమలుకై స్పీకర్ గౌరవ అయ్యన్న పాత్రుడు గారు ఎంతో కృషి చేస్తున్నారని, ఆ ప్రాజెక్టు త్వరలో ప్రారంభమవుతుందని అన్నారు. అలాగే చోడవరం ప్రాంతంలో సుజల స్రవంతి ప్రాజెక్టు నిర్మాణం జరుగుతుందని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 8 నెలల్లోనే నిప్పాన్ స్టీల్ ప్లాంట్, విశాఖ స్టీల్ ప్లాంట్‌కు 11 వేల కోట్లు నిధులు మంజూరు చేసినట్లు వివరించారు. గ్రామీణ రోడ్ల అభివృద్ధికి నిధులు కూడా కేటాయించినట్లు చెప్పారు. ఈ సమావేశంలో తాండవ చైర్మన్ కరక సత్యనారాయణ, వైస్ చైర్మన్ జోగుబాబు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నందిపల్లి వెంకట రమణ, డీఈ అనురాధ, ఈఈ భాలసూర్యం, టీడీపీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# పలాసలో దివ్య జీవన మహాసభలు.

**పలాస జనవరి 18 మేజర్ న్యూస్:** తెలుగు రాష్ట్రాల 49వ దివ్య జీవన మహాసభలు ఈనెల 24,25,26 తేదీలలో స్థానిక దివ్య జీవన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్నారని ఆ సంఘ పెద్దలు తెలిపారు.ఈ మహాసభలకు రిషికేశ్ కు చెందిన ది డివైన్ లైఫ్ సొసైటీ వ్యవస్థాపకులు హెచ్.హెచ్.స్వామి శివానంద ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని కాశీబుగ్గకు చెందిన దివ్య జీవన సంఘం అధ్యక్షులు పైడిశెట్టి అశోక్ కుమార్,గౌరవ అధ్యక్షులు కె.వి.రామకృష్ణ, కార్యదర్శి పెంట సత్యనారాయణ,కార్యవర్గ సభ్యులు తాళాసు నరసింహమూర్తి,పెంట జనార్దన్ రావు,అడ్డా రామలింగేశ్వర స్వామి శనివారం ప్రకటనలో తెలిపారు.ఈ మహాసభలు స్థానిక శివానంద ఆశ్రమం లో నిర్వహించబడతాయని,ఈ మహాసభలకు పద్మనాభనంద సరస్వతి మహారాజ్,ఎం.టి ఆల్వార్,సదానంద సరస్వతి మహారాజ్,చంద్రకాళీ ప్రసాద్ మాతాజీ,శివానంద ముత్తు రామన్న,తనికెళ్ల సత్య రవికుమార్,ప్రభల సుబ్రహ్మణ్య శాస్త్రి,హైగ్రీవాచారులు,ప్రసన్న నందగిరి స్వామి,విష్ణు దేవానంద,దువ్వాడ సత్యనారాయణ మాస్టారు,సనపల కరుణాకర్,బమ్మిడి విశ్వనాథం,తమ్మినాన లక్ష్మీనారాయణ,గీతా లక్ష్మి తదితర పెద్దలు తమ ఆధ్యాత్మిక ఉపన్యాసం ఇస్తారని నిర్వాహకులు తెలిపారు.మూడు రోజులపాటు జరిగే ఈ మహాసభలకు వసతి సౌకర్యం కల్పించ బడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమ విజయవంతం చేసేందుకు స్వచ్ఛందంగా ఆధ్యాత్మిక భావం కలిగిన వారు పాల్గొనాలని దివ్య జీవన సంఘం పెద్దలు కోరారు.

# నర్సీపట్నం డీఎస్పీ మోహన్ బదిలీ

## నూతన డిఎస్పీగా పోతిరెడ్డి శ్రీనివాసరావు నియామకం.



**నర్సీపట్నం జనవరి 18 మేజర్ న్యూస్:** నర్సీపట్నం డీఎస్పీ జీఆర్ఆర్.మోహన్ బదిలీ అయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన స్థానంలో బొబ్బిలిలో డీఎస్పీగా పని చేస్తున్న పోతురెడ్డి శ్రీనివాసరావును నర్సీపట్నం బదిలీ చేశారు. మోహన్ గత సంవత్సరం కాలంగా నర్సీపట్నం డీఎస్పీగా పని చేస్తున్నారు. ఆయన హయంలో క్లిష్టమైన కేసులను పరిష్కరించినందుకు అధికారుల నుంచి ప్రశంసలు అందుకున్నారు. గత ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడానికి ఆయన కృషి చేశారు

# నర్సీపట్నంలో ఘనంగా ఎన్టీఆర్ 29 వర్ధంతి

## ఎన్టీఆర్ ఆశయాలు కొనసాగిస్తాం టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్



**నర్సీపట్నం జనవరి 18 మేజర్ న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి ప్రజా నాయకుడు సంక్షేమ రథసారథి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు జయంతి కార్యక్రమం ను రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. సంక్షేమ పథకాలు అమలు చేసి దేశంలోనే గొప్ప నాయకుడిగా పేరు పొందారని ఎన్టీఆర్ ఆశయాలు నారా లోకేష్ కొనసాగిస్తున్నారని ఆయన అన్నారు .తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు, నాయకులకు అండగా ఉంటూ భరోసా ఇచ్చే నాయకుడిగా లోకేష్ నిలబడ్డారని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ అన్నారు. శనివారం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీ రామారావు 29 వర్ధంతి కార్యక్రమం నర్సీపట్నంలో ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ స్టేడియం, పీనారిపాలెం లలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహాలకు విజయ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ, దేశం మొత్తం లోనే పార్టీ కార్యకర్తలకు ఐదు లక్షల రూపాయల భీమా సౌకర్యం కల్పించిన నాయకుడు లోకేష్ అని అన్నారు. దివంగత నేత ఎన్టీఆర్ మహిళలకు ఆస్తిలో సమాన వాటా కల్పించారని కొనియాడారు. సంక్షేమ పథకాలలోనే కాదు, రాజకీయ రంగంలో కూడా మహిళలకు రిజర్వేషన్ ఇచ్చిన ఘనత ఎన్టీఆర్ దేనన్నారు. ఎన్టీఆర్ ఆశయాలు కొనసాగిస్తామన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కు 11 వేల 500 కోట్ల రూపాయలు ప్యాకేజీ తీసుకువచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కే దక్కుతుందని విజయ్ వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు దనిమిరెడ్డి మధు. శ్రీకాంత్. రావాడ నాయుడు. పైల గోవిందు. జెవి రాజ్ కుమార్, నాయకులు పాల్గొన్నారు.

# 9వ వార్డులో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

## బుడుమూరి గోవింద్ ఆధ్వర్యంలో



**ఆరిలోవ, జనవరి 18, మేజర్ న్యూస్** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి, నట సార్వభౌములు స్వర్గీయ డా.నందమూరి తారకరామారావు 29 వ వర్ధంతి విశాఖ తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు ఆదేశాల మేరకు 9వ వార్డ్ ఇంచార్జ్ బుడుమూరిగోవింద్ఆధ్వర్యంలోజోడుగుళ్ళ పాలెం లో ఎన్టీఆర్ విగ్రహానికి బుడుమూరిగోవింద్ పూలమాలలు వేసినివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వార్డు అద్యక్షులు అక్కరబోయిన రాంబాబు, వార్డు ప్రధాన కార్యదర్శి గడ్డవలసవెంకటరావు, ఐ టి డి పి అద్యక్షులుబాదరుబాలరాజు,ఉపాధ్యక్షులు మారు పిల్లి చిన్నారావు,రాయిఅప్పాజి, మహిళా అధ్యక్షురాలు బుడుమూరి బులక్ష్మి,మహిళా కార్యదర్శి గుడివాడ భారతి, నల్లా ఈశ్వరరావు, ఒమ్మిరాజు,నల్లా పెద్ద, బట్టానరాంబాబు, పాల్గొన్నారు. అనంతరం అభిమానులకు, స్థానికులకు పండ్లు మిటాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఎన్టీఆర్ కి ఘన నివాళులు అర్పించారు.

# లారీని ఢీకొట్టిన బస్సు

## ఇద్దరు మృతి - ఐదుగురి పరిస్థితి విషమం





**గజపతినగరం (విజయనగరం) , జనవరి 18 , మేజర్ న్యూస్ :** రోడ్డుపై ఆగి ఉన్న లారీని వెనుకనుండి ప్రైవేటు బస్సు ఢీకొట్టడంతో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందిన ఘటన శనివారం మదుపాడ సమీపంలో జరిగింది. గజపతినగరం మండలం మదుపాడ సమీపంలో జాతీయ రహదారి పై ఆగి ఉన్న లారీని వెనుక నుంచి అనీల్ నీరుకొండ ఇనిస్టిట్యూట్ డెంటల్ సైన్స్ ప్రైవేటు బస్సు ఢీకొట్టింది. ఆ సమయంలో బస్సులో మొత్తం 42మంది ప్రయాణీకులున్నారు. వీరంతా ఉచిత వైద్యం కోసం మల్కాజిగిరి (ఒడిశా) నుండి విశాఖకు బస్సులో బయలుదేరారు. ఈ ప్రమాదంలో ఇద్దరు మృతి చెందగా, ఐదుగురి పరిస్థితి విషమంగా ఉంది. పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. మరికొందరు బస్సులో చిక్కుకోవడంతో సహాయం కోసం ఎదురుచూస్తున్నారు. ఘటనా స్థలానికి ఐదు 108 వాహనాలు చేరుకున్నాయి. బస్సులో చిక్కుకున్న పలువురిని బయటకు తీసేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# డెంఖేషావలీ బాబా ఉరుసు ఉత్సవంలో పాల్గొన్న జనసేన నాయకులు అవనాపు విక్రమ్



**విజయనగరం టౌన్ , మేజర్ న్యూస్ :** హజరత్ సయ్యద్ డెంఖేషావలీ బాబా రహమతుల్లా అలైహి 308వ ఉరుసు ఉత్సవాలలో జనసేన నాయకులు అవనాపు విక్రమ్ పాల్గొన్నారు. ఈనెల 17వ తేదీన పవిత్ర ఖురాన్ పఠనంతో ప్రారంభమైన ఉత్సవాలు 19వ తేదీ వరకు మూడు రోజుల పాటు జరుగుతాయి. శనివారం సాయంత్రం జనసేన నాయకులు అవనాపు విక్రమ్ ఈ ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఉత్సవ నిర్వాహకులు ఖాదీమ్ షేక్ బహదూర్ (ఛోటా), షేక్ షాజహాన్, సిద్ధిక్ తదితరులు అవనాపు విక్రమ్ ని సాదరంగా ఆహ్వానించి, పూజలు నిర్వహించారు. అనంతరం ఖాధీమ్ ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా అవనాపు విక్రమ్ మాట్లాడుతూ శాంతి, సమానత్వంతో నిండిన సమాజం నెలకొనే దిశగా బాబా కృషి చేశారన్నారు. బాబా ఆశీస్సులతో సమాజం శాంతియుతంగా ఉండి అభివృద్ధి పదంలో సాగాలని, అందరికీ శుభం జరగాలని విక్రమ్ ఆకాంక్షించారు. అనంతరం అన్న సమారాధన కార్యక్రమాన్ని విక్రమ్ గారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ నిర్వాహకులు, జనసేన నాయుకులు షేక్ మారేష్, ఎన్నింటి నరసింగరావు, ముని లక్ష్మణ, సంపత్ ఖాదర్ పాల్గొన్నారు

# ఎన్‌టిఆర్ విగ్రహానికి నివాళులర్పించిన కోరాడ రాజబాబు



**ఆనందపురం జనవరి 18 మేజర్ న్యూస్** ఆనందపురం మండలంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నటసార్వభౌమ బిరుదాంకితులు మాజీ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నందమూరి తారక రామారావు గారి 29వ వర్ధంతి సందర్భంగా వేములవలస మార్కెట్ కూడలిలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి ఆనందపురం మండల ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న రోగులకు పాలు పళ్ళు రొట్టెలని పంపిణీ చేసిన భీమిలి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి మరియు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కోరాడ రాజబాబు వారితోపాటు మాజీ జెడ్పిటిసి బమ్మిడి ఉమా గన్ రెడ్డి సోంబాబు సర్పంచులు బి ఆర్ బి నాయుడు లోడగల రమణ తాత్రాజు అప్పారావు మండల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# స్వచ్ఛ ఆంధ్రకు కృషి చేద్దాం ఎంపీడీవో జానకి



**ఆనందపురం జనవరి 18 మేజర్ న్యూస్** ఆనందపురం మండలం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు జిల్లా కలెక్టర్ వారి ఆదేశములు అనుసరించి, ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర దినోత్సవం సందర్భంగా తేది18న ఆనందపురం మండలం లో గల గ్రామ పంచాయితిలలో మరియు మండల ప్రజా పరిషత్ కార్యాలయములో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం జరపడమైనది. జనవరి నెల థీమ్ లోని భాగంగా సిబ్బంది మొత్తం ప్రతిజ్ఞ చేసి మండలంలో శుభ్రత కార్యక్రమాలు, చెత్త తీయడం, పొదలు కత్తిరించడం, ప్రజా ప్రదేశాలను (బస్ స్టాప్‌లు, మార్కెట్లు మొదలైనవి) శుభ్రపరచడం, కాలువలను శుభ్రపరచడం, ప్రజా మరుగుదొడ్లను శుభ్రపరచడం అవగాహన కార్యక్రమాలు చేశారు

# తెలుగువారి ఆత్మగౌరవం ఎన్టీఆర్.

## మందస మండల అధ్యక్షులు భావన దుర్యోధన.



**పలాస జనవరి 18 మేజర్ న్యూస్:** తెలుగు వారి ఆత్మగౌరవం దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు అని మందస మండల అధ్యక్షులు భావన దుర్యోధన అన్నారు.పలాస నియోజకవర్గం మందస మండలం బేతాళపురం,హరిపురం,బాలిగాం జంక్షన్,మందస లలో ఆ గ్రామ తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు,తెలుగు ప్రజల ఆరాధ్య దైవం దివంగత నేత నందమూరి తారకరామారావు 28 వ వర్ధంతి కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలుగుజాతి ఉన్నంతకాలం చెరిగిపోని చరిత్ర ఎన్ టి ఆర్ స్వంతం అని అన్నారు.తెలుగుజాతి కీర్తిని ప్రపంచవ్యాప్తంగా తెలియజెప్పిన ఘనకీర్తి ఎన్ టి ఆర్ స్వంతమని అన్నారు.తెలుగుప్రజల గుండెల్లో ఆయన రూపం శాశ్వతం అని మండల అధ్యక్షులు బావన దుర్యోధన,జిల్లా అధికార ప్రతినిధి దాసరి తాతారావు కొనియాడారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపార వేత్త జి కె నాయుడు,తమిరి భాస్కరరావు,రట్టి లింగరాజు,లబ్బ రుద్రయ్య,ముడిముంచి నవీన్ కుమార్,బమ్మిడి కర్రయ్య,ముంజేటి చంద్రశేఖర్,మామిడి తాతారావు,సూరాడ వాసు,కోట్ర వైకుంఠ రావు,ఏర్పుల జోగారావు, వెంకటరావు,చిత్త కుర్మారావు,మందస మాజీ సర్పంచ్ డొంకురు తిరుపతి,రాజాన మహేశ్,సురాడ మోహనరావు,జుత్తు అప్పలస్వామి,దున్న తిరుపతి, నాగార్జున,ప్రకాష్ పాణిగ్రాహీ,గార కృష్ణారావు,రేగి కృపారావు,జగన్నాథ్ బెహరా,జుత్తు అమ్మినాయుడు,తలగాన రాజశేఖర్,సప్ప శ్రీనివాస్,గొర్ల హరీశ్,సాలిన మాధవరావు,సాలిన జానకిరావు,కె నాగేశ్వరరావు మురళి పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ ఆసుపత్రిలో 'న్యూ ఇయర్ - క్లీన్ స్టార్'.

## పరిసరాలను శుభ్రం చేసిన వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది.



**అనకాపల్లి, జనవరి 18, మేజర్ న్యూస్:** అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రిలో 'న్యూ ఇయర్ - క్లీన్ స్టార్' నినాదంతో శనివారం పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పడాల రవికుమార్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు నెలలో మూడవ శనివారం సందర్భంగా అనకాపల్లి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో 'స్వచ్ఛ ఆంధ్ర – ' స్వచ్ఛ దివాస్'లో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి నెల ఒక్కొక్క నినాదంతో ఈ పరిశుభ్రత కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని, జనవరి నెలలో 'న్యూ ఇయర్ – క్లీన్ స్టార్' నినాదంతో ఈ కార్యక్రమాన్ని జిల్లా కార్యాలయ సిబ్బందితో నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సిబ్బంది అనకాపల్లిలోని ఎన్టీఆర్ జిల్లా కేంద్ర ఆసుపత్రి పరిసరాలను శుభ్రం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం విధిగా నిర్వహించుటకు అందరిచేత ప్రతిజ్ఞ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

# చినపాచిలలో అత్యంత వైభవంగా గౌరీ పరమేశ్వరుల ఉత్సవం.



**రావికమతం జనవరి 18 మేజర్ న్యూస్ :** మండలంలో చిన పాచిల గ్రామంలో శనివారం గౌరీ పరమేశ్వర ఉత్సవం అత్యంత వైభవంగా భారీ స్థాయిలో ఉత్సవ కమిటీ నిర్వహించింది. ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు, గృహ నిర్మాణ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు, విశాఖ డైరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ , తదితరులు గౌరీ పరమేశ్వరలను దర్శించుకున్నారు. మధ్యాహ్నం గ్రామస్తులు అమ్మవారికి వివిధ రకాల తినుబండరాలు, కానుకలతో ఊరేగింపు నిర్వహించారు. అత్తవారింటికి ఆడపిల్లల్ని పంపేటప్పుడు అక్కడ ఎటువంటి కష్టం లేకుండా సుఖంగా జీవించేందుకు అవసరమైన సారె సమకూర్చుతారు అదేవిధంగా గ్రామ దేవత అయిన గౌరీదేవికి మహిళలు సారె సమర్పించారు. తమ గ్రామాన్ని, ప్రజలను చల్లగా చూడాలని, ఎటువంటి విపత్తులు తలెత్తకుండా రక్షించాలని అమ్మవారిని కోరుకున్నారు. సూపర్ సర్పంచ్ కోమటి శంకర్ ఆధ్వర్యంలో సాయంత్రం వివిధ రకాల సంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేశారు..

# పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం

## -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే రవికుమార్



**ఆమదాలవలస రూరల్, జనవరి 18, మేజర్ న్యూస్**

పరిసరాల పరిశుభ్రత ఆరోగ్యవంతంగా జీవించవచ్చునని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. ఆమదాలవలస మండలం జొన్నవలస సామాజిక ఆసుపత్రి ఆవరణలో స్వచ్ఛ ఆంధ్ర–స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం, మన పరిసరాల శుభ్రతను అశ్రద్ధ చేయడం వల్ల అనారోగ్యాన్ని కొనితెచ్చుకుంటున్నామని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ వ్యక్తిగత శుభ్రతతో పాటు వారి నివసించే పరిసరాలను, పనిచేసే ప్రదేశాలలో కూడా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడానికి తమ వంతుగా కృషి చేయాలని చెప్పారు. స్వచ్ఛ ఆంధ్ర –స్వచ్ఛ దివస్ ముఖ్య ఉద్దేశం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పరిసరాలను ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దడం అన్నారు. మహాత్మా గాంధీ కలలు కన్న పరిశుభ్రమైన పల్లెలు, పట్టణాలు శుభ్రంగా ఉండేలా ప్రతి ఒక్కరూ చర్యలు తీసుకోవాలని చెప్పారు. రోడ్లపై చెత్త పోయనీయకుండా చెత్త ను చెత్తకుండీలలోనే వేసే విధంగా చూడాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకట్రావు, ఉపాధి హామీ ఏపీఓ లక్ష్మీ నరసమ్మ, ఈసి రాము, రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, నారాయణపురం ఆనకట్ట చైర్మన్ సనపల డిల్లేశ్వరరావు, టిడిపి మండల అధ్యక్షులు నూకరాజు, వైద్యాధికారులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## పేదలే దేవుళ్ళుగా భావించిన

# మహా నేతకు ఘన నివాళులు

**రణస్థలం, జనవరి 18,మేజర్ న్యూస్:**



తెలుగుజాతి గర్వించదగ్గ మహానేత, తెలుగుదేశం పార్టీ నిర్మాత, పేదల కష్టాలను తెలుసుకున్న మహోన్నతమైన వ్యక్తి శ్రీ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా శ్రీకాకుళం జిల్లా సర్పంచ్ ల తరఫున ఘన నివాళులు అర్పించిన ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘ అధ్యక్షులు, మరియు రణస్థలం సర్పంచ్ పిన్నింటి వెంకట భానోజీ నాయుడు. అన్నగారి నినాదాన్ని నిజం చేసి పేద కుటుంబము నుంచి సాధారణ కార్యకర్తగా ప్రారంభం అయి ఉన్నత శిఖరాలను అధిరోహించిన మన విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు , ఎచ్చర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే నడికుదుటి ఈశ్వరరావు స్పూర్తి దాయకం అన్నారు. ఈ సందర్భంగా పేదలకు పులిహోర పంపిణీ చేశారు. కార్యక్రమం లో ఎంపిటిసి ప్రతినిధి మజ్జి వెంకట రమణ, గులువిందల శంకర్ , వాళ్ల రమణ, హరి పాల్గొన్నారు.



# కాంతి శ్రీ మృతదేహానికి నివాళులు అర్పించిన బలగ ప్రవీణ్...

**నరసన్నపేట జనవరి 18 మేజర్ న్యూస్ :**

నరసన్నపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి బలగ ప్రవీణ్ కుమార్ జనసేన నాయకురాలు కాంతి శ్రీ మృతదేహానికి నివాళులు అర్పించారు.ఎచ్చెర్ల నియోజకవర్గం కు చెందిన జనసేన సీనియర్ నాయకురాలు, ప్రస్తుత జనసేన ఎచ్చెర్ల నియోజకవర్గం ఇంచార్జ్ విశ్వక్సేన్ మాతృమూర్తి కాంతి శ్రీ శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. మృతి వార్త తెలుసుకున్న నరసన్నపేట నియోజకవర్గం జనసేన ఇన్చాచార్జ్ బలగ ప్రవీణ్ కుమార్ హుటా హుటిన శ్రీకాకుళం నగరం దరి ఆమె స్వగృహంకు చేరుకొని ఆమె పార్థివ దేహానికి పూలమాలతో నివాళులర్పించారు.

# ఆటో చోదకులకు పోలీసుల ఆధ్వర్యంలో కంటి పరీక్షలు



**నరసన్నపేట జనవరి 18 మేజర్ న్యూస్ :**

నరసన్నపేట ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో 15 మంది ఆటో డ్రైవర్లకు స్థానిక ఎస్సై సిహెచ్ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించారు. రహదారి భద్రత ప్రమాణాలలో భాగంగా ఆటోచోదకులకు స్థానిక వైద్యులు స్ఫూర్తి ఈ కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ప్రయాణికుల భద్రతే లక్ష్యంగా రోడ్డు భద్రత కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా అధికారుల ఆదేశాలనుసారము, వాహన చోదకుల ఆరోగ్య భద్రతలో భాగంగా కంటి పరీక్షలు నిర్వహించినట్లు ఎస్సై దుర్గాప్రసాద్ తెలియజేశారు. పోలీసులు తమకు కంటి పరీక్షలు నిర్వహించినందుకు, ఆటో డ్రైవర్లు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# ఎన్టీఆర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**బాడంగి. జనవరి 18. మేజర్ న్యూస్:**



నిరంతరం పేదల అభ్యున్నతికి కృషి చేసిన స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని టిడిపి పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ జనరల్ సెక్రెటరీ గజరాయిని వలస ఎంపిటిసి పాలవలస గౌరు సర్పంచ్ ఎం సత్యం వైస్ ప్రెసిడెంట్ టీ కాము నాయుడులు అన్నారు శనివారం తేదేపా వ్యవస్థాపకులు ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా గజరాయిని వలస గ్రామములో గల స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహమునకు వారు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో పేదవారు అభివృద్ధి చెందాలని కాంక్షతో అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. స్వర్గీయ ఎన్టీఆర్ సంక్షేమ పథకాల ఆరాధ్యుడన్నారు. పేదవాడికి పట్టెడన్నం పెట్టాలన్న సంకల్పంతో కిలో 2 రూపాయల బియ్యం పథకాన్ని నిరాటంకంగా అమలు చేశారని వారు కొనియాడారు ఈ కార్యక్రమంలో వారితోపాటు గ్రామ మాజీ ప్రజా ప్రతినిధులు టిడిపి గ్రామ నాయకులు,కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## 12వ పి ఆర్ సి, ఆర్థిక బకాయిలపై

# ఫిబ్రవరిలో పోరుబాట :యూటీఎఫ్

**నరసన్నపేట జనవరి 18 మేజర్ న్యూస్:**



ఉపాధ్యాయ ఉద్యోగ వర్గాలు తమకు రావలసిన ఆర్థిక బకాయిలపై ఫిబ్రవరిలో పోరుబాట పట్టనున్నట్లు ఉపాధ్యాయ ఐక్య ఫెడరేషన్ నాయకులు ఒక ప్రకటన విడుదల చేశారు.2023 జులై 1 నుండి రావాల్సిన 12వ పి ఆర్ సి పై ఇంత వరకు ఎలాంటి చర్యలు తీసుకోకవడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నామని,ఉద్యోగ ఉపాద్యాయులకు రావాల్సిన ఆర్థిక బకాయిలు వెంటనే చెల్లించాలనే డిమాండ్ తో యూటీఎఫ్ ఫిబ్రవరి నుండి దశలవారీగా పోరాటం చేస్తామని యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ . వెంకటేశ్వర్లు తెలిపారు. శ్రీకాకుళం జిల్లా యూటీఎఫ్ ఆఫీసు బేరర్స్ సమావేశం శ్రీకాకుళం జిల్లా కార్యాలయంలో ఎల్. బాబురావు అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా ఎన్ . వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఉద్యోగ ఉపాద్యాయులకు ఇవ్వాల్సిన 20వేల కోట్ల ఆర్థిక బకాయిలు ఇవ్వకుండా ఆర్థిక ఇబ్బందులకు గురిచేసిందని తెలిపారు.ప్రభుత్వం మారితే బకాయిలు అన్నీ వస్తాయని ఆశించిన వారికి తీవ్ర నిరాశకు గురిచేసిందని తెలిపారు. ఎదో కంటితుడుపుగా కొంత డబ్బు మాత్రమే చెల్లించడం సరికాదని, తక్షణం బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. 12వ పిఆర్సి కమిషన్ చైర్మన్ ని కూడా నియామకం చేయకుండా , ఐ.ఆర్ ని ప్రకటించకుండా కాలం గడిచిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం 12వ పిఆర్సిసి ప్రకటన ,30%ఐ. ఆర్ ప్రకటించాలని , ఆర్థిక బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ,ఉపాద్యాయులకు రావాల్సిన ఆర్థిక అంశాలపై ఫిబ్రవరి నుండి మండలం, పట్టణ స్థాయిలో,జిల్లా స్థాయిలో సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు.అలాగే ఎమ్మెల్యేలకు ,మంత్రులకు ప్రాతినిధ్యం చేస్తామని అప్పటికీ ప్రభుత్వం స్పందించకుంటే మార్చి నెల లో జిల్లా,రాష్ట్ర స్థాయిలో పోరాటం చేస్తామని తెలిపారు... యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎల్ . బాబూరావు, ప్రధాన కార్యదర్శి బి . శ్రీరామ మూర్తి మాట్లాడుతూ ఉపాద్యాయులు పెట్టుకొన్న సరెండర్ లివ్ లు ,మెడికల్ బిల్స్ అమౌంట్ లు తక్షణం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షుడు వై . వైకుంఠరావు, సహఅధ్యక్షులు కె . దాలయ్య,బి . ధనలక్ష్మి, కోశాధికారి బి . రవికుమార్ ,కార్యదర్శిలు జి . సురేష్, హెచ్. అన్నాజీరావు, జి . నారాయణ రావు,టీవీటి భాస్కర్ రావు,ఎం . వెంకటరమణ,బి . శంకరరావు, ఎస్ . స్వర్ణకుమారి,ఎం . మురళి ప్రకాష్ ,బి . గౌరీశ్వరరావు.తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి లక్ష్యంగా

# బడ్జెట్ రూపకల్పన

## - సమావేశంలో బడ్జెట్ ఆమోదం

**లక్కవరపుకోట, జనవరి 18, మేజర్ న్యూస్**

గ్రామాల్లో అభివృద్ధి పనులకు అనుగుణంగా బడ్జెట్ రూపకల్పన చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. ఆమదాలవలస మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ తమ్మినేని శారద అధ్యక్షతన మండల బడ్జెట్ సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదాయ, వ్యయాలతో అంచనా బడ్జెట్ రూపొందించడం వలన గ్రామాల అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. మండలంలో మంజూరైన ఉపాధి హామీ పనులు నాణ్యత లోపించకుండా త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. 2025– 26 ఆర్థిక సంవత్సరానికి



గాను 62842 మిగులు బడ్జెట్ గా సభ్యులు ఆమోదం తెలిపారు. ఎంపీపీ తమ్మినేని భారతమ్మ అధ్యక్షతన జరిగిన బడ్జెట్ సమావేశంలో కొర్లకోట ఎంపిటిసి అన్నెపు భాస్కరరావు ప్రతిపాదించగా సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు.2024–25 ఆర్థిక సంవత్సరంలో సవరణ మిగులు బడ్జెట్ 54,842 రూపాయలుగా ఆమోదించారు.15వ ఆర్థిక సంఘం నిధులు టైడ్, అన్ టైడ్ నిధులు 50,36,560 సవరణ ప్రతిపాదన పనులు గ్రామాలలో మేరకు పనులు జరుగుతున్నట్లు వివరించారు. 25 –26 ఆర్థిక సంవత్సరానికి గాను 66 కోట్ల 25 లక్షల 10000 రాబడులు కాగా జీతభత్యాలు, మండల ప్రాదేశిక సభ్యుల గౌరవ వేతనం, మండల పంచాయతీ కార్యదర్శుల జీతాలతో 66 లక్షల 22 వేల 2000 రూపాయలు వ్యయంగా చూపించారు. దీంతో 25 –26 ఆర్థిక సంవత్సరానికి గాను 62,842 మిగులు బడ్జెట్గా ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో మండల ప్రత్యేక ఆహ్వానితుడు తమ్మినేని శ్రీరామ్మూర్తి, జడ్పిటిసి బెండి గోవిందరావు, ఎంపీడీవో వెంకట్రావు, సూపరింటెంట్ వాసుదేవరావు, ఈవోపీఆర్డి గోపాలరావు, ఎంపిటిసిలు బొడ్డేపల్లి సుగుణ, కూటికుప్పల ఉషారాణి, పొన్నాడ అనసూయమ్మ, రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, నీటి సంఘాల ప్రాజెక్టు అధ్యక్షులు ఢిల్లీశ్వరరావు, టిడిపి మండల అధ్యక్షులు నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

**రామభద్రపురం, జనవరి 18, మేజర్ న్యూస్**

పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవడం వలన ఆరోగ్యం సంపాదించుకోవచ్చని మండల పరిషత్ అభివృద్ధి అధికారి రత్నం తెలిపారు శనివారం స్వేచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ బాగగా మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం నుండి ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పారిశుధ్యం మెరుగుపరచడంలో ప్రజలు భాగస్వామ్ ఎంతో అవసరమని అన్నారు ముఖ్యంగా గ్రామపంచాయతీలో ఆపారిశుధ్యం నిర్మూలనకు ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలని అన్నారు అపారశుధ్యం కారణంవలన దోమలు పెరిగిపోయి వ్యాధులు సంక్రమిస్తున్నాయని అన్నారు ఈ కార్యక్రమంలో ఇఓపిఆర్డి వెంకటరమణ మండల విద్యాశాఖ అధికారి తిరుమల ప్రసాద్ రావు వెలుగుఏపియం అన్నపూర్ణ మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ చొక్కాపు శ్రీరామ లునాయుడు జూనియర్ అసిస్టెంట్ చిట్టురు శ్రీనివాసరావు టైపిస్ట్ సంతోష్ సిబ్బంది పాల్గొన్నారు అలాగే స్వేచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ లో బాగ గా రావివలస పంచాయతీ కార్యదర్శి బుద్ధుడు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పరిసర పరిశుభ్రతపై అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది గోపి ఆనందు రవి తులసి మహిళా పోలీస్ సుశీల గ్రామ పెద్దలు పాల్గొన్నారు నాయుడు వలస గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యదర్శిఆడప ఈశ్వర ఆధ్వర్యంలో స్వేచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ భాగంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించారు సచివాలయం సిబ్బంది మహిళలతో ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు అందరూ పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో ఆర్మీ జవాన్ మృతి

**ఆమదాలవలస, జనవరి 18, మేజర్ న్యూస్**



పాలకొండ–శ్రీకాకుళం సిఎస్పి రోడ్డులో శుక్రవారం ఉప్పినివలస–అక్కులపేట మధ్యలో సెల్ఫ్ రోడ్డు ప్రమాదంలో ఆర్మీ జవాన్ గొర్లె దుష్యంత్ (చిన్ని) మృతిచెందాడు. మృతుడు తల్లిదండ్రులు ఉంగరాడమెట్టలో స్థిరనివాసం ఏర్పాటు చేసుకున్నారు. సంక్రాంతి రోజులు కావడంతో ఆమదాలవలస మండలం సొంతూరు దన్నానపేట వెళ్తూ మార్గమధ్యలో ఈ ప్రమాదం జరిగింది. ప్రమాద జరిగిన వెంటనే స్థానికులు గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. వెంటనే ఆసుపత్రికి తరలించినప్పటికీ అప్పటికే మృతి చెందినట్లు తెలుస్తోంది. ప్రమాద విషయం తెలిసి ఉంగరామెట్ట, దన్నానపేట గ్రామాల్లో విషాధచాయులు అలుముకున్నాయి. చిన్ని పాలకొండ పట్టణంలోని ఒక ప్రైవేటు విద్యా సంస్థల్లో విద్యనభ్యసించారు. సంక్రాంతి సెలవులకు రావడంతో పండగ పూర్తయి ఇంకా ఉద్యోగాలకు వెళుతున్న తరుణంలో శుక్రవారం పాలకొండలో పూర్వ విద్యార్థుల సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. ఈ వేడుకల్లో పాల్గొన్న చిన్ని అందరితోపాటు ఆనందంగా గడిపి తాతగారిల్లు దన్నానపేట బయల్దేరి వెళ్లిన సందర్భంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. మృతుడు చిన్ని తల్లిదండ్రులు గొర్లె జగన్నాధరావు, రమాదేవీలు కన్నీరుమున్నీరుగా విల పిస్తున్నారు. తండ్రి ఉంగరాడమెట్ట వద్ద ఒక ప్రైవేటు కంపెనీల్లో వెల్డర్గా పనిచేయగా, తల్లి రమాదేవీ గృహిణిగా ఉన్నారు. కొడుకు ఆర్మీలో చేరి దేశ రక్షకుడుగా, తమ కుటుంబానికి ఆర్థిక రక్షకుడుగా ఎదిగి ఆదుకుంటున్నాడు. ఈ ప్రమాదంతో ఆ కుటుంబానికి పెద్ద షాక్ తగిలింది.

# పశువుల ఆరోగ్యానికి, ఉత్పాదకత

**లక్కవరపుకోట, జనవరి 18, మేజర్ న్యూస్**

మండలములోని పశువుల ఆరోగ్యానికి, ఉత్పాదకతను పెంచడానికి, వ్యాధులను నియంత్రించడానికి, పశుపోషణ ఖర్చులు తగ్గించడానికి అలాగే ఆర్థిక అండను కలగచేయడంలో భాగంగా పశుసంవర్ధక సేవలను పశుపోషకులకు మరింత చేరువ చేయడానికి జనవరి 20 నుండి 31 వరకు అన్ని గ్రామలలో పశు ఆరోగ్య శిబిరాలు మరియు ఆవగాహనా సదస్సులు నిర్వహించబడును అని ఎల్ కోట పశువైద్యురాలు డాక్టర్ కొరడా గాయత్రి తెలిపారు ఈ శిభిరాలలో పశువులను –పశువైద్యులు పరీక్షించి ఉచితంగా వైద్యం అందించబడును అని –తేలికపాటి శస్త్ర చికిత్సలు నిర్వహించడము జరుగును అని అలాగే ఏదకు రాని, చూలు కట్టని ఇతర గర్భకోశవ్యాధులకు పరీక్షలు నిర్వహించి తగు వైద్యం అందించడము ఆమె అన్నారు ఎదలో ఉన్న పశువులను గుర్తించి కృత్రిమ గర్భధారణ కూడా ఈ శిబిరాలలో నిర్వహిస్తారన్నారు చూడి పరీక్షలు నిర్వహించి శాస్త్రీయ సూచనలు చేస్తాము అన్నారు నట్టల నివారణ మందులు ఉచితంగా ఇస్తారన్నారు పశువులకు, దూడలకు మరియు సన్నజీవాలకు నట్టల మందు వేయడం ఎంతో ఉపయోగం అన్నారు. క్రమం తప్పకుండా నట్టల నివారణ మందు జీవాలు మరియు దూడలకు త్రోపించడం వలన బరువు పెరిగి ఆరోగ్యంగా ఉంటాయి మరియు వ్యాధి నిరోధక శక్తి కూడా పెరుగుతుంది.అని తెలిపారు ఈ శిబిరాలను పాడి రైతులు సద్వినియోగము చేసుకోవాలన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన నవోదయ ప్రవేశ పరీక్ష





**నరసన్నపేట జనవరి 18 మేజర్ న్యూస్:**

నరసన్నపేట పట్టణంలో రెండు కేంద్రాల్లో నిర్వహించిన జవహర్ నవోదయ ప్రవేశ పరీక్ష శనివారం ప్రశాంతంగా ముగిసింది. నరసన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 275 మంది విద్యార్థులకు గాను 232 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. నారాయణ పాఠశాలలో 312 మంది విద్యార్థులకు గాను 271 మంది విద్యార్థులు హాజరయ్యారు. నరసన్నపేట, పోలాకి మండలాల విద్యాశాఖ అధికారులు ఉప్పాడ శాంతారావు, పేడాడ దాలినాయుడు, శ్రీనివాస్ నాయక్ పరీక్ష నిర్వహణను పర్యవేక్షించారు.

## స్వచ్ఛ్ ఆంధ్ర-స్వచ్ఛ్ దివస్

# కార్యక్రమంలో పాల్గొన్న సీఈఓ సత్యనారాయణ



**బాడంగి, జనవరి 18, (మేజర్ న్యూస్):**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు శనివారం మండలం లో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర.. స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో బివి సత్యనారాయణ ఎంపీడీవో ఎస్ రామకృష్ణతో కలిసి పాల్గొన్నారు భీమవరం, పాల్తేరు, కోటిపల్లి, బాడంగి గ్రామాల్లో దీనిపై అవగాహన ర్యాలీలో ఆయన పాల్గొని గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు మన ఇంటిని ఏ విధంగా అయితే పరిశుభ్రం చేసుకుంటున్నామూ అదే విధంగా మన ఇంటి చుట్టూ ఉన్నటువంటి మన గ్రామ పరిసరాలను కూడా మనమంతా శుభ్రం చేసుకోవాలి అని ఆయన అన్నారు అధికారులు కూడా వారి వారి కార్యాలయాలను పరిశుభ్రం చేసుకోవాలని ఆ విధంగా చేయడం ద్వారా మనమంతా సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటామని ఆ ఉద్దేశంతోనే ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఈ కార్యక్రమమును రాష్ట్రమంతుట అమలు చేశారని నెలలో మూడవ శనివారం దీనిలో మనమంతా భాగస్వామ్యం అవుదామని ఆయన ఆయా గ్రామ ప్రజలందరి చేత ప్రతిజ్ఞ చేయించారు భీమవరం గ్రామ ప్రజల తో కలిసి సీఈఓ సత్యనారాయణ ఎంపీడీవో రామకృష్ణ మరియు ఇతర అధికారులు చీపురు పట్టి గ్రామాన్ని పరిశుభ్రం చేసి ప్రజలకు వారు ఆదర్శంగా నిలిచారు పాల్తేరు గ్రామంలో సుమారుగా 68 గ్రామాలకు త్రాగునీరు అందించే రక్షిత మంచినీటి పథకమును పరిశీలించారు సిపిడబ్ల్యూఎస్ స్కీం ద్వారా అందించే త్రాగునీరు ఎప్పటికి అప్పుడు క్లీనింగ్ చేసి పరిశుద్ధమైన త్రాగునీరు ప్రజలకు అందించాలని ఆయన పలు సూచనలు సలహాలు అధికారులు ఇచ్చారు, వేగావతి నదిలో ఇసుక త్రవ్వకాలు జరుగుతుండడం వలన గ్రౌండ్ లెవెల్ వాటర్ తగ్గిపోతుందని గ్రామస్తులు ఆయన దృష్టికి సమస్యను తీసుకుని వచ్చారు ఆ సమస్యను తప్పనిసరిగా జిల్లా సమీక్ష సమావేశంలో చర్చించి పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు కోటిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఎస్ డబ్ల్యు పి సి కేంద్రమును పరిశీలించి జిల్లాలోనే మోడల్ ఎస్ డబ్ల్యూ పిసి గా అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో వారి తో పాటు మండల అధికారులు సచివాలయ ఉద్యోగులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రతలో ఆంధ్రప్రదేశ్ దేశానికి రోల్ మోడల్ కావాలి

- శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్
- సంప్రదాయ గురుకులంలో స్వచ్ఛ స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛ దివస్



శ్రీకాకుళం, జనవరి 18, (మేజర్ న్యూస్):
పరిశుభ్రతలో ఆంధ్రప్రదేశ్ దేశానికే రోల్ మోడల్ గా నిలవాలని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ ఆకాంక్షించారు. రూరల్ మండలం కల్లేపల్లి లో శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ భారతీయ కళలకు, సంస్కృతులకు నెలవుగా నిలుస్తున్న సంప్రదాయ గురుకులాన్ని మరింత అభివృద్ధి చేయాలని తెలిపారు. భారతీయ నృత్య కలయినటువంటి కూచిపూడిని విద్యార్థులకు వారసత్వంగా అందిస్తున్న స్వాతి సోమనాథ్ సేవలను కొనియాడారు. దేశంలోనే ఆంధ్రప్రదేశ్ ను పరిశుభ్రమైన రాష్ట్రాల్లో నెంబర్ వన్ గా నిలపాలని లక్ష్యంతో సీఎం చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారన్నారు. అందులో భాగంగానే నెలలో మూడో సోమవారం రాష్ట్రవ్యాప్తంగా స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని వివరించారు. నెలకి ఒకటి చొప్పున 12 నెలలకు 12 థీమ్ లతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాలను అన్ని నివాసిత ప్రాంతాలు, గ్రామా పంచాయితీలు, మున్సిపాలిటీలు, పాఠశాలలు, ఆస్పత్రులు, బస్టాపులు, రైల్వేస్టేషన్లు, పరిశ్రమలు తదితర ప్రభుత్వ, ప్రైవేటు సెక్టార్లలో పరిశుభ్రత కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్న స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు అంకితభావంతో భాగ్యస్వాములు కావాలన్నారు. ప్రధానంగా పర్యావరణాన్ని పరిరక్షించడం, పరిశుభ్రమైన వాతావరణాన్ని నెలకొల్పడం, ప్రజారోగ్య పరిరక్షణ, పర్యావరణంపై కాలుష్య ప్రభావాన్ని తగ్గించడం, పర్యాటకులు, యాత్రికులు, పెట్టుబడిదారులను ఆహ్వానించే రీతిలో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించడం, ఆర్థిక ప్రయోజనాలను మెరుగుపరచడం, పిల్లలు, భవిష్యత్తు తరాల వారికి పర్యావరణ పరిశుభ్రతపై అవగాహన కల్పించడం అనే లక్ష్యాలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అన్ని గ్రామాలలో పెద్ద ఎత్తున పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టి రోడ్లు, చెత్తకుప్పలు, బోరుబావులు, కుంటలు, చెరువులు, కాలువలు లోని వ్యర్థ పదార్థాలను తొలగించడంతో పాటు మెగా శుభ్రత డ్రైవ్ లు నిర్వహించాలన్నారు. అనంతరం స్వచ్ఛందర స్వచ్ఛ దివస్ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీని నిర్వహించారు. అనంతరం గురుకులంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అమర్ రహే నినాదాలతో హోరెత్తించారు

లక్కవరపుకోట, జనవరి 18, (మేజర్ న్యూస్):
మండలములో శనివారం 29వ వర్ధంతిని రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల రాంప్రసాద్ ఆధ్వర్యములో ఘనముగా నిర్వహించారు ఈ సందర్భంగాఎల్ కోట హాస్టల్ జంక్షన్ వద్ద గల ఎం టి ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఎన్ టి ఆర్ అమర్ రహే నినాదాలతో హోరెత్తించారు తెలుగుదేశం పార్టీ నెలకొల్పి రాజకీయా రంగంలో తెనుగువారి సత్తాను ఢిల్లీకి చాటి చెప్పిన గొప్ప వ్యక్తి అని మాజీ జడ్పీటీసీ కరెడ్ల ఈశ్వరరావు



పేర్కొన్నారు ఆయన ఈ పార్టీని నెలకొల్పి ఉండక పోతే మనరాష్ట్రాన్ని మనం పాలించుకునే అవకాశం ఉండేది కాదని కేంద్ర పార్టీల చేతిలో మనము మన నాయకులు కీలుబొమ్మలుగా మారిపోయి ఉండేవారం అన్నారు నేడు టీడీపీ పార్టీ అధినేత చంద్రబాభూ పార్టీ బలోపేతానికి ఏంతో కృషి చేస్తున్నారన్నారు ఈ కార్య క్రమంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు చొక్కాకుల మల్లునాయు ఇతర ముఖ్య నాయకుల కార్యకర్తలు పాల్గొన్నారు.

## సురక్షిత ప్రయాణాలపై అవగాహన

పాలకొండ, జనవరి 18,మేజర్ న్యూస్
వాహనదారుడు సురక్షితమైన ప్రయాణాలు సాగించాలని యం వి ఐ, టి వేణుగోపాల్ పేర్కొన్నారు కొండాపురం కుడలిలో శనివారం వాహనదారులకు వాహన నిబంధనలపై అవగాహన కల్పించారు, ఇటీవల కాలంలో ప్రమాదాలు జరుగుతున్నందున అప్రమత్తంగా వాహనాలు నడపాలని సూచించారు రేష్ డ్రైవింగ్ వద్దని హెల్మెట్ తప్పనిసరిగా



ధరించాలని సూచించారు,ఆటో డ్రైవర్లు వాహన నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని అతివేగం పనికిరాదని అన్నారు.గమ్యస్థానాలకు వేగంగా వెళ్లాలి అనే ఆలోచనతో వాహనాలు నడుపుతుండడం సరికాదని అన్నారు ఆటోల్లో నిబంధనలకు విరుద్ధంగా అధిక మంది ప్రయాణికులను ఎక్కించవద్దని సూచించారు సడక్ సురక్ష అభియాన్ కార్యక్రమంలో భాగంగా ప్రజలలో అవగాహన కల్పిస్తున్నామని ఈ సందర్భంగా వెల్లడించారు, వాహన తనిఖీలు చేపట్టారు, ఆయనతోపాటు ఎన్ నవీన్ కుమార్ అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఉన్నారు.

## జనసేన నాయకురాలు కాంతి శ్రీ అనారోగ్యంతో మృతి

కాంతి శ్రీ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్

శ్రీకాకుళం, జనవరి 18, మేజర్ న్యూస్:
ఎచ్చెర్ల నియోజకవర్గం కు చెందిన జనసేన సీనియర్ నాయకురాలు, ప్రస్తుత జనసేన ఎచ్చెర్ల నియోజకవర్గం ఇంచార్జ్ విశ్వక్సేన్ మాతృమూర్తి కాంతి శ్రీ శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. మృతి వార్త తెలుసుకున్న శ్రీకాకుళం నియోజకవర్గం శాసనసభ్యులు గొండు శంకర్ హుటా హుటిన శ్రీకాకుళం నగరం దరి ఆమె స్వగృహంకు చేరుకొని ఆమె పార్థివ దేహానికి పూలమాలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు శంకర్ మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లాలో కూటమి అభ్యర్థుల గెలుపునకు కాంతి శ్రీ విశేష కృషి చేశారని ఆమె సేవలను కొనియాడారు. పలువురు జిల్లా ప్రముఖులు కూడా కాంతి శ్రీ పార్థివ దేహానికి నివాళులు అర్పించారు.



# సంప్రదాయాన్ని అభివృద్ధి చేస్తాం

అచ్చెన్న, రామన్నల సహకారంతో అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయి

సీఎం చంద్రబాబు నాయుడు సూచనలతో కార్పస్ ఫండ్ ను సేకరిస్తున్నాం

సంప్రదాయ గురుకులంతోనే స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ప్రారంభమైంది

సంప్రదాయ గురుకులాన్ని పరిశీలించిన శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్



శ్రీకాకుళం, జనవరి18, మేజర్ న్యూస్ :
ప్రపంచంలోనే ఏకైక కూచిపూడి గురుకులంగా ఉన్న సంప్రదాయ గురుకులాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. సంప్రదాయ గురుకులాన్ని పరిశీలించి అభివృద్ధి పనులపై డైరెక్టర్ స్వాతి సోమనాథ్ తో చర్చించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కార్పస్ ఫండ్ తో సంప్రదాయ గురుకులన్నీ అభివృద్ధి చేయాలని సూచించినట్టు చెప్పారు. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చం నాయుడుల సహకారంతో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ సూచనలతో కార్పస్ ఫండ్ ను సేకరిస్తున్నట్టు వివరించారు. ఇప్పటికే గురుకులంలో అభివృద్ధి పనులు ప్రారంభించామని త్వరలోనే పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలతో కూడిన అభివృద్ధి చేపడుతామని వివరించారు.
కూచిపూడి తెలుగు వారి నృత్య రూపకమని, పేర్కొన్నారు. పేద, గిరిజన విద్యార్థులను గొప్ప నాట్య కళాకారులుగా తీర్చిదిద్దాలనే కుతూహలంతో స్వాతి సోమనాథ్ ప్రారంభించిన సంప్రదాయ గురుకులం ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షిస్తూ స్వాతి సోమనాథ్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో గురుకుల విద్యార్థినిలను ఎమ్మెల్యే శంకర్ పరిచయం చేసుకున్నారు. క్రమశిక్షణతో మెలిగి జిల్లా ఖ్యాతిని, కీర్తిని దేశ నలుమూలల చాటాలని వారికి సూచించారు.

## వ్యక్తిగత,పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం

అరకులోయ, జనవరి 18, మేజర్ న్యూస్:
వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసర ప్రాంత పరిశుభ్రతతోనే ఆరోగ్యం ముడిపడి ఉందని మండలంలోని ప్రధానమైన మేజర్ పంచాయతీ పెదలబుడు సర్పంచ్ పెట్టెలి.దాసుబాబు అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్. దినేష్ కుమార్ ఆదేశాల మేరకు అరకులోయ మండల



కేంద్రంలో శనివారం స్వర్ణ ఆంధ్ర,స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.స్వర్ణ ఆంధ్ర,స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో భారీ ర్యాలీ చేపట్టి స్వచ్ఛతపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా పెదలబుడు మేజరు పంచాయతీ సర్పంచ్ పెట్టెలి.దాసుబాబు మాట్లాడుతూ పరిసర ప్రాంతాలను పరిశు భ్రంగాక ఉంచుకోవాలన్న ప్రభుత్వ సంకల్పానికి ప్రజలు సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. స్వచ్ఛమైన వాతావరణం,పరిశుభ్రత కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని, మండలాన్ని స్వర్ణాంధ్రగా,స్వచ్ఛందంగా తీర్చిదిద్దుకునే ప్రక్రియలో అందరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవలసిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు.నెలలో ప్రతి మూడో శనివారం స్వచ్ఛతపై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని చేపడతామని ఆయన చెప్పారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు మూడవ శనివారం స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర దినంగా పాటిస్తామని పెట్టెలి.దాసుబాబు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పెదలబుడు మేజరు పంచాయతీ కార్యనిర్వాహణాధికారి పాలక.రాజ్ కుమార్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు అరుణశ్రీ,లక్ష్మీ,పార్వతి, అరకులోయ ఎంపీటీసీ దురియా.ఆనంద్ కుమార్, తెలుగుదేశం పార్టీ నాయకుడు కిల్లో.నాగరాజు,పెదలబుడు మేజర్ పంచాయతీ పాలకవర్గ సభ్యులు,గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అధైర్య పడవద్దు అండగా ఉంటాం

- సీఎం రిలీఫ్ ఫండ్ అందజేసిన ఎమ్మెల్యే శంకర్



శ్రీకాకుళం, జనవరి 18, మేజర్ న్యూస్:
గార మండలానికి చెందిన ఎన్ని శ్రీనివాసరావు కుటుంబ సభ్యులకు అధైర్య పడవద్దు మీకు నేను అండగా ఉంటాను అంటూ ఎమ్మెల్యే శంకర్ భరోసా కల్పించారు. ఈ మేరకు శనివారం ప్రభుత్వం నుంచి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ రూ. 52,000 చెక్కును ఎన్ని శ్రీనివాసరావుకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఎంతో మానవత్వం కలిగిన వ్యక్తి అని సమస్య చెప్పిన వెంటనే స్పందించి బాధిత వ్యక్తులను ఆదుకునేందుకు చెక్కులు మంజూరు చేయడం అభినందనీయమని శంకర్ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో శ్రీకాకుళం నియోజకవర్గంలోనే అత్యధికంగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధితులకు అందజేయడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. చెక్కు అందుకున్న ఇన్ని శ్రీనివాసరావు కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే శంకర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా బ్రహ్మ బాబా 56 స్మృతి సమర్ధ దినం

బొబ్బిలి,జనవరి 18: మేజర్ న్యూస్:
బ్రహ్మ కుమారీస్ సంస్థ స్థాపకులు ప్రజాపిత బ్రహ్మ బాబా 56వ 'స్మృతిసమర్ధ దినం' మరియు 'విశ్వశాంతి దినం' శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గత 50 సంవత్సరాలనుండి ఈ సంస్థ యజ్ఞంలో ఉంటున్న విశాఖపట్నం జోన్ కి సంబందించిన రాజయోగి బికె నారాయణ బ్రహ్మ బాబా చిత్రపటానికి పుష్పమాలను అలంకరించి, జ్యోతిని వెలిగించారు. తదుపరి అతిధులు పూసర్ల శ్రీనివాసరావు,ఉమా మహేశ్వరరావు, చంద్రశేఖర్ గార్లకు ఈశ్వరీయ కానుకలు ఇచ్చి సత్కరించారు, ఈ కార్యక్రమం స్థానిక ఇంచార్జి బికె రాజేశ్వరి సిస్టర్ ఆధ్వర్యంలో జరిగింది.



## కార్యకర్త పార్టీకి అధినేత

- కోటి సభ్యత్వాలతో టిడిపి కుటుంబం మరింత విస్తృతమైంది
- కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న ఎమ్మెల్యే గొండు శంకర్

శ్రీకాకుళం, జనవరి 18, మేజర్ న్యూస్:
కార్యకర్తలే పార్టీకి అధినేతలని, నాడు ఒక్కరితో ప్రారంభమైన తెలుగుదేశం పార్టీ కుటుంబం నేడు కోటి సభ్యత్వలతో మరింత విస్తృతమైందని ఎమ్మెల్యే శంకర్ అన్నారు. నగరంలోని 80 అడుగుల రోడ్ లో ఉన్న తెలుగుదేశం పార్టీ జిల్లా పార్టీ కార్యాలయంలో కోటి సభ్యత్వాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు శనివారం జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజల ముఖాల్లో సంతోషం నెలకొందన్నారు. ప్రజా రంజిక పాలన అందిస్తున్నామని, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా, రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే శంకర్ వివరించారు. గత రికార్డులు తిరగరాస్తూ కోటి సభ్యత్వాలతో సరికొత్త రికార్డు సృష్టించిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యకర్తల ఆలోచనలకు, మనోభావాలకు గుర్తింపునిస్తూ వారికి ప్రత్యేకమైన



గౌరవం అందించే పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు. దేశంలో ఏ పార్టీకి లేనంతగా తెలుగుదేశం పార్టీకి కార్యకర్తల బలం ఉందని శంకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం



లక్కవరపుకోట, జనవరి 18, (మేజర్ న్యూస్):
మండలములో శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఎంపీడీఓ ఎస్ అప్పారావు ఆధ్వర్యములో మండలములోని అన్ని సచివాలయాలలో పరిసరాల పరిశుభ్రత చేపట్టి గ్రామం లో ర్యాలీలు నిర్వహించి పరిశుభ్రత పట్ల అవగాహనా కల్పించారు అలాగే మండల కేంద్రం లోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ఈ స్వచ్ఛత కార్యక్రమము నిర్వహించగా గ్రామం లో పంచాయతీ ఈ ఓ జానకి స్వరూప ఆధ్వర్యములు సచివాలయ ఉద్యోగులు అంగన్వాడీ ఆశ లు బారి ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ అప్పారావు ఈ ఓ పీ ఆర్ డి కుమార్ లు పాల్గొన్నారు తహసిల్దార్ ప్రసాద రావు ఆధ్వర్యములో కార్యాలయ పరిసరాలను వి ఆర్ ఓ లు సిబ్బంది శుభ్రపరిచారు ఈ సందర్భంగా తహసీల్దర్ మాట్లాడుతా మనము ఆరోగ్యాంగా ఉండాలి అంటే మన ఇల్లు ఇంటి పరిసరాలే కాకుండా మన చుట్టూ వున్నా పరిసరాలు కూడా పరి సుబ్రముగా ఉండాలి అని అప్పుడే ఎటువంటి వ్యాధులు రాకుండా వుంటాయని ఆరోగ్యమే మహాభాగ్యం అంటారు అని కనుక మన ఆరోగ్యం బాగుండాలి అంటే ఇంటా బయట పరిశుభ్రత పట్ల అందరూ భాధ్యత కలిగి మెలగాలి అని సూచించారు చెత్త చెదారం ఊరికి దూరంగా లేదా చెత్త బట్టలలో వేయాలని ఎంపీడీఓ సూచించారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం అందరి భాద్యత

డి.ఎస్.ఓ సూర్య ప్రకాష్

శ్రీకాకుళం టౌన్, జనవరి 18, మేజర్ న్యూస్:
పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం అందరి భాద్యతఅని డి.ఎస్.ఓ సూర్య ప్రకాష్ అన్నారు.ప్రతి నెలలో మూడవ శనివారం రోజున స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా ఈరోజు స్థానిక డిఎస్ఓ కార్యాలయంలో స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమాన్ని డిఎస్ఓ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమం పై సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించి అనంతరం మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. అలాగే పరిస రాల పరిశుభ్రత పై పరిసర ప్రాంత ప్రజలకు అవగా హన కల్పించాలని పరిస రాలు పరిశుభ్రంగా ఉంచు కోవడం వలన అందరికీ ఆరోగ్యం ప్రాప్తిస్తుందని వివరించారు. ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా స్వచ్ఛ్ ఆంధ్ర ప్రదేశ్ వైపు అడుగులు వేయాలని వివరిం చారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.



# ప్రధమ చికిత్స తోటి వారి ప్రాణాలకు రక్షణ

### శ్రీకాకుళం రెడ్ క్రాస్ చైర్మన్ పి. జగన్ మోహన్ రావు

**శ్రీకాకుళం టౌన్, జనవరి18, మేజర్ న్యూస్:**
ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ శ్రీకాకుళం జిల్లా శాఖ వారి ఆధ్వర్యంలో సీనియర్ ప్రొఫెషనల్ ఫస్టే ఎయిడ్ ట్రైనింగ్ 8 రోజులు రాజులపాటు నిర్వహించబడింది. జిల్లా నలుమూలల నుండి 30 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రెడ్ క్లాస్ ప్రోగ్రాం మేనేజర్ ప్రథమ చికిత్స శిక్షకులు, డాక్టర్ శ్రీకాంత్ మరియు గొలివి రమణ, కే. సత్యనారాయణ



ప్రధమ చికిత్సలో శిక్షణ ఇవ్వడం జరిగినది. శిక్షణలో భాగంగా సిపిఆర్ పై అవగాహన, విపత్తుల సమయాల్లో గాయాలు కట్లు కట్టుట, పాముకాటు, తేలుకాటు, "గుండెపోటు వచ్చిన వారికి ప్రధమ చికిత్స, కరెంట్ షాకు తగిలిన వారికి చికిత్స, రోడ్డు ప్రమాదాలలో గాయపడిన వారికి ప్రథమ చికిత్స ఇటువంటి మరిన్ని అంశాలపై శిక్షణ ఇవ్వబడింది. వైద్యరంగంలో ఉన్న వారికే కాకుండా సామాన్యులకు కూడా ప్రధమ చికిత్స శిక్షణ ఎంతో అవసరమని అత్యవసర సమయాలలో విపత్తులు జరిగే సమయాలలో ప్రధమ చికిత్స శిక్షణ పొందిన వారు తమ వంతు సాయం చేసే అవకాశం కలుగుతుందని తద్వారా ఎంతో మందికి సేవ చేసి అవకాశం కలుగుతుందని రెడ్ క్రాస్ చైర్మెన్ పి జగన్ మోహన్ రావు తెలియజేసారు. 8 రోజుల శిక్షణ అనంతరం విద్యార్థులకు రెడ్ సర్టిఫికెట్లు ప్రధానం చేయడం జరుగుతుంది . కార్యక్రమంలో రెడ్ క్రాస్ సెక్రటరీ బలివాడ మల్లేశ్వరరావు, ఏవో నర్సింగ్ రావు, మేనేజర్ గుణకరరావు, మేనేజింగ్ కమిటీ సభ్యులు ఎం కళ్యాణ్ చక్రవర్తి, కళ్యాణ్, పి. చైతన్య కుమార్, ఇతర రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

# భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్ పో 2025

**విశాఖపట్నం,మేజర్ న్యూస్ , జనవరి 18:**
రాబోయే రోజుల్లో తమ సంస్థ నుంచి రాబోతన్న అద్భుతమైన




ఉత్పత్తులను, వాటి ప్రత్యేకతలను భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో 2025లో లెక్సస్ ఇండియా ఆవిష్కరించి అందర్నీ ఆకట్టుకుందని . ఇవి ప్రత్యేకంగా లగ్జరీని సరికొత్తగా పునర్నిర్వచించాయని మీడియా ప్రతినిధి తెలిపారు . లెక్సస్ ఇండియా లగ్జరీ కార్లని సొంతం చేసుకున్న వారికి అసమానమైన డ్రైవింగ్ అనుభవాన్ని అందిస్తాయని స్థిరమైన మొబిలిటీని అందిస్తూనే సరికొత్త అనుభవాన్ని అందిస్తాయని ఇంకా ఎన్నో ప్రత్యేకతలు, స్పెషల్ ఫీచర్స్ కలిగిన ఈ లగ్జరీ కార్లు ఎక్స్ పో లో 'మేకింగ్ లగ్జరీ పర్సనల్' అనే నినాదాన్ని ప్రత్యేకంగా ప్రదర్శించాయన్నారు. రాబోయే రోజుల్లో ఎలక్ట్రిఫికేషన్, సస్టైనబులిటీతో కూడిన మొబిలిటీకి లెక్సస్ ఇండియా కట్టుబడి ఉందని అందుకోసమే భవిష్యత్తును తిరిగి ఊహించుకోవడానికి అంకితం చేయబడిందని,అదే సమయంలో ప్రామాణికమైన, శుద్ధి చేయబడిన, ఓమోటేనాషి, ఎంగేజింగ్, ఊహాత్మకమైన విలువలను బలోపేతం చేస్తుందన్నారు మల్టీ పాత్ వే అప్రోచ్ తో సిద్ధమైన హాల్ 5 వద్ద ఉన్న పెవిలియన్, ఫ్యూచర్ జోన్, లైఫ్ స్టైల్ జోన్, హైబ్రిడ్ జోన్ అనే మూడు విభిన్న జోన్లను కలిగి ఉందని సందర్శకులకు లగ్జరీ తో కూడిన స్టైల్, ఆకర్షణీయమైనభవిష్యత్తును అన్వేషించే అవకాశాన్ని అందిస్తుందన్నారు.

# దివంగత నేత ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలను జరిపిన తేజోవతి

**తెర్లాం, జనవరి18, మేజర్ న్యూస్:**



మండల పరిధిలోని కాగాలో తెలుగుదేశం రాష్ట్ర మహిళా కార్యదర్శి మోజూరు తేజోవతి దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ప్రజలకు చేయూతనందించి అందరి హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న మహనీయగానే శ్లాఘించారు. ప్రజల కష్ట సుఖాలు తెలుసుకొని వారికి తగిన న్యాయాన్ని అందించడానికి రాజకీయ రంగ ప్రవేశం చేసి సుపరిపాలనందించి కిలో రెండు రూపాయలు బియ్యం పథకాన్ని అందించిన అన్నదాతగా ఆమె ఎన్టీఆర్ సేవలను కొనియాడారు .ఈ సందర్భంగా రోగులకు పండ్లు రొట్టెలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆమెతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# యుగ పురుషుడు ఎన్టీఆర్

**మెలియాపుట్టి. జనవరి 18. మేజర్ న్యూస్**
యుగ పురుషుడు నందమూరి తారక రామారావు అని రాష్ట్ర గౌడ్ డైరెక్టర్ ,మెలియాపుట్టి మండల టిడిపి అధ్యక్షుడు భాస్కర్ గౌడ్ అన్నారు. శనివారం మెలియాపుట్టి మండల కేంద్రంలో ఎన్టీఆర్ 29వ వర్ధంతిని టిడిపి నేతలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భముగా టిడిపి నేతలు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు., ఎన్టీఆర్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమములో టిడిపి నాయకులు ఉర్లాన వసంతరావు ,మెలియాపుట్టి సర్పంచ్ తనయుడు వాసు, నంబాళ వెంకట్రావు ,సయ్యద్ సిలార్ , దినకర్ బొచ్చు ప్రసాద్ , మాజీ సర్పంచ్ మోహన్ రావు, శ్రీను గబసవ భాస్కర్ రెడ్డి, సుజిని కగేశ్వరరావు మాధవరావు లావణ్య ,త్రిపాఠి ,తదితరులు పాల్గొన్నారు.



# క్రికెట్ టోర్నమెంట్ విజేత ఆదివాసి టీమ్..

**జలుమూరు జనవరి 18 మేజర్ న్యూస్:**
జలుమూరు మండలంలో ఎస్టీ మాకివలసలో సంక్రాంతి సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్ లో మొత్తం 25 జట్లు పాల్గొన్నాయి. ఈరోజు జరిగిన ఫైనల్ మ్యాచ్ లో ఆదివాసి టీమ్ మరియు మాకివలస టీమ్ తలబడ్డాయి. మొదటిగా బేటింగ్ చేసిన ఆదివాసీ జట్టు 12 ఓవర్స్ లో 122 పరుగులు చేసింది.రెండో ఇన్నింగ్స్ లో మకివలస జట్టు



70 పరుగుల వద్ద ఆల్ అవుట్ అయ్యింది.ఆదివాసి టీం కెప్టెన్ వాబ.యోగి మొదటి బహుమతి అందుకున్నారు. రెండో బహుమతి మాకివలస టీం అందుకుంది. మ్యాన్ ఆఫ్ ది సిరీస్ గా ఉదయ్, మేన్ అఫ్ ది మ్యాచ్ సింహాచలం ఎంపికయ్యారు.

# ఎన్టీఆర్ కు ఘనంగా నివాళులర్పించిన తెలుగు తమ్ముళ్లు

**రావికమతం జనవరి 18 మేజర్ న్యూస్ :**
స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీ రామారావు వర్ధంతి కార్యక్రమాన్ని మండలంలో వివిధ గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. జడ్. కొత్తపట్నం, కోత్తకోట లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కే.ఎస్.ఎన్ రాజు హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబులు ఎన్టీఆర్ కు నివాళులర్పించి పేదలకు వస్త్రాలు పంపిణీ చేశారు. ఇక్కడ ఏర్పాటు చేసిన అన్నదానములో పాల్గొన్నారు.





గుడ్డిప గ్రామంలో ఎన్టీఆర్ చిత్రపటానికి ఎంపిటిసి గెంజి సూర్యనారాయణ తదితరులు పాలాభిషేకం చేశారు. మండల కేంద్రంలో సూపర్ సర్పంచ్ గెంజి మోది నాయుడు తదితరులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు అలంకరించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గల్లా నాని బాబు, ఇందలపు శివ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### బుడా చైర్మన్ తెంటు

**బొబ్బిలి, జనవరి18, మేజర్ న్యూస్:**
పేదల అభ్యున్నతికి కృషి చేసిన స్వర్గీయ నందమూరి ఎన్టీ రామారావు ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే బుడా చైర్మన్



తెంటు లక్షుం నాయుడు అన్నారు. తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి శనివారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెంటు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో ఎన్టీఆర్ వల్లే రాజకీయ చైతన్యం వచ్చిందన్నారు. ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు చిరస్థాయిగా నిలిచిపోయాయని గుర్తు చేసుకున్నారు. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో పేదవాడికి పట్టెడన్నం పెట్టాలన్న సంకల్పంతో కిలో బియ్యం రెండు రూపాయల పథకం తీసుకువచ్చారని కొనియాడారు. పేదలకు పక్కా ఇల్లు ఇచ్చిన ఘనత అన్న ఎన్టీఆర్‌దని, సంక్షేమ పథకాల ఆరాధ్యుడు నందమూరి తారక రాముడని వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో రౌతు రామమూర్తి నాయుడు, పట్టణ పార్టీ అధ్యక్షుడు కౌన్సిలర్ శరత్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పువ్వుల శ్రీనివాసరావు, కౌన్సిలర్ గెంబలి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛదివాస్ కార్యక్రమం



**తెర్లా జనవరి 18 (మేజర్ న్యూస్ )**
స్థానిక మండల కేంద్రంలో స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివాన్ కార్యక్రమం శనివారం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాంబాబు మండల విద్యాశాఖ అధికారి జే త్రినాధ రావు ఉప తాసల్దార్ జి సత్యనారాయణ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంఈఓ త్రినాధరావు మాట్లాడుతూ ప్రతి పల్లె ప్రతి వీధి పరిశుభ్రంగా ఉంచుకొని మన ఆరోగ్యం కోసం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అలాగే జాతీయ స్థాయిలో స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ గా పేరు తీసుకురావడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే పలువురు అధికారులు అనధికారులు పలు సూచనలు ఇచ్చారు .ఈ సందర్భంగా మానవహారం నిర్వహించి స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ అంటూ నినాదాలు చేశారు .కార్యక్రమములో వీరితోపాటు అధికారులు అనధికారులు అంగనవాడీలు ఆశా వర్కర్లు ఆయాలు గ్రీన్ అంబాసిడర్లు తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ ప్రదేశంలో అక్రమంగా ఫార్మా వ్యర్థాలుకు నిప్పు



**పరవాడ జనవరి 18 మేజర్ న్యూస్**
ఫార్మాసిటీని అనుకుని ఉన్న తాడి గ్రామంలో ఫార్మా వ్యర్థాలను గ్రామాన్ని ఆనుకొని శివాలయం దగ్గర కొండ ప్రాంతంలో ఫార్మా వ్యర్థాలను తీసుకు వచ్చి గుట్టు చప్పుడు కాకుండా ఫార్మా వ్యర్థాలను మండించడం వలన తీవ్రమైన కాలుష్యం వెదజల పడుతుందని దీనికి కారణమైన యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి. సత్యనారాయణ డిమాండ్ చేశారు. శనివారం వ్యర్థాలు మండిస్తున్న ప్రాంతాన్ని సిఐటియు గని శెట్టి సత్యనారాయణ, డివైఎఫ్ఐ నాయకులు గల్లా భార్గవ్ పరిశీలించారు. అనంతరం గనిశెట్టి మాట్లాడుతూ రాంకీ యాజమాన్యం చెక్పోస్టులు సక్రమంగా నిర్వహించకపోవడం వల్ల వ్యర్థాలు ఆరుబయట గ్రామాలను ఆనుకొని వేసి మండిస్తున్నారని దీనివల్ల తీవ్ర కాలుష్యం వేద జలబడుతుందని దీనిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, రెవిన్యూ, పోలీస్ డిపార్ట్మెంట్లు విచారణ చేసి చర్యలు తీసుకోవాలని గని శెట్టి డిమాండ్ చేశారు.

# పరవాడలో ఘనంగా మాజీ సీఎం ఎన్టీ రామారావు వర్ధంతి కార్యక్రమాలు



**పరవాడ, జనవరి 18, మేజర్ న్యూస్:**
తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ అన్న నందమూరి తారక రామారావు కారణజన్ముడని పెందుర్తి టిడిపి ఇన్చార్జ్ గండి బాబ్జి అన్నారు. శనివారం పరవాడ లో నిర్వహించిన స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తెలుగువారి ఖ్యాతిని దశ దిశలకు వ్యాపింపచేసిన మహనీయుడు అన్న నందమూరి తారక రామారావు అని అన్నారు. ఎన్టీఆర్ ఆశయ సాధనకు ప్రతి టిడిపి కార్యకర్త నాయకులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమానికి ముందు అన్న నందమూరి తారక రామారావు కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు వియ్యపు చిన్నా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన టిడిపి ముఖ్య నాయకులు మాదం శెట్టి నీలబాబు, మాసవరపు అప్పల నాయుడు, రౌతు శ్రీనివాస రావు, కన్నూరు వెంకట రమణ, చింత కాయల ముత్యాలు, కుంద్రపు శ్రీ రామ్ మూర్తి, బొండా తాతారావు , బొండా సన్ని దేముడు, ఇందల కొండల రావు ,అర్జిల్లి అప్పలరాజు ,సురాడ బంగార్రాజు , బొడ్డపల్లి అప్పారావు, సాలపు మోహన్,పైలా రామ చంద్రరావు, పైలా చిన్న అక్కునాయుడు, గంట్ల పైడిరాజు ,జనపాల రాము , గణపర్తి ఈస్వర రావు , దుంగల మహాలక్ష్మి నాయుడు,మరిశా అప్పలరాజు, దాట్ల గణేశ్ రాజు, చింత కాయల రవి,గండి లక్ష్మి, యర్ర లావణ్య, వదిశల,పైడిరాజు, గొర్లి శ్రీనివాస్, తేలు చలపతి రావు,కారుకొండ సన్యాసి రావు, మొల్లి బాలాజీ, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, యువత, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# స్వచ్ఛత ఆంధ్ర స్వచ్ఛత దివస్‌లో భాగస్వాములు కావాలి



**మెలియాపుట్టి. జనవరి 18. మేజర్ న్యూస్ :**
స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాలో భాగముగా ప్రభుత్వ కార్యాలయాలతో పాటు అన్ని గ్రామాలు పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ అన్నారు .శనివారం మెలియాపుట్టి మండలం గోకర్ణ పురం గ్రామంను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపడుతున్న స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛతే దివాస్ కార్యక్రమాలు లో ప్రజలు, అధికారులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉంచవలసిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రతినెల 3వ శనివారం స్వచ్ఛత దివస్ స్వచ్ఛత ఆంధ్ర కార్యక్రమాలలో భాగంగా అన్ని గ్రామాలలో పారిశుధ్య పనులు చేపట్టి, గ్రామాలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు.అలాగే గ్రామంలో సిసి రోడ్లను పరిశీలించారు. స్వచ్ఛత ఆంధ్ర స్వచ్ఛత దివాస్ కార్యక్రమాలను పరిశీలించి అధికారులకు పలు సలహాలు సూచనలు చేశారు.ఆయనతోపాటు ఎంపీడీవో పీ నరసింహ ప్రసాద్, తాసిల్దార్ బి .పాపారావు. పలువురు అధికారులు ఉన్నారు.

# 13 వ వార్డు లో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్ - కూటమి - వైసీపీ నాయకులు

**ఆరిలోవ, జనవరి 18, మేజర్ న్యూస్**
జీవీఎంసీ, 13 వ వార్డు పరిధిలో స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో కూటమి, వైసీపీ నాయకులు పాల్గొన్నారు. 13వ వార్డు కార్పొరేటర్ కెల్లా సునీత భర్త సత్యనారాయణ, వార్డు టిడిపి ప్రధాన కార్యదర్శి యల్లమల్లి సురేష్, మహిళా అధ్యక్షురాలు మజ్జి రమణి కూటమి నాయకులు, వైసీపీ నాయకులు తో కలిసి పరిసర ప్రాంతాలను శుభ్రం చేసి ప్రతి ఒక్కరు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం మన బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ , జీవీఎంసీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఆమె నేత్రాలు సజీవం

**శ్రీకాకుళం టౌన్, జనవరి 18, మేజర్ న్యూస్**
శ్రీకాకుళం పట్టణ్ణం పి.యస్ కాలనీ 7వ లైన్ లో నివాసం ఉంటున్న తిర్లింగి.అన్నపూర్ణమ్మవయస్సు 73 సంవత్సరాలు అనారోగ్యం కారణంగా మృతి చెందారు. వారి నేత్రాలు దానం చేయాలని నిర్ణయించుకుని కుటుంబ సభ్యులు (తీర్లింగి.రమేష్,రోహిణి కుమారి,రవి ప్రసాద్ ,రోజా కుమారి) మరియు రెడ్ క్రాస్ ప్రతినిధి నారా హర్షవర్ధన్, రెడ్ క్రాస్ చైర్మన్ జగన్మోహనరావు కి తెలియజేసారు.



దాంతో మగటపల్లి కళ్యాణ్ నేత్ర సేకరణ కేంద్రం ఐ టెక్నీషియన్ పూతి.సుజాత , సహాయకులు పి.సుమతి ద్వారా ఆమె కార్నియాలు సేకరించి విశాఖపట్నంలోని ఎల్.వి.ప్రసాద్ నేత్ర సేకరణ కేంద్రానికి అందజేశారు. వారి మృతికి సంతాపం తెలియజేస్తూ దాత కుటుంబ సభ్యులను రెడ్ క్రాస్ ఛైర్మన్ జగన్మోహనరావు,సెక్రటరీ .మల్లేశ్వరరావు గారు, ట్రెజరర్ దుర్గా శ్రీనివాస్ గారు మరియు ఇతర సభ్యులు అభినందించారు. ప్రస్తుత కాలంలో నేత్రదానం పై అవగాహన,చైతన్యం ప్రజల్లో బాగా పెరుగుతుందని, ఈ విధంగా నేత్రదానం ద్వారా మరొకరికి ఈ ప్రపంచాన్ని చూసే అవకాశం కలుగుతుందని, అంధత్వ రహిత సమాజ స్థాపనకు యువత,ప్రజలు కృషి చేయాలని అన్నారు.నేత్ర దానం చేయాలనుకునే వాళ్ళు 78426 99321 నంబరుకు కాల్ చేయాలని కోరారు.

# తెర్లాం లో ఎన్.టి. ఆర్. వర్ధంతి వేడుకలు



**తె ర్లాం , జనవరి 18( మేజర్ న్యూస్) :**
దివంగత నేత మాజీముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతి వేడుకలు శనివారం స్థానిక టి.డి.పి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. స్వర్గీయ నందమూరి తారకరామారావు చిత్ర పటాన్ని కి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలుగు దేశం పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగాల ప్రధాన కార్యదర్శి ఎన్. వేంకటేశ్వర రావు మండల పార్టీ అధ్యక్షుడు ఎన్. వెంకట నాయుడు తదితరులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వేంకటేశ్వర రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు ఎనలేని సేవలందించి రాజకీయ పరిజ్ఞానాన్ని తెలియ జేసిన మహనీయుడని కొనియాడారు. అలాగే పార్టీ అధ్యక్షుడు వెంకట నాయుడు ఎన్టీఆర్ సేవలను ప్రస్తుంచారు. అనంతరం వృద్ధులకు వికలాంగులకు పండ్లు పంపిణి చేశారు. కార్య క్రమంలో వారితో పాటు మాజీ ఎంపీపీ బోడేల సింహాచలం మండల పార్టీ కార్య దర్శి మర్రాపు యుగంధర్ శంకర్రావు పలు గ్రామాల పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చెరువు గర్భం భూమిలో మహామాయ డస్ట్ డంపింగ్ పై రైతులు పిర్యాదు



**లక్కవరపుకోట, జనవరి18, మేజర్ న్యూస్:**
మండలములోని మల్లివీడు రెవిన్యూ సర్వే నెంబర్ 212 లో గల తవిటి చెరువు గర్బం లో గల భూమిలో మహామహ ఫ్యాక్టరీ కి చెందిన బూడిద డంపింగ్ చేయడం పై చెలువుక్రింద గల ఆయకట్టు రైతుల తహసీల్దార్ కి పిర్యాదు చేయడం తో స్పందించిన తహసీల్దార్ సర్వే సిబ్బంది తో వచ్చి హెచ్చరిక బోర్డ్స్ ఏర్పాటు చేసారు డంపింగ్ చేసిన బూడిద ను తొలగించాలి అని ఇది ప్రభుత్వ భూమి అని కంపెనీ యాహమాన్యానికి నోటీసు ద్వారా తెలియజేస్తామన్నారు భూడిదను ఇలా రాత్రికి రాత్రి డంపింగ్ చేయడం ఏంటని దీనివలన చెరువులో నీరు పాడయి పోయి పంటలకు నీరు పనికి రాకుండా పోతుంది అని ఈ చేయువు క్రింద 300 మంది ఆయకట్టు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికే పరిసరాలు అన్ని పొల్యూషన్ తో నిండిపోయాయన్నారు మొత్తం 11 ఎకరాలు 96 సెంట్ల చెరువు ఆక్రమణకు గురి అయిపోతుందని పిర్యాదు లో పేర్కొన్నారు ఈ కార్యక్రమం వి ఆర్ ఓ పూర్ణిమ తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ విజేతలకు బహుమతులు

**మెలియాపుట్టి. జనవరి 18. మేజర్ న్యూస్**
మెలియాపుట్టి మండలం వెంకటాపురం గ్రామంలో నిర్వహిస్తున్న ఆదివాసి అల్లూరి సీతారామరాజు క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ శనివారం



నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా, మాజీ ఎంపీపీ బైరసింగి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. గత పది రోజులు 37 క్రికెట్ టీం లో ఈ టోర్నమెంట్లో పాల్గొని తలపడగా.. ఫైనల్ కు సవరం మర్రిపాడు వెంకటాపురం జట్లు చేరుకున్నాయి. శనివారం నిర్వహించిన ఫైనల్ లో సవర మర్రిపాడు జట్టు విజయం సాధించింది. విజయం సాధించిన జట్టుకు పదివేల రూపాయలు నగదు బహుమతి అదే విధంగా రన్నర్ గా ఉన్న జట్టుకు 8వేల రూపాయలు నగదు బహుమతిని అందజేశారు. బైరసింగి లక్ష్మీనారాయణ క్రికెట్ టీములను అభినందించి వారికి మెమొంటోళ్లను అందజేశారు. ముందుగా ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి ఆయన పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆదివాసి యువకులు పాల్గొన్నారు.

# అందవరపు వారి సంక్రాంతి సంబరాలు

**కురుపాం, జనవరి 18, మేజర్ న్యూస్ :**

కురుపాం మాజీ మేజర్ పంచాయతీ సర్పంచ్ ,మాజీ, పార్వతీపురం మన్యం జిల్లా కళింగవైశ్య సంఘ అధ్యక్షులు సామాజిక సేవాతత్పరులు శ్రీ అందవరపు కోటేశ్వరరావు గారి అద్వర్యం లో అందవరపు వారి కుటుంభ సభ్యులు సుమారుగా 100 మంది తో ముచ్చటగా మూడు రోజులపాటు సంక్రాంతి సంబరాలు జరుపుకోవడం చూపరులకు ఆశ్చర్యాచకితులను చేసింది ఎందుకంటే పూర్వకాలం లో ఇలా ఉమ్మడి కుటుంబ్షాలు వారు అందరు కలసి సంబరాలు చేసుకునే వారని కథలు గా చెప్పుకునేవారు కాని గత కొంత కాలంగా అందవరపు కోటేశ్వరావు గారి అద్వర్యం లో



వారి కుటుంభీకులు ను ఒకే తాటి పైకి తీసుకు వచ్చి అందరు కలసి సంక్రాంతి జరుపుకోవడం గత సంప్రదాయలును గాడి తప్పకుండా పలువురకు మార్గదర్సులు గా నిలిచారు అందవరపు వారు ఆటపాటలతో,సాంప్రదాయ పుజలు ముగ్గులతొ పిండి వంటలతో,ఆటలు,పాటలు,విందులు,వినోదాలు తో సంధడి చేశారు భంధుత్వాలు దూరమౌతున్న ఈ రోజుల్లో వైజాగ్,హైదరాబాధ,బెంగుళూర్,ఒరిస్సా మొదలగు దూరప్రాంతాలనుంచి వచ్చిన రక్త సంభందీకులు వారి ఆనందాలకు అవధులు లేవు అందవరపు వారి వంశం లో జన్మించడం ఒక అదృష్టం గా భావిస్తున్నాం అని మా తాతగారు మాకు నేర్పిన సాంప్రదాయం మా తరం వారే కాకుండా తరతరాలు గా దీనిని కొనసాగిస్తామని చిన్న పిల్లలనుండి పెద్దవారి వరకు ఒకటే మాటగా చెప్పుకోచ్చారు అంతే కాకుండా శుక్రవారం ఆఖరి రోజుగా అందవరపు కోటేశ్వరరావు గారు పేదలకు వస్త్ర దానం ,,కొంత నగదు సుమారుగా 100మంది కి దానం చేశారు.

# ఎన్టీఆర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

## జనసేన నేత గురాన అయ్యాలు



**విజయనగరం, జనవరి 18, మేజర్ న్యూస్ :-**

పేదల అభ్యున్నతికి కృషి చేసిన స్వర్గీయ నందమూరి ఎన్టీ రామారావు ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జనసేన నేత గురాన అయ్యాలు అన్నారు.తెదేపా వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా కార్పొరేషన్ కార్యాలయం వద్ద వున్న ఎన్టీఆర్ విగ్రహానికి శనివారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గురాన అయ్యాలు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో ఎన్టీఆర్ వల్లే రాజకీయ చైతన్యం వచ్చిందన్నారు. ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు చిరస్థాయిగా నిలిచిపోయాయని గుర్తు చేసుకున్నారు. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో పేదవాడికి పట్టెడన్నం పెట్టాలన్న సంకల్పంతో కిలో బియ్యం రెండు రూపాయల పథకం తీసుకువచ్చారని కొనియాడారు. పేదలకు పక్కా ఇల్లు ఇచ్చిన ఘనత అన్న ఎన్టీఆర్దని, సంక్షేమ పథకాల ఆరాధ్యుడు నందమూరి తారక రాముడని వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు అడబాల వేంకటేష్ నాయుడు, ఎంటి రాజేష్ , రంగూరి భరత్ , ఎమ్ .పవన్ కుమార్ , గొల్లపల్లి మహేష్ , వజ్రపు నవీన్ కుమార్,పృథ్వీ భార్గవ్, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్గిల్ వార్లో పాల్గొన్న మాజీ సైనికుడు మృతి

**టెక్కలి, జనవరి 18, మేజర్ న్యూస్:**



మండలం గూడెం గ్రామానికి చెందిన మొదటి ఆర్మీ జవాన్, ఆ గ్రామానికి స్ఫూర్తిగా నిలిచిన గుజ్జు. ఢిల్లేశ్వరరావు(90) ఈ రోజు తన తుది శ్వాసని విడిచారు. భారతీదేశానికి ఎన్ని సేవలు అందించి రెండవ ప్రపంచకార్గిల్ యుద్ధం లో పాల్గొన్నారు. గూడెం గ్రామములో గుజ్జు. ఢిల్లేశ్వరరావుకి స్ఫూర్తిదాయకం తీసుకోని ఇప్పటికీ ఆ గ్రామంలో చాలామంది యువకులు దేశాన్ని సేవలందించేందుకు ముందుకు అడుగులు వేస్తున్నారు.టెక్కలి యూనియన్ స్థాపించడంలో కీలక పాత్ర పోషించారు.ఈయన సేవలు వెలకట్టలేనిది అని యూనియన్ ప్రెసిడెంట్ గోనప సోమేశ్వరరావు పేర్కొన్నారు.అంత్య క్రియలకు వైస్ ప్రెసిడెంట్ మన్మధరావు, ట్రెజరర్ పప్పల మాధవరావు కెప్టెన్ గిన్ని రామారావు మాజీ సైనికులు పాల్గొన్నారు.

# రామారావు కుటుంబానికి కణితి కిరణ్ పరామర్శ



**టెక్కలి, జనవరి 18, మేజర్ న్యూస్:**

ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ స్వర్గస్తులైన సిగిలిపల్లి .రామారావు కుటుంబ సభ్యులను వారి స్వగ్రామమైన తలగాం గ్రామంలో వారి కుటుంబాన్ని పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలిపిన టెక్కలి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి కణితి కిరణ్ ఆయనతో పాటుగా జనసేన నాయకులు, స్థానిక జన సైనికులు పాల్గొన్నారు.

# మండల కార్యాలయాల సమూహంలో పరిశుభ్రత కార్యక్రమం

**పూసపాటిరేగ, జనవరి 18, మేజర్ న్యూస్:**

పరిసరాల పరిశుభ్రత తోనే సంపూర్ణ ఆరోగ్యాన్ని సాధించవచ్చునని ఎంపీపీ ప్రతినిధి మహంతి శ్రీనివాసరావు అన్నారు. మండల పరిషత్తు, వివిధ కార్యాలయాల సమూహంలో అధికార సిబ్బంది, ప్రజల భాగస్వామ్యంతో ఎంపీపీ మహంతి శ్రీనివాసరావు పలుగు పారా పట్టి పరిసరాలను పరిశుభ్రం చేసే కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు, పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే సంపూర్ణ ఆరోగ్యాన్ని సాధించవచ్చునని ఆకాంక్షను శ్రీనివాసరావు వ్యక్తం చేశారు. అనంతరం మానవహారం



నిర్వహించి తమ పరిసరాలను పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా ఉంచుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలంటూ ఈ సందర్భంగా మండల పంచాయతీ విస్తరణ అధికారి శ్రీనివాసరావు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ తాడి గోవింద, స్థానిక సర్పంచ్ సీతారాం, వివిధ శాఖల అధికారుల సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా హాస్పిటల్ లో స్వచ్ఛఆంధ్రా- స్వచ్ఛ దివస్ కార్యక్రమం

**టెక్కలి, జనవరి 18, మేజర్ న్యూస్ :**

స్థానిక జిల్లా హాస్పిటల్ ఆవరణంలో శనివారం సూపరిండెంట్ బి సూర్యరావు ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్రా- స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించారు. దేశంలోనే అత్యంత పరిశుద్యం రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రతినెల మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛదివస్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.
ఈ కార్యక్రమంలో నర్సింగ్ సూపర్వైజర్ నీలవేణి, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.



# నరేంద్ర నగర్ ప్రధాన గెడ్డకు మెస్ ఏర్పాటు చేయండి

## జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్





**విశాఖపట్నం, జనవరి 18, మేజర్ న్యూస్ :-**

నరేంద్ర నగర్ ప్రధాన గెడ్డలో స్థానిక ప్రజలు వ్యర్ధాలు వేయకుండా గెడ్డకు ఇరువైపులా మెస్ ను ఏర్పాటు చేయాలని జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా 5వ జోన్ 43వ వార్డు పరిధిలోని నరేంద్రనగర్, ఎంఎస్ఎఫ్-5, తాటి చెట్ల పాలెం హైవే వద్ద ఉన్న అన్న క్యాంటీన్ తదితర ప్రాంతాలలో వార్డు కార్పొరేటర్ పెద్దిశెట్టి ఉషశ్రీ తో కలిసి పర్యటించారు. వార్డు కార్పొరేటర్ వార్డులోని పలు సమస్యలైనా నరేంద్ర నగర్ గెడ్డకు మెస్ ఏర్పాటు, వీధిలో ఉన్న ఐరన్ బ్రిడ్జి తొలగించి ఆర్.సి.సి బ్రిడ్జి నిర్మాణం, పలు వీధులలో విద్యుత్ దీపాలతో కూడిన ఎలక్ట్రికల్ పోల్స్ ను ఏర్పాటు చేయాలని కమిషనర్ కు సూచించారు.ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ నరేంద్ర నగర్ లోని ప్రధాన గెడ్డలో స్థానిక ప్రజలు వ్యర్ధాలు వేయకుండా గెడ్డకు ఇరువైపులా మెస్ ను ఏర్పాటు చేయాలని వీధుల్లో ఉన్న ఇనుప బ్రిడ్జి స్థానం లో మంజూరైన ఆర్.సి.సి బ్రిడ్జి నిర్మాణ ప్రతిపాదనలను పరిశీలించి ప్రారంభించాలని పర్యవేక్షక ఇంజనీరు సంపత్ కుమార్ ను ఆదేశించారు. కాలనీలోని పలు చోట్ల విద్యుత్ దీపాలతో కూడిన ఎలక్ట్రికల్ పోల్స్ లేనందున ఇంతవరకు ఎలక్ట్రికల్ పోల్స్ ఏర్పాటుకు ప్రతిపాదనలు ఎందుకు చేయలేదని ఎమినిటీస్ కార్యదర్శి పై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే విద్యుత్ పోల్స్, వీధిలైట్లు ఏర్పాటుకు ప్రతిపాదనలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. వార్డులో కేబుల్ మరియు విద్యుత్ వైర్లు అస్తవ్యస్తంగా వున్న వాటిని గమనించి ప్రజలకు ఎటువంటి ప్రమాదాలు జరగకుండా కేబుల్ ఆపరేటర్ల యాజమాన్యంతో మాట్లాడి వాటిని క్రమబద్ధీకరించాలని అసిస్టెంట్ సిటీ ప్లానర్ శాస్త్రిని ఆదేశించారు. వార్డులో ప్రతి ఇంటి నుండి చెత్త సేకరణ, గెడ్డలు, కాలువలలో వ్యర్ధాలు తొలగింపు మొదలైన చర్యలు చేపట్టడంతో పాటు నిత్యం పర్యవేక్షించాలని ఏ.ఎమ్.ఒ.హెచ్ డా.సునీల్ కుమార్ ను కమీషనరు ఆదేశించారు.అనంతరం తాటిచెట్లపాలెం వద్ద ఉన్న ఎం ఎస్ ఎఫ్ -5 ను పరిశీలించి ఏ రోజు వ్యర్థాలు ఆ రోజు నిలవలేకుండా డంపింగ్ యార్డ్ కు తరలించాలని జోనల్ కమిషనర్ బి. రామును ఆదేశించారు. అలాగే సమీపంలో ఉన్న అన్న క్యాంటీన్ ను పరిశీలించి రోజుకు ఎంతమంది అన్నా క్యాంటీన్ వినియోగించుకుంటున్నారని ఆరా తీశారు. నిత్యం పరిశుభ్రమైన వాతావరణంలో ఆహారాన్ని అందించాలని నిర్వాహకులను ఆదేశించారు. జోన్ పరిధిలోని ఉన్న అన్ని అన్న క్యాంటీన్లను నిత్యం పర్యవేక్షించాలని జోనల్ కమిషనర్ ను కమిషనర్ ఆదేశించారు. ఈ పర్యటనలో జీవీఎంసీ కార్యనిర్వాహక ఇంజనీర్లు మురళీకృష్ణ, తారా ప్రసన్న, శానిటరీ సూపర్వైజర్ జనార్ధన్, సానిటరీ ఇన్స్పెక్టర్లు, వార్డు సచివాలయం కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# రాజేష్ వర్మను నిలదీస్తున్న తెలుగు తమ్ముళ్లు

**పూసపాటిరేగ, జనవరి 18( మేజర్ న్యూస్):**



ప్రజల సొమ్ముతో ఉద్యోగాలు చేస్తున్న వైద్య సిబ్బంది సమయపాలన లేకుండా విధులను నిర్వర్తించడమేమిటంటూ వైద్యాధికారి రాజేష్ వర్మ ను తెలుగు తమ్ముళ్లు శనివారం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా పూసపాటిరేగ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు, రొట్టెలను పంపిణీ చేసేందుకు మాజీ ఎంపీపీ, తెదేపా రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి మహంతి చిరుననాయుడు ఆధ్వర్యంలో తెలుగు తమ్ముళ్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లారు. ఉదయం 10 గంటల సమయంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇద్దరు వైద్యాధికారులు ఉండాల్సి ఉండగా, వారిద్దరు కూడా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో లేరు. తెలుగు తమ్ముళ్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న అరకొర సిబ్బంది ఉండడం పట్ల కూడా అసహనం వ్యక్తం చేశారు. ఇంతకు వైద్యాధికారులు ఎక్కడ అంటూ మాజీ ఎంపీపీ చిన్నం నాయుడు సిబ్బందిని ప్రశ్నించగా క్షేత్రస్థాయిలో ఉన్నారంటూ తడబడుతూ చెప్పడంతో అనుమానం వ్యక్తం చేసిన తెలుగు తమ్ముళ్లు ఏ గ్రామంలో ఉన్నారని చెప్పాలంటూ గట్టిగా ప్రశ్నించడంతో ఏమో తెలియదు అంటూ తర్వాత సర్దుబాటు చేసే ప్రయత్నం సిబ్బంది చేశారు. దీనితో అసంతృప్తి వ్యక్తం చేసిన తెలుగు తమ్ముళ్లు పద్ధతి బాగోలేదు అంటూ ఇలా అయితే ఆసుపత్రికి వచ్చే రోగులకు సేవలపై నమ్మకాలు పోతాయని, ఇదే పరిస్థితి ఉత్పన్నమైతే అధిష్టానం దృష్టికి తీసుకు వెళ్లాల్సి ఉంటుందని తెదేపా రాష్ట్ర కార్యనిర్వా కార్యదర్శి చిన్ననాయుడు ఘాటుగానే హెచ్చరించారు. ఆ వెంటనే ఆస్పత్రి ప్రాంగణంలోకి తిరిగి వెళ్ళిపోతున్న తెలుగు తమ్ముళ్లకు పీహెచ్సీ వైద్యాధికారి రాజేష్ వర్మ తెలుగు తమ్ముళ్లకు తారసపడడంతో మాజీ ఎంపీపీ చిన్ననాయుడు మరల వైద్యాధికారి రాజేష్ వర్మ కు విధుల నిర్వహణలో అలసత్వం వహించడంపై ఒకంత అసహనాన్ని వ్యక్తం చేశారు. విధుల నిర్వహణలో సమయపాలన పాటించాలని ఇద్దరు వైద్యాధికారులకు ఒక్కరు కూడా సమయపాలన పాటించకపోవడం ఏమిటంటూ వైద్యాధికారి రాజేష్ వర్మ తీరును తప్పు పట్టారు. ఇదే పరిస్థితి మరల ఉత్పన్నమైతే అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లక తప్పదని తెలుగు తమ్ముళ్ల సమక్షంలో చిన్ననాయుడు హెచ్చరించారు.

# స్వఛ్ఛ ఆంధ్ర-స్వఛ్ఛ దివస్ పై అవగాహనా ర్యాలీ

**బాడంగి. జనవరి 18. (మేజర్ న్యూస్):**



మండలంలోని లక్ష్మీపురం మధుర గ్రామమైన ఎరుకులపాకల గ్రామంలోఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం టిడిపి పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ జనరల్ సెక్రెటరీ గజరాయిని వలస ఎంపిటిసి పాలవలస గౌరు ఆధ్వర్యంలో శనివారం స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించి దీనిపై అవగాహన ర్యాలీ ని గ్రామంలో నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు మన ఇంటిని ఏ విధంగా అయితే పరిశుభ్రం చేసుకుంటున్నామూ అదే విధంగా మన ఇంటి చుట్టూ ఉన్నటువంటి మన గ్రామ పరిసరాలను కూడా శుభ్రం చేసుకోవాలి అని ఆయన అన్నారు ఆ విధంగా చేయడం ద్వారా మన గ్రామ ప్రజలమంతా సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటామని అందుకోసమే అనుభవజ్ఞుడైనటువంటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ కార్యక్రమమును రాష్ట్రమంతుట అమలు చేశారని నెలలో మూడవ శనివారం దీనిలో మనమంతా భాగస్వామ్యం అవుదామని ఆయన ఆ గ్రామ ప్రజలందరి చేత ప్రతిజ్ఞ చేయించారు గ్రామ ప్రజలంతా చీపురు పట్టి గ్రామాన్ని అంతా పరిశుభ్రం చేశారు ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు గ్రామ సర్పంచ్ పాలవలస పార్వతి, గ్రామ అధికారులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పాలకొండ లో స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛ దివాస్

**పాలకొండ, జనవరి 18,మేజర్ న్యూస్ :**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ప్రతిష్టాత్మకముగా నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్ పాలకొండ నగర పంచాయతీలో గల శ్రీ కోటదుర్గ అమ్మవారి ఆలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో పాలకొండ నియోజకవర్గ శాసనసభ్యులు నిమ్మక జయక్రిష్ణ పాల్గొన్నారు ఈ సందర్భంగా . ఎమ్మెల్యే జయ కృష్ణ మాట్లాడుతూ నేను, నా పరిసరాల పరిశుభ్రత కొరకు ప్రతి రోజు కొంత సమయం కేటాయిసానని, నా వంతు కృషిగా స్వఛత కార్యక్రమాల కొరకు శ్రమదానం చేసి పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ సాధించే సంకల్పానికి కట్టుబడి ఉంటానని, ఈ రోజు పరిశుభ్రత గురించి నేను వేసే ఈ ముందడుగు సంద్రప్రదేశ్ రాష్ట్రాన్ని శుభ్రపరచడంలో సహాయం చేస్తుందని నమ్ముతూ... ఈరోజు నుండి పరచకోటి వారికి కూడ స్వచ్ఛతపై అవగాహన కల్పించడానికి ప్రయత్నిస్తానని మన ఆంధ్రప్రదేశ్ ను స్వచ్ఛఆంధ్రప్రదేశ్ చేస్తున్నాను. తీర్చిదిద్దేటట్లు నా వంతు కృషి చేస్తానని మాట్లాడారు. ఈ కార్యక్రమం లో కమీషనర్ సామంచి సర్వేశ్వర రావు, కూటమి నాయకులు గర్భన సత్తి బాబు, కర్నెన అప్పలనాయుడు, గండి రామినాయుడు,కార్యకర్తలు, ప్రజలు పాల్గున్నారు.




# గ్రామ అమ్మ తల్లి అయిదవ యాత్ర ఉత్సవాలు



**సారవకోట, జనవరి 18 ,మేజర్ న్యూస్ :**

కొమ్ము వలస గ్రామం కొమ్ము వలస గ్రామంలో ఉన్న శ్రీ గ్రామ దేవత అమ్మ తల్లి ఆలయం 5వ యాత్ర ఉత్సవాలు నేడు ఆదివారము నుండి మూడు రోజులు పాటు మంగళవారం వరకు గ్రామ పురజనలు కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించుతున్నారు ఆలయంలో అరటి గెలలు కట్టి వేలాడదీయుటకుసౌకర్యం కలదు మూడు రోజులు వినోద కార్యక్రమాలు ఆదివారం రేలారే రేలా విజయనగరం వారిచే రెండవ రోజు శివ భాగవతం మన్యం జిల్లా వారిచే మూడవరోజు విశాఖపట్నం వారిచే మెగా డాన్స్ ఈవెంట్స్ ప్రదర్శించబడును పూజలు శాస్త్రవేత్తంగా పురోహితులచే నిర్వహించబడు ను సోమవారం అన్నసంతర్పణ కార్యక్రమం ఉంటుంది.

# పెద్దకాపు వీధిలో ఘనంగా స్వర్గీయ శ్రీనందమూరి తారక రామారావు వర్ధంతి

**పాలకొండ, మేజర్ న్యూస్, జనవరి 18**

నగర పంచాయతీ పరిధిలో 17 వార్డు మాజీ కౌన్సిలర్, తెలుగుదేశం టౌన్ పార్టీ మాజీ అధ్యక్షుడు గుమ్మడి సింహాద్రి ఆధ్వర్యంలో కథానాయకుడిగా, ప్రజానాయకుడిగా తెలుగు ప్రజల గుండెల్లో చెరగని స్థానం సొంతం



చేసుకున్న మహనీయుడు మాజీ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా శనివారం పెద్ద కాపు వీధి సెంటర్లో ఉన్న స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమానికి పాలకొండ నియోజకవర్గం ఇంచార్జ్ పడాల భూదేవి, పాలకొండ మండలం మాజీ జడ్పిటిసి సామంతల దామోదరరావు, నీటి సంఘం మాజీ అధ్యక్షుడు మజ్జి జయశంకర్, మాజీ కోట దుర్గమ్మ చైర్మన్ సాసపు సర్వరావు, టిడిపి కార్యకర్తలు కరెన్న గణేష్, గుమ్మడి ఉమామహేశ్వరరావు, శాసపు చిన్నయ్య, దుప్పాడ పాపుడు, కండపు ప్రసాదరావు, దుప్పాడ నారాయణరావు, మాంతి దుర్గారావు, పామోటు పెంట నాయుడు, గుమ్మడి గోవింద తదితరులు ఈ వర్ధంతిలో పాల్గొన్నారు.

# పేదవానికి పట్టెడన్నం ఎన్టీఆర్ సిద్ధాంతం

## ఎమ్మెల్యే రమణమూర్తి

**నరసన్నపేట జనవరి 18 మేజర్ న్యూస్:**

విశ్వవిఖ్యాత, నటసార్వభౌమడు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు,మాజీ ముఖ్యమంత్రి, పద్మశ్రీ స్వర్గీయ డాక్టర్ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతిని పురష్కరించుకొని నరసన్నపేట పట్టణంలోని ఆదివారంపేట, టీడీపీ పార్టీ కార్యాలయంలో నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించిన ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగు వారి కీర్తిని నలుమూలల వెలుగెత్తి చాటిన మహనీయుడు అన్న ఎన్టీఆర్ అని, పేదవాడికి పట్టేడు అన్నం పెట్టడమే సిద్ధాంతంగా పార్టీని స్థాపించి అతికొద్దీ కాలంలోనే ప్రజాధరణతో ముఖ్యమంత్రిగా ప్రజల మన్నలను పొందిన ఎన్టీఆర్ మార్గంలో ప్రతిఒక్కరు నడవాలని, సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే సిద్ధాంతంతో ప్రతిఒక్కరు ముందుకు వెళ్ళాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నాలుగు మండల పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, రాష్ట్ర,జిల్లా, మండల,గ్రామ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు,సర్పంచులు ఎంపీటీసభ్యులు,మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీ సభ్యులు నీటి సంఘాల అధ్యక్షులు,వార్డు నెంబర్లు, మాజీ వార్డు సభ్యులు నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ కు నివాళులర్పించిన టీడీపీ శ్రేణులు



**టెక్కలి, జనవరి 18, మేజర్ న్యూస్:**
టెక్కలిలో శనివారం టీడీపీ శ్రేణులు దివంగత నందమూరి తారకరామారావుకు శనివారం నివాళులు అర్పించారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా టెక్కలి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బగాది శేషగిరి రావు ఆధ్వర్యంలో టెక్కలి చిన్న బజారు పార్క్,పాత ప్రభుత్వ ఆసుపత్రి,జగత్ మెట్ట జంక్షన్, ఎన్టీఆర్ పార్క్ ,ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో టెక్కలి మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ 29వ వర్ధంతి వేడుకలు



**పూసపాటిరేగ, జనవరి 18(మేజర్ న్యూస్):**
మండల కేంద్రమైన పూసపాటిరేగలో ఎన్టీఆర్ 29వ వర్ధంతి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. తెదేపా రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి మహంతి చిన్ననాయుడు ఆధ్వర్యంలో తెలుగు తమ్ముళ్లు స్థానిక రాజ వీధిలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఎన్టీఆర్ అమర్ రహే, తెలుగుదేశం వర్ధిల్లాలి అంటూ పలువురు తెలుగు తమ్ముళ్లు నినాదాలు చేశారు. మరికొందరు తెలుగు తమ్ముళ్లు ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకాలు కూడా నిర్వహించారు. అనంతరం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు, రొట్టెలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల కార్యదర్శి పిన్నింటి సన్యాసినాయుడు, ఉపాధ్యక్షులు పిన్నింటి శ్రీనివాసరావు, పలువురు ప్రజా ప్రతినిధులు, తెలుగు తమ్ముళ్లు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు బాధ్యత స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్



**టెక్కలి, జనవరి 18(మేజర్ న్యూస్):**
టెక్కలి మేజర్ పంచాయతీ లో పాత ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలో స్వచ్ఛ ఆంధ్ర –స్వచ్ఛ దివస్" అనే కార్యక్రమం నిర్వహించడం జరుగింది. ఈ కార్యక్రమం లో ఆర్డీవో మాట్లాడుతూ టెక్కలి ని ఒక పైలట్ ప్రాజెక్ట్ గా తీసుకొని అన్ని రోడ్ల , డ్రైనేజీ లు పరిశుభ్రంగా ఉంచాలి అని దీనికి నాయకులు కూడ బాధ్యత వహించాలి అని కొనియాడారు. ఈ కార్యక్రమం లో టెక్కలి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బగాది శేషగిరిరావు,టెక్కలి రెవిన్యూ డివిజనల్ అధికారి, ఎంపీడీవో, ఏపీఓ,టెక్కలి పంచాయతీ ఏవో మరియు అధికారులు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు



**రామభద్రపురం, జనవరి 18 (మేజర్ న్యూస్) :**
స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్య నిర్వాహక కార్యదర్శి చింతల రామకృష్ణ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ముందుగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మౌనం పాటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో ఎన్టీఆర్ వల్లే రాజకీయం చైతన్య వచ్చిందన్నారు. ఆయన ప్రవేశపెట్టిన కిలో రెండు రూపాయల బియ్యం, పక్కా ఇల్లు నిర్మాణం వంటి పథకాలుమరువలేనని ఆయన గుర్తు చేశారు. తెలుగుదేశం పార్టీ ఏర్పడిన తర్వాత అన్ని వర్గాల వారికి సమాన న్యాయం తో హక్కులు కల్పించిన ఘనత స్వర్గీయ నందమూరి తారక రామారావుకే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రవ్వ ఈశ్వరరావు, రిటైర్డ్ టీచర్ తూముల దాలయ్య, నీటి సంఘం చైర్మను పూడి రామినాయుడు,తెలుగుదేశం పార్టీ నాయకులు వసంతల సన్యాసినాయుడు, మజ్జి రమేష్, కనిమేరకవెంకటి, పలువురు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాలు

**సారవకోట, జనవరి 18, మేజర్ న్యూస్ :**
ప్రభుత్వం ఆదేశాల మేరకు స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా శనివారం పచ్చదనం పరిశుభ్రత పై అందరూ భాగస్వాములు అవ్వాలని ఎంపీపీ కూర్మినాయుడు కోరారు దీనికి ప్రజలు సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఎం లోకనాథం ఎంపీడీవో మురళీమోహన్ కుమార్ తహసిల్దార్ విజయలక్ష్మి ఈవో పి ఆర్ డి ప్రభాకర్ రావు ఏపిఎం నారాయణరావు పంచాయితీ కార్యదర్శి లక్ష్మి పాల్గొని ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ ఈ కార్యక్రమం చేపట్టారు.



# పిఆర్ ఇంజనీరింగ్ అధికారులు గైరహాజరపై సబ్ కలెక్టర్ ఆగ్రహం



- 24వ తేదీ కల్లా శంబర జాతర ఏర్పాట్లు పూర్తి చేయాల్సిందే
- అసంపూర్తిగా ఉన్న నిర్మాణాలు సత్వరమే పూర్తి చేయాలి
- ప్రధాన వీధిలో కాలువపై పలకలు వేయాలి
- సిరిమాను తిరిగే ప్రధాని వీధిలో విద్యుత్ స్తంభాలు మార్చాలి
- అవసరమైన చోట మరుగుదొడ్ల నిర్మాణానికి చర్యలు చేపట్టాలి
- తాగునీటికి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేపట్టాలి
- శంబర జాతర ఏర్పాట్లు పరిశీలించిన సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీ వాత్సవ

**మక్కువ, జనవరి 18, మేనేజర్ న్యూస్:-**
ఈనెల 27 , 28, 29 వ తేదీల్లో శంబర శ్రీ పోలమాంబ అమ్మవారి జాతర ఏర్పాట్లు పరిశీలించడానికి పార్వతీపురం సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ శనివారం నాడు శంబర విచ్చేశారు. ఈ సమయంలో గ్రామంలో నిర్మాణాలు చేపడుతున్న పంచాయతీరాజ్ శాఖ ఇంజనీరింగ్ అధికారులు గైరహాజరపై సబ్ కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను వస్తున్నట్టు తెలిసినప్పటికీ , ఏఈ హాజరు కాకపోవడం పై సబ్ కలెక్టర్ మండిపడ్డారు. తాను జాతర పనులు పరిశీలించేందుకు వచ్చినప్పటికీ పి ఆర్ , ఏ ఈ రాకపోవడమేంటని ఆయన మండిపడ్డారు. తాను ఎన్నో పనులు ఉన్నప్పటికీ జాతర ఏర్పాట్లు పరిశీలనకు రావడం జరిగింది. అయినప్పటికీ పంచాయతీరాజ్ శాఖ అసిస్టెంట్ ఇంజనీరింగ్ రాకపోవడమేంటిని ఆయన ప్రశ్నించారు.? ఈ సందర్భంగా జాతర పనులు పరిశీలిస్తూ వనం గుడి వద్ద అసంపూర్తిగా ఉన్న నిర్మాణాలను తక్షణమే పూర్తి చేయాలని ఆదేశించారు. జాతరకు వచ్చే భక్తులకు తాగునీటి ఇబ్బంది కలగకుండా చర్యలు చేపట్టాలని గ్రామీణ త్రాగునీటి సరఫరా ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అవసరమైన చోట మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అవసరమైతే కొత్త మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించాలని సూచించారు. క్యూ లైన్ వద్ద పెండింగ్లో ఉన్న పనులు పూర్తి చేసి మెట్లు నిర్మించాలని సూచించారు. అలాగే పార్కింగ్ ప్రదేశం నుండి నదిలోకి దిగిచోట నిర్మించిన మెట్లు ప్రజల రాకపోకలకు సౌకర్యవంతంగా చేయాలని సూచించారు. సిరిమాను తిరిగే ప్రధాని వీధితో పాటు ఆలయ పరిసరాలు చుట్టూ కాలువలపై వెంటనే కవర్లు వేయాలని ఆదేశించారు. అలాగే విద్యుత్ స్తంభాలను మార్పు చేయాలని తెలిపారు. చదురు గుడి సమీపంలో గల మరుగుదొడ్ల చుట్టూ కాంక్రీట్ నిర్మాణం చేపట్టాలని సూచించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు అనువుగా ఉండే విధంగా క్యూ లైన్లు ఏర్పాటు చేయాలని, లైటింగ్ ఏర్పాటు చేయాలని ఆలయ కార్య నిర్వహణ అధికారి వివి సూర్యనారాయణ కు ఆదేశించారు. తాను 24వ తేదీ నాడు వచ్చేటప్పటికి 80 శాతం జాతర పనులు పూర్తి చేయాలని ఈ సందర్భంగా ఆయన అధికారులు ఆదేశించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ వెంట మక్కువ ఎంపీడీవో డిడి స్వరూప రాణి, తాహసిల్దార్ షేక్ ఇబ్రహం, ఆలయ కార్య నిర్వహణ అధికారి విపి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## 20 నుండి కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపుకు అవగాహన



**వీరఘట్టం, జనవరి 18, మేజర్ న్యూస్**
క్షేత్ర స్థాయిలో ఆరోగ్య సర్వేలు పక్కాగా చేపట్టాలని డిప్యూటీ డిఎంహెచ్ఓ డా కె. విజయపార్వతి, జిల్లా ప్రోగ్రాం అధికారి డా టి. జగన్ మోహనరావు వైద్య సిబ్బందికి సూచించారు. ఈ మేరకు వీరఘట్టం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కుష్టు వ్యాధిగ్రస్తులకు గుర్తించే కార్యక్రమం(ఎల్ సిడిసి సర్వే) పై నిర్వహించిన సమావేశంలో వారు పాల్గొని సర్వే కి సంబంధించి పలు సూచనలు చేశారు. ఈనెల 20 తేదీ నుండి జరగనున్న లేప్రసీ సర్వే ముందస్తు ప్రణాళికతో నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరించి పూర్తి స్థాయిలో చేపట్టాలని,గృహ సందర్శనలు చేసి కుష్టు వ్యాధి లక్షణాలున్న వారిని గుర్తించి, వివరాలను నమోదు చేయాలని ఆదేశించారు. చర్మంపై స్పర్శ లేని,నొప్పి లేదా దురదలు లేని మచ్చలు,ఎర్రని లేదా రాగి రంగు మచ్చలు, చెవులపై,వీపుపై,ఎదపై నొప్పి లేని బొడిపెలు,నొప్పిగా ఉన్న నరములు కనురెప్పలు పూర్తిగా మూయలేకపోవడం,ఆరు చేతులు,కాళ్ళు పాదాలు స్పర్శ లేకపోవడం, పొడిబారిపోవడం లక్షణాల ద్వారా గుర్తించవచ్చు అని అన్నారు.తదుపరి పలు ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష చేశారు.గర్భిణీ శిశు ఆరోగ్యం పట్ల చేపడుతున్న కార్యాచరణ పై సిబ్బందిని ఆరా తీశారు. క్షేత్ర స్థాయి సిబ్బంది గృహ సందర్శనలు చేసి గర్భిణీలు ఐరన్,కాల్సియం మాత్రలు మరియు పౌష్టిక ఆహారం సక్రమంగా తీసుకుంటున్నారా లేదా అనేది పర్యవేక్షించాలని సూచించారు.ఎన్సిడి సర్వే, స్కూల్ హెల్త్,అంగన్వాడీ స్క్రీనింగ్,సాన్స్ సర్వే లపై అడిగి తెలుసుకున్నారు. పిహెచ్సీ ల్యాబ్ తనిఖీ చేశారు.కుక్క కాటు ఇంజక్షన్లు లభ్యత పరిశీలించారు.రోగులతో మాట్లాడి ఆరోగ్య సమస్యలు తెలుసుకున్నారు.తదుపరి పిహెచ్సీ ప్రాంగణంలో కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమానికి సంబంధించిన నినాదాలు చేస్తూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డా బి.ప్రదీప్ కుమార్, జిల్లా కార్యాలయ డెమో వై.యోగేశ్వర రెడ్డి,డిఎస్ఓ శంకర్, సూపర్వైజర్స్ జనార్ధనరావు, ఆదిలక్ష్మీ, శాంతకుమారి, విజయనంద్, వైద్య సిబ్బది తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలలో మరింత ముందుకు వెళ్లాలి

**పాలకొండ, జనవరి 18,మేజర్ న్యూస్**
స్థానిక డిగ్రీ కళాశాల మైదానంలో గత నెలరోజులుగా జరుగుతున్న PCL (పాలకొండ ప్రీమియర్ లీగ్ ) ఫైనల్స్ పోటీని శాసనసభ్యులు నిమ్మక జయకృష్ణ ప్రారంభించారు. క్రీడాకారులను ఉత్తేజ పరిచేందుకు వారితో కలిసి కాసేపు క్రికెట్ ఆడిన ఆయన అనంతరం ఫైనల్స్ లో తలపడుతున్న వీరఘట్టం, సీతంపేట జట్ల క్రీడాకారులను పరిచయం చేసుకుని క్రీడలలో మరింత ముందుకు వెల్లాలని తెలిపారు. ఇటువంటి టోర్నీలు మరిన్ని ముందుకు తీసు కుని రావాలని గ్రామాలలో ఉన్న క్రీడాకారులకు ఇలాంటి అవకాశాలు దొరికితే వారి ప్రతిభ ముందుకు వస్తుందని నిర్వాహకులను అభినం దించారు.ఈయన తో పాటు కర్నెన అప్పల నాయుడు, గంట సంతోష్, గండి రామినాయుడు, నాయుకులు పాల్గొన్నారు.



# పేదల ఆశాజ్యోతి ఎన్టీఆర్

## ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా రక్తదాన శిబిరం

**ఆమదాలవలస జనవరి 18, మేజర్ న్యూస్**
పేదల ఆశాజ్యోతి స్వర్గీయ ఎన్టీ రామారావు నిలుస్తారని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా శనివారం ఆమదావలస పట్టణంలో గల ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు రూపాయలకే కిలో బియ్యం అందించి బడుగుల గుండెల్లో చెరగని ముద్ర వేశారని అన్నారు. రాజకీయాలను అన్ని వర్గాల వారికి దగ్గరగా చేసిన వ్యక్తి ఎన్టీ రామారావు అన్నారు. రాజకీయ చైతన్యంతోనే ప్రజా చైతన్యం తద్వారా అభివృద్ధి జరుగుతుందని నమ్మిన వ్యక్తి అని తెలిపారు. ఆయన సేవలను బడుగు బలహీన వర్గాలు వారు మరువలేనివని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో అభివృద్ధి, సంక్షేమం గాడిన పడ్డాయి అన్నారు. గత పాలకులు కారణంగా సంక్షోభంలో పడిన రాష్ట్రాన్ని చంద్రబాబు నేతృత్వంలో సంక్షేమం వైపు నడిపిస్తున్నట్లు వివరించారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 525 టిడ్కో ఇల్లు మంజూరు చేసి లబ్ధిదారుల పేరిట నిర్మాణాలు చేపట్టామని, గత వైసిపి పాలనలో కొంతమంది లబ్ధిదారుల పేర్లు తొలగించి కొత్తవారిని నియమించారని గతంలో డిడి తీసిన ఏ ఒక్కరిని తప్పించేందుకు నిబంధనలు వర్తించవని తెలిపారు. కూటమిని ప్రజలు నమ్మి ఓట్లు వేశారు అని వారికి సేవ చేయటం లక్ష్యంగా భావి స్తున్నామన్నారు. టిట్కో 525 ఇల్లుకు మొదట డిడి తీసిన వారికి మాత్రమే అందిస్తామన్నారు. అనంతరం రక్తదానశిబిరం నిర్వహించారు. యువత ఉత్సాహంగా రక్తదానం చేశారు. రక్తదానం ద్వారా మరో నాలుగు ప్రాణాలు కాపాడవచ్చునని తెలిపారు. ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. రక్తదానం ప్రాణదానతో సమానమన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ పేడాడ రామ్మోహన్ రావు, బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ పేడాడ సూరపు నాయుడు, రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, మున్సిపల్ మాజీ చైర్పర్సన్ తమ్మినేని గీత, మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వప్రసాద్, రాష్ట్ర మార్కెట్ ఫెడ్ డైరెక్టర్ ఆనెపు రామకృష్ణ, నారాయణపురం ఆనకట్ట చైర్మన్ సనపల డిల్లేశ్వరరావు, టిడిపి మండల అధ్యక్షులు నూకరాజు, టిడిపి జిల్లా కార్యదర్శి మొదలవలస రమేష్, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు నందివాడ గోవిందరావు, నాలుగు మండలాల సర్పంచులు, ఎంపిటీసీలు, నాయకులు పాల్గొన్నారు.



# స్వచ్ఛాంధ్ర సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ బాగుంది
- రోడ్లపై చెత్త నిలువలపై అసహనం
- జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్



**నరసన్నపేట, జనవరి 18 మేజర్ న్యూస్ :**
స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పిలుపునిచ్చారు. శనివారం నరసన్నపేట మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద స్వచ్ఛాంధ్ర పేరుతో నిర్వహించిన పారిశుద్ధ్య పనులను ఆయన లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు తప్పనిసరిగా పరిశుభ్రతపై దృష్టి సారించాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాలతో పాటు పంచాయతీలలో కూడా పరిశుభ్రత పట్ల కూడా దృష్టి సారించి, ఆరోగ్యకరమైన గ్రామాలను ఏర్పాటు చేసే విధంగా చూడాలన్నారు. ఈ క్రమంలో అక్కడే జరిగిన స్వచ్ఛ ఆంధ్ర జంగిల్ క్లియరెన్స్ పనులలో ఆయన స్థానిక ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి తో కలిసి పాల్గొన్నారు. అనంతరం విలేకరుల కాలనీ వద్ద మహిళలకు తడి చెత్త పొడి చెత్త పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డ్రైనేజ్ లో చెత్త అడుగు భాగంలో మురికి నిలువ ఉండడం, రోడ్లపై చెత్త నిలువలు దర్శనమివ్వడంతో స్థానిక ఈఓపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిరోజు పారిశుధ్య పనులను పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రతి ఇంటి నుండి చెత్త సేకరణ చేయాలని తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా సహకరించాలని సూచించారు. ప్రధాన రహదారిలో ఉన్న స్థానిక శాఖ గ్రంధాలయం వద్ద డ్రైనేజీలో స్థానిక వ్యాపారులు చెత్త నిలువలతో మూసివేయడం పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ స్వచ్ఛందంగా తొలగించాలని లేనిచో కఠిన చర్యలు తీసుకుంటామని ఆదేశించార. అపారిశుధ్యం నెలకొని ఉండటంతో ఆయన అసహనం వ్యక్తం చేశారు. పల్లిపేట జంక్షన్, ఇందిరా నగర్ కాలనీలో పారిశుధ్యం పట్ల స్థానికులకు అవగాహన కల్పించారు. అనంతరం అండర్ డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. నరసన్నపేట పట్టణాన్ని కాలుష్య రహిత పట్టణముగా తీర్చేందుకు పాలిథిన్ కవర్ల నిషేధం పై ప్రజలందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. స్థానిక ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి మాట్లాడుతూ 2014 19 పరిపాలన కాలంలో నరసన్నపేట పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ అభివృద్ధి చేసి వినియోగంలోకి తీసుకొచ్చామని తర్వాత వచ్చిన ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల అక్కడక్కడ చిన్నచిన్న లోపాలు ఉన్నాయని వాటిని సరిదిద్ది అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను అభివృద్ధి చేస్తామని అన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ జిల్లా కలెక్టర్ ఆసక్తిగా గమనించి స్థానిక ఇందిరానగర్ లో నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ వ్యవస్థ పట్ల దృష్టి సారించి అభివృద్ధి చేయడం పట్ల స్థానిక ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి కృషిని ఆయన అభినందించారు. అనంతరం స్వచ్ఛంధ్ర ప్రతిజ్ఞ చేపట్టారు. ఇకపై ప్రతినెల మూడవ శనివారం ఈ కార్యక్రమం నిర్వహిస్తామని చెప్పారు.కార్యక్రమంలో రెవెన్యూ ఆర్ అండ్ బి పంచాయతీరాజ్ తదితర శాఖ అధికారులతో పాటు డిపిఓ భారతి సౌజన్య నరసన్నపేట పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు, తహసిల్దార్, మండల అభివృద్ధి అధికారి, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# లక్ష్మీపురంలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి



**పాలకొండ, జనవరి 18,మేజర్ న్యూస్**
మండలం లో లోవిడి లక్ష్మీపురం గ్రామం లో అరకు పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షులు వారాడ సుమంత్ నాయుడు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా పాలకొండ టీడీపీ ఇంచార్జ్ పడాల భూదేవి పాల్గొని ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.
అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఇంచార్జ్ పడాల భూదేవి మాట్లాడుతూ మరణం లేని జననం ఎన్టీఆర్ అని, టీడీపీ ని స్థాపించిన 9నెలల్లో పార్టీని అధికారం లోనికి తెచ్చిన ఘనత మహనీయునిదే నని, ప్రపంచం లో తెలుగుదేశం ప్రజల గొప్పదనాన్ని చాటి చెప్పున గొప్ప వ్యక్తి ఎన్టీఆర్ గారు అని గుర్తు చేసుకున్నారు. ఆ మహా మనిషి చూపిన దారిలో మనందరం నడవాలని కోరుకుంటున్నాని తెలిపారు. ఈ కార్యక్రమం లో గురుబిల్లి అప్పలనాయుడు , ముంజెటి త్రినాధ్ ,వావిలాపల్లి రమణమూర్తి , కోట విశేశ్వరరావు , కనపకా ధనుంజయ , అల్లు వెంకటరమణ ,గురుబిల్లి చంద్రశేఖర్ , గురుబిల్లి దిలీప్ కుమార్ , బోనేలా బాల చంద్ర , రేజేటి మనోజ్ గంట రమణ ,బోనేలా దేవరాజు , నక్క పృథ్వి , వారాడ సతీష్ , అల్లు స్వామినాయుడు మరియు గ్రామ పెద్దలు టీడీపీ కార్యకర్తలు పాల్గొని కార్యక్రమము ను విజయవంతం చేశారు.

# ఎన్ టి ఆర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

**రావుపల్లిలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు**

**టిడిపి నాయకులు సత్యనారాయణ ఆధ్వర్యంలో కార్యక్రమం**

**ఎన్ టి ఆర్ చిత్రపటంకు పూల మాలలు వేసి నివాళులర్పించిన సత్యనారాయణ**



**గరుగుబిల్లి ,జనవరి18, మేజర్ న్యూస్:**

తెలుగుదేశం పార్టీ వ్యవ స్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్య మంత్రి, స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆశయ సాధనకు నాయ కులు కార్యకర్తలు కృషి చేయాలని తెలుగుదేశం పార్టీ నాయకులు బోను సత్యనారాయణ పిలుపునిచ్చారు. మండల పరిధిలోని రావుపల్లి గ్రామంలో శనివారం ఎన్.టి.ఆర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వ హించారు. ఈసందర్భంగా తెలుగు దేశం పార్టీ నాయకులు బోను సత్య నారాయణ నందమూరి తారకరామా రావు చిత్రపటంకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో టిడిపి నాయ కులు సత్యనారాయణ మాట్లాడు తూ తెలుగు వారి ఖ్యాతిని దశ, దిశలకు వ్యాపింపజేసిన మహనీ యుడు అన్న నందమూరి తారక రామారావు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి శంకర్రావు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్య కర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత



**గొలుగొండ, జనవరి 18 మేజర్ న్యూస్:**

గొలుగొండమండలంలోస్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా, నేడు గొలుగొండ మండలంలో స్థానిక ఎంపీడీవో ఆఫీస్ మరియు పోలీస్ స్టేషన్ మరియు ఏ ఎల్ పురం ఫారెస్ట్ ఆఫీసు నందు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గజ్జల మణికుమారి కూటమినాయకులు అడిగర్ల అప్పలనాయుడు మరియుపోలీసులు, సిబ్బంది మరియు ఫారెస్ట్ సిబ్బందిచురుకుగా పాల్గొన్నారు. ఎంపీపీ గజ్జల మణికుమారి కోటమి నాయకులు అడిగర్ల అప్పలనాయుడు రేంజ్ ఆఫీసర్ శ్రీనివాస్ రావు గొలుగొండ ఎస్సై రామారావు తమ తమ ఆఫీసులో నందు మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ యొక్క ప్రాధాన్యాన్ని వివరించుతూ, ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం సమాజానికి మన ప్రధాన బాధ్యత అని చెప్పారు. పోలీసులు క్రమశిక్షణతో ఇటువంటి కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా ఆత్మసంతృప్తిని పొందే అవకాశం ఉంటుందని, సమాజ అభివృద్ధికి తోడ్పడాలని పేర్కొన్నారు. అంతేకాక, కార్యాలయ సిబ్బందిని డస్ట్ బిన్‌ల వినియోగానికి అలవాటు పడాలని సూచించారు.

# పారిశుధ్య కార్యక్రమాల్లో ప్రజలందరూ భాగస్వాములు కావాలి

## ఎంపీపీ పైలరాజు

**రావికమతం జనవరి 18 మేజర్ న్యూస్:**

పారిశుధ్య కార్యక్రమాలలో ప్రజల భాగస్వాములైనప్పుడు గ్రామాలన్ని స్వచ్ఛతకు చిరునామాగా మారుతాయి అని ఎంపీపీ పైన రాజు అన్నారు. స్వచ్ఛత సేవా కార్యక్రమం లో భాగంగా శనివారం మండల కేంద్రంలో



నిర్వహించిన పారిశుధ్య కార్యక్రమాల్లో ఎంపీపీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన పిలుపుమేరకు నెలలో ప్రతి మూడో శనివారం పారిశుధ్య కార్మికులతో పాటు ఆయా గ్రామస్తులు చీపురు పట్టుకొని వెదురుడు శుభ్రం చేయాలని పిలుపునిచ్చారు. తడి పొడి చెత్తలను రోడ్లపై కుప్పలుగా పోయిరాదన్నారు. వేరువేరుగా గ్రామపంచాయతీ కి చెందిన చెత్త తరలించే వాహనాల్లో పోయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ వెంకన్న బాబు సూపర్డెంట్ స్వామి ఈవో పి ఆర్ డి బానోజీ రావు ఏపిఎం కాశి తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి

## - ఎస్సై సింహాచలం

**సంతబొమ్మాళి, జనవరి 18, మేజర్ న్యూస్ :**

ద్విచక్ర వాహనదారులు హెల్మెట్‌ను తప్పనిసరిగా ధరించాలని, అప్పుడే సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకుంటామని సంతబొమ్మాళి ఎస్సై



సింహాచలం సూచించారు. ఈ సందర్భంగా హెల్మెట్ ఉపయోగంపై శనివారం బోరుభద్ర కూడలిలో వాహనదారులుకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ తమ విలువైన ప్రాణాలు కాపాడు కోవడానికి హెల్మెట్ చాలా అవసరమన్నారు. ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించాలని చెప్పారు. హెల్మెట్ ధరించని వారిపై తరచుగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాల్లో హెల్మెట్ ధరించక పోవడంతో చాలా మంది మృత్యువాత పడుతున్నారని చెప్పారు. ప్రతీ ఒక్కరు వాహనానికి సంబంధించిన డాక్యుమెంట్లు వెంట ఉంచుకోవాలన్నారు. త్రిబుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్ చేయవద్దని సూచించారు. వాహనదారులు హెల్మెట్ బరువు కాకుండా బాధ్యతగా భావించాలని చెప్పారు. హెల్మెట్ మా శాసనం కాదు, మీ సంక్షేమం, హెల్మెట్ ఒక వస్తువు కాదు ప్రాణాన్ని కాపాడే ఆయుధమని అన్నారు. రోడ్డు చిన్నదైనా పెద్దదైనా పడితే ప్రమాదమేనని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించి రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలని కోరారు.